# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

సోమవారం 18, నవంబర్ 2024 16 పేజీలు


## ముఖ్యమంత్రి పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి



జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్

2లో...

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త: రాజన్న సిరిసిల్ల జిల్లాలో 20 వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లా పర్యటన సందర్భంగా ప్రభుత్వ శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి క్షేత్ర స్థాయిలో ఇబ్బందులు రాకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అధికారులను ఆదేశించారు.

# జనవరిలో గ్రామ పంచాయితీ ఎన్నికలు..?

**గ్రామాలలో పోటీకి సన్నద్దమవుతున్న కొత్త, పాత నేతలు**

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త: రాష్ట్రంలో గ్రామపంచాయితీల పరిపాలన 2023 డిసెంబర్ నెలతో ముగియడంతో జనవరి 2024 నుండి ప్రత్యేక అధికారుల పాలన రాష్ట్ర వ్యాప్తంగా కొనసాగుతున్నది. గత 11 మాసాలుగా ఎప్పుడెప్పుడ అని ఎదురుచూస్తున్న ఈస్థానిక సంస్థల ఎన్నికల కోసం, కొత్త నేటి తరం యువనేతలతో పాటు గతంలో పలు మార్లు సర్పంచులుగా, ఉప సర్పంచులుగా వార్డు సభ్యులుగా పనిచేసిన వారు, మారోమారు పంచాయితీ ఎన్నికల కథనరంగంలో కాలుమోపడానికి ఉవిళ్లు ఊరుతున్నారు. ఇందుకు తోడుగా ఆదివారం ఉదయం నుండి అనేక సామాజిక మాద్యమాలలో పంచాయితీ ఎన్నికలు జనవరి 2025 రెండోవ వారంలో జరుగుతాయని శికార్లు పుకార్లు చేస్తూ, మాద్యమాలలో చక్కర్లు కొడుతుండడంతో, కరీంనగర్ పాత జిల్లాల పరిధిలోని వేలాది గ్రామపంచాయితీలలో, ఇప్పుడిప్పుడే చలికాలం చలి తీవ్రత పెరుగుతున్న ఈ తరుణంలో ఎన్నికల వాతవారణం వేడెక్కింది.

2 లో..




## సిఎం రాకతోనైనా రోడ్ల వెడల్పునకు మోక్షం కలిగేనా..?

వేములవాడ, ప్రభాతవార్త: 20వ తేదీన వేములవాడకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రానున్నారు. ముందుగా వేములవాడ రాజరాజేశ్వర స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేయనున్నారు. ఆలయానికి చేరుకునేందుకు ప్రధాన రహదారి ఒక్కటే మార్గం. 25 ఫీట్ల వెడల్పు ఉన్న రహదారి గుండా ముఖ్యమంత్రి వెళ్లాలంటే ఎన్నో భద్రతా సమస్యలు తలెత్తుతాయి. ముఖ్యమంత్రి పర్యటన ఉన్నప్పుడల్లా రోడ్ల వెంబడి ఉన్న దుకాణాలను క్షుణ్ణంగా తనిఖీ చేయడం, ఒక రోజు ముందుగానే మూసివేయించడం జరుగుతుంది. ఈ రహదారి పనులు ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్నాయి.



2 లో..

## ప్రశాంతంగా గ్రూప్-3 పరీక్షలు

2లో...



పరీక్ష కేంద్రాల వద్ద పటిష్ట పోలీస్ బందోబస్తు

జవాబు పత్రాల తరలింపులు ప్రత్యేక పోలీస్ సిబ్బంది ఏర్పాటు

అదనపు ఎస్పీ భీమ్ రావు

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త : జిల్లాలో ప్రశాంత వాతావరణంలో గ్రూప్-3 పరీక్ష సరళిని అదనపు ఎస్పీ భీమ్‌రావు పరిశీలించి అక్కడ విధులలో ఉన్న అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు.

# జనవరిలో గ్రామ పంచాయితీ ఎన్నికలు..?

మొదటి పేజి తరువాయి...

నిన్న, మొన్నటి వరకు గతంలో గ్రామపంచాయితీలలో లక్షలాది రూపాయల పనులు చేసామని వాటికి సంబంధించిన బిల్లులు రావాలని ఉద్యమాలు చేసిన మాజీ సర్పంచులు సైతం అవకాశం ఉంటే, మారోమారు అదృష్టాన్ని పరిశీలించుకోవడానికి గ్రామాలలో పావులు కదుపుతున్నారు. గ్రామపంచాయితీలలో ఎక్కడ చూసిన యువతి, యువకుల మధ్య వయస్సు మల్లిన నాయకుల మధ్యన సర్పంచ్ ఎన్నికల నోటిఫికేషన్ తీవ్రస్థాయిలో జరుగుతున్నది. డిసెంబర్ చివరి వారంలో పంచాయితీ ఎన్నికల షెడ్యూల్ విడుదల...? జనవరి 7న నోటిఫికేషన్ విడుదల...? మూడు దశల్లో పంచాయితీ ఎన్నికలు..? పంచాయితీలు, వార్డు సభ్యులకు సంబంధించి రిజర్వేషన్ల ఖరారుపై తీవ్రస్థాయిలో కసరత్తు జరుగుతున్నట్లు తెలిసింది. తొలిదశ ఎన్నికలు జనవరి 21న, రెండోవ దశ ఎన్నికలు 25న, మూడోవ దశ ఎన్నికలు జనవరి 30న పోలింగ్ జరిగే అవకాశం, జనవరి 7వ తేది నుండి ఎన్నికల ప్రక్రియ ప్రారంభం అవుతున్నదని, పోలింగ్ సమయం ఉదయం 7గంటల నుండి మద్యాహ్నాం 1 గంట వరకు ఎన్నికల ప్రక్రియ పోలింగ్ కొనసాగుతుందని, మద్యాహ్నాం రెండు గంటల నుండి కౌంటింగ్ ప్రారంభించి, సర్పంచ్ ఎన్నిక అనంతరం ఉప సర్పంచ్ ఎన్నిక పూర్తి చేస్తారని, చర్చపచర్చలు జరుగుతున్నాయి.

సర్పంచులుగా పోటి చేసే అర్హులు వీరే..

- సర్పంచ్, లేదా వార్డు సభ్యులుగా పోటి చేసే అభ్యర్థికి ఇద్దరి కంటే ఎక్కువ సంతానం ఉంటే పోటికి అనర్హులు.
- జూన్ నెల 1, 1995 తర్వాత మూడో సంతానం పోటి చేసే అభ్యర్థికి ఉండరాదు.
- ఒకే కాన్పులో ఇద్దరు లేదా ముగ్గురు పుడితే పోటి చేసే అర్హత ఉంటుంది.
- ఒక వ్యక్తి ఇద్దరు పిల్లలు పుట్టాక, మొదటి భార్య చనిపోతే, రెండోవ



భార్యకు ఒకరు లేదా ఇద్దరు సంతానం కల్గితే భర్తకు పోటి చేసే అర్హత ఉంటుంది. రెండోవ భార్యకు పోటిచేసే అర్హత ఉంటుంది.

- పోటి చేసే అభ్యర్థి వయస్సు 21 ఏళ్లు నిండి ఉండాలి.
- పోటిచేసే గ్రామ పంచాయితీలో ఓటర్‌గా నమోదు అయి ఉండాలి.
- వార్డు మెంబర్, సర్పంచ్‌కు ప్రతిపాదకుడు అదే వార్డు, అదే గ్రామంలో ఓటర్‌గా ఉండాలి.
- రేషన్ డీలర్లు, సహాకార సంఘాల వారు అర్హులు.
- స్థానిక సంస్థల్లోని ఉద్యోగులు, అంగన్వాడీ కార్యకర్తలు పోటీకి అనర్హులు.
- దేవాదాయ సెక్షన్ 15 ప్రకారం ఏర్పాటు చేసిన సంస్థలోని వారు పోటికి అనర్హులు.
- ప్రభుత్వ ఉద్యోగులు రాజీనామా చేసి, దృవీకరణ పత్రాన్ని నామినేషన్ల పరిశీలనలోపు అందిస్తే, అర్హులుగా భావిస్తారు. నిబంధనలు మాద్యమాలలో చక్కర్లు కొడుతుండడంతో, గ్రామాలలో ఒక్కసారిగా ఎన్నికల వాతవారణం, చలికాలంలో సైతం లెక్కచేయకుండా వేడక్కుతుంది.

# సిఎం రాకతోనైనా రోడ్ల వెడల్పునకు మోక్షం కలిగేనా





మొదటి పేజి తరువాయి...

2009లో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండగా, ఈ ప్రాంతం కరీంనగర్ ఉమ్మడి జిల్లా కిందికి వచ్చేది. ఆనాడు కరీంనగర్ కలెక్టర్‌గా ఉన్న స్మితా సబర్వాల్ రోడ్ల వెడల్పుపై చిత్తశుద్ధితో ముందుకు వెళ్లారు. పట్టణంలో రోడ్ల వెడల్పు గురించి 80 ఫీట్లు మార్కింగ్ చేశారు. మార్కింగ్‌తో రోడ్లు వెడల్పు అవుతుందని పట్టణవాసులు, భక్తులు ఎంతో సంతోషం వ్యక్తం చేసినప్పటికీ నేటికి ఆ పనులు ముందుకు సాగలేదు. 2014 తరువాత తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. వరుసగా రెండు పర్యాయాలు అధికారంలో ఉన్న కెసిఆర్ ప్రభుత్వం రోడ్ల వెడల్పు చేసేందుకు సిద్ధం అయ్యింది. అధికారులు రోడ్ల వెడల్పునకు సంబంధించి విధి విధానాలు ఖరారు చేసి నిర్వాసితులతో మాట్లాడిన రోడ్ల వెడల్పు జరగలేదు. 2024 తర్వాత మళ్లీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. వేములవాడ నియోజక వర్గానికి ఈ ప్రాంత వ్యక్తి ఆది శ్రీనివాస్ శాసన సభ్యునిగా ఎన్నికయ్యారు. ఇప్పుడున్న కలెక్టర్ గత ఆరు మాసాల క్రితం మీడియా సమావేశం ఏర్పాటు చేసి రోడ్ల వెడల్పునకు సంబంధించి ప్రక్రియ పూర్తయిందని, త్వరలోనే పనులు ప్రారంభమవుతాయని చెప్పనప్పటికీ ముందుకు సాగడం లేదు. సిఎం రేవంత్ రెడ్డి రాకతోనైనా రోడ్ల వెడల్పు పనులు జరుగుతాయా లేదా అనే ప్రశ్న ఈ ప్రాంత ప్రజల్లో వ్యక్తమవుతుంది. రోడ్లు ఇరుకుగా ఉండటంతో వెనక నుంచి విఐపిలకు దర్శనాలు... వేములవాడ రాజరాజేశ్వర స్వామి ఆలయానికి వచ్చే భక్తులు ప్రధాన ద్వారం నుంచి వెళ్లి దర్శించుకోవడం ద్వారా పుణ్యం లభిస్తుందని పురాణాలు చెప్పాయి. అయయితే ప్రధాన మార్గం ఇరుకుగా ఉండటంతో బైపాస్ గుండా విఐపిలను తీసుకు వచ్చి దర్శనాలు చేస్తున్నారు. ఇలా ప్రధాన రహాదారి గుండా రాకుండా వెనుక నుంచి దర్శనాలు చేసుకొని వెళ్లిపోతున్న విఐపిలకు ఇరుకుగా ఉన్న రోడ్డు తెలియకపోవడంతో రోడ్ల వెడల్పునకు అడుగు పడతలేదనే భావన కూడా ప్రజల్లో ఉంది. 20న ముఖ్యమంత్రి పర్యటన ఈ మార్గం ద్వారానే ఆలయంలోకి చేరుకొని, స్వామివారిని దర్శించుకుంటే ఇరుకుగా ఉన్న రోడ్ల పరిస్థితి ముఖ్యమంత్రికి నేరుగా తెలిసి వెడల్పు అయ్యే అవకాశం ఉంటుందని పలువురు అభిప్రాయ పడుతున్నారు.

# క్రీడలతో ఐక్యతాభావం పెంపు కరివేద సదాశయం స్ఫూర్తివంతం

## మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి

**శంకరపట్నం ప్రభాతవార్త17 నవంబర్:** క్రీడల వల్ల ఐక్యత భావాన్ని పెంపొందించడం సాధ్యపడుతుందని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. ఆదివారం శంకరపట్నం మండలం తాడికల్ గ్రామంలోని ఎస్సారెస్పీ మైదానంలో చింతగుట్ట గ్రామానికి చెందిన దివంగత కరివేద సదాశివరెడ్డి స్మారక క్రికెట్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ సత్యనారాయణ మాట్లాడుతూ రైతుల ప్రగతికి తోడ్పాటు అందించిన సదాశివరెడ్డి పేరిట క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం ముదావహమని పేర్కొన్నారు. రైతుల విషయంలో ఆయన చూపించే శ్రద్ధ, తోడ్పాటు అందరికీ స్ఫూర్తివంతమన్నారు. క్రీడల వల్ల విద్యార్థులు, యువతి యువకుల్లో ఐక్యమత్యాన్ని పెంపొందించవచ్చున్నారు. ముఖ్యంగా క్రికెట్ టోర్నమెంట్ లు యువకుల్లో ఐక్యతను పెంచుతాయన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో క్రికెట్ టోర్నమెంట్లు విరివిగా నిర్వహించాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. అనంతరం ఈ టోర్నమెంట్ విజేత మొగిలిపాలెం జట్టుకు, రన్నరప్ తురకల మద్దికుంట జట్టుకు ఎమ్మెల్యే డాక్టర్ సత్యనారాయణ కప్పుతోపాటు ప్రైజ్ మనీ అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సభ్యుడు, మాజీ జడ్పీటీసీ బత్తిని శ్రీనివాస్ గౌడ్, మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు గోపగాని సారయ్య, మాజీ మండలాధ్యక్షుడు ఊట్కూరి వెంకట రమణారెడ్డి, హుజరాబాద్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తిరుపతి పార్టీ నాయకులు కీసర సంపతి, బండారు తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రి పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

మొదటి పేజి తరువాయి...



ముఖ్యమంత్రి పర్యటనకు శాఖల వారీగా చేయాల్సిన ఏర్పాట్లపై ఆదివారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో ఎస్పీ అఖిల్ మహాజన్, అదనపు కలెక్టర్ ఎన్.ఖీమ్యా నాయక్, వేములవాడ ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి తో కలిసి కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సోమవారం సాయంత్రం లోగా హెలీప్యాడ్ సిద్ధం చేయాలని ఆర్ బి శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. షామియానా, బారికేడింగ్ చేసి భద్రతా ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని అన్నారు. సానిటేషన్ పరంగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని మున్సిపల్ కమీషనర్లను ఆదేశించారు. బహిరంగ సభకు వచ్చే ప్రజల సౌకర్యార్థం మొబైల్ టాయిలెట్లు సమకూర్చాలని, ఒక్కో గ్యాలరీలో మానిటరింగ్ చేసేందుకు ఒక మండల స్థాయి అధికారి ఉంటారని పేర్కొన్నారు. బహిరంగ సభ కోసం బస్సులను సమకూర్చాలని సూచించారు. వీఐపీ, డయాస్, డ్యూటీ, రిసెప్షన్, మీడియా, తదితర పాస్ లను సిద్ధం చేయాలని ఆదేశించారు. గెస్ట్ హౌస్ లో సదుపాయాలు, శ్రీ రాజరాజేశ్వర స్వామి దర్శన ఏర్పాట్లను, భోజన వసతి, ఇతర అభివృద్ధి పనులకు శంఖుస్థాపన చేసే ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేయాలని కలెక్టర్ అన్నారు. పోలీస్ శాఖ తరపున పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసి ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా నిరంతరం పర్యవేక్షణ చేయాలని సూచించారు. ఆరోగ్య శిబిరాలను ఏర్పాటు చేయాలని జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారిని ఆదేశించారు. అంబులెన్స్, బ్లడ్, నిపుణులైన వైద్యులు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగకుండా పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ సూచించారు. అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేసేలా చూడాలన్నారు. ఈ సమావేశంలో ఆర్డీఓ లు వెంకట ఉపేందర్ రెడ్డి, రాజేశ్వర్, సిరిసిల్ల డీఎస్పీ చంద్ర శేఖర్ రెడ్డి, ఆర్ బి ఈఈ బాపురెడ్డి, జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డా.వసంత రావు, సీపీఓ శ్రీనివాస చారి, మున్సిపల్ కమీషనర్లు లావణ్య, అన్వేష్, కలెక్టరేట్ పరిపాలన అధికారి రాంరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా గ్రూప్-3 పరీక్షలు

మొదటి పేజి తరువాయి...



అదనపు ఎస్పీ భీమ్ రావు ఏర్పాటు చేసిన రూట్లలో సిఐ స్థాయి అధికారి ఇంచార్జ్‌గా ఉంటూ,ఎస్సై స్థాయి అధికారి ద్వారా నిరంతరం పెట్రోలింగ్ నిర్వహిస్తూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు నిర్వహించడం జరిగింది.పరీక్షా జవాబు పత్రాల తరలింపులో ప్రత్యేక పోలీస్ సిబ్బందిని ఏర్పాటు చేసి పకడ్బందీగా నిర్వహించనున్నట్లు తెలిపారు.

# పరీక్ష కేంద్ర్రాలలో ఆశ వర్కర్లు ఏఎన్ఎంలకు ఇబ్బందులు

## అందని అల్పాహారము భోజనం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: జగిత్యాల జిల్లా లో నిర్వహిస్తున్న గ్రూప్ 3 పరీక్షలలో విధులు నిర్వహిస్తున్న ఏఎన్ఎం లకు, ఆశ వర్కర్లకు ఎలాంటి ఆహారం అందించకపోవడంతో ఇబ్బందులు పడ్డారు. పరీక్ష కేంద్రాలు లకు ఆశ వర్కర్లు ఏఎన్ఎంలు ఉదయం ఏడు గంటలకే వచ్చి సాయంత్రం 5 గంటల వరకు ఉండి విధులు నిర్వహించారు.జిల్లా కేంద్రంలోని గోవిందు పల్లె ప్రాంతంలో ఉన్న ఓ సెంటర్లో ఆశ వర్కర్లకు ఏఎన్ఎం లకు టీ గాని టిఫిన్ గాని లంచ్ ఎలాంటివి అందజేయలేదని పేర్కొన్నారు. అందులోని విధులు నిర్వహిస్తున్న ఓ అధికారి నీ సంప్రదించగా మీకు అలాంటివి ఏమీ ఇవ్వలేమని ఆర్డర్ ఏమి లేదని తెలిపారు. దీంతో ఆశ వర్కర్లు ఏఎన్ఎంలు విధులు నిర్వహించాము వెళ్ళిపోతామని తెలపడంతో ఆ సంబంధిత అధికారి తప్పనిసరిగా విధులు నిర్వహించాలని అధికారి కొరకండిగా చెప్పారు .దీంతో ఇలాంటి ఇబ్బందులు చేయకుండా సాయంత్రం వరకు ఏఎన్ఎంలు ఆశ వర్కర్లు విధులు నిర్వహించారు.

# ఆపన్న హస్తం కోసం ఎదురుచూస్తున్న నిరుపేద మహిళ

జగిత్యాల రూరల్,ప్రభాతవార్త :



జగిత్యాల మండలం రూరల్ గ్రామం బాలపెల్లికి చెందిన మేడపట్ల పోచయ్య అంజలి దంపతుల రెక్కాడితే గాని డొక్కా నిండని పరిస్థితిలో ఉన్న వీరు కూలీ పనిచేసు కుంటూ ముగ్గురు చిన్న పిల్లలు చదివిం చుకుంటూ జీవనం సాగిస్తున్నారు. అయితే ఇటీవల పోచయ్య భార్య అంజలికి ఆరోగ్యం బాగాలేక జగిత్యాల ఆసుపత్రిలో వైద్య పరీక్షలు చేయించగా మెదడులో ప్రాబ్లం ఉందని హైదరా బాద్‌లోని నిమ్స్ కు పంపించారు. నిమ్స్ హాస్పిటల్‌లో వైద్యులు పరీక్షించి మెదడులో గడ్డ ఉందని ఆపరేషన్‌కు రూ. 5 లక్షలు ఖర్చు అవుతుందని చెప్పడంతో దిక్కుతోచని స్థితిలో ఉండిపోయారని బాలపల్లి గ్రామస్తులు చెప్తున్నారు. ఈ కుటుంబానికి ఎవరైనా దాతలు ఆర్థికసాయం చేయాలని అంజలి భర్త పోచయ్య చిన్నపిల్లలు వేడుకోవడం పలువురిని కంటతడి పెట్టించింది. ప్రజాప్రతినిధులు, స్పందించి అంజలి వైద్యానికి తోచిన సహాయం చేసి అంజలి ప్రాణాలను కాపాడాలని బాలపల్లి గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# బండారి కుంటలో బాలుడిపై కత్తితో దాడి

**- చాకచక్యంగా తప్పించుకున్న బాలుడు**
**- బాలుని మెడకు తీవ్రమైన గాయం**
**- దాడికి పాల్పడ్డ వ్యక్తి రిమాండ్**

పెద్దపల్లి క్రైం, ప్రభాతవార్త.





పెద్దపల్లి జిల్లా కేంద్రంలో దారుణం చోటు చేసుకుంది. జిల్లా కేంద్రంలోని బండారి కుంటలో ఓ మైనర్ బాలునిపై అదే కాలనీకి చెందిన ఓ యువకుడు కత్తితో ఆదివారం దాడికి పాల్పడ్డాడు.

జిల్లా కేంద్రంలోని బండారికుంటకు చెందిన గౌస్ బాబా అనే పదకొండు సంవత్సరాల బాలుడు ఓ ఆటోలో కూర్చొని ఉన్న సమయంలో అటుగా వచ్చిన అదే కాలనీకి చెందిన చాంద్ పాషా కత్తితో ఒక్కసారిగా బాలుని మెడపై దాడి చేశాడు. దీంతో ఆ బాలుని మెడకు తీవ్రమైన గాయం అయ్యింది. గాయపడ్డ ఆ బాలుడు చాకచక్యంగా అక్కడి నుంచి తప్పించుకొని ఇంటికి పరుగులు పెట్టాడు. మెడకు తీవ్రమైన గాయంతో ఉన్న గౌస్ బాబాను చూసిన తల్లిదండ్రులు అబ్దుల్ హనీఫ్ ఆందోళనకు గురై చికిత్స కోసం పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స అందించిన వైద్యులు ప్రాణాపాయం లేదని తెలపడంతో తల్లిదండ్రులు ఊపిరిపీల్చుకున్నారు. జరిగిన విషయంపై బాలుని నుంచి ఆరా తీశారు. పెద్దపల్లి పోలీస్ స్టేషన్‌లో తల్లిదండ్రులు ఫిర్యాదు చేయగా, ఎస్ఐ జె.లక్ష్మణ్ రావు కేసు నమోదు చేసుకొని, దాడికి పాల్పడ్డ చాంద్ పాషాను అదుపులోకి తీసుకొని, రిమాండ్‌కు పంపారు. అయితే బాలునిపై చాంద్ పాషా ఎందుకు దాడికి పాల్పడ్డాడు అనే విషయంపై ఇంకా తెలియరాలేదు. చాంద్ పాషాతో తమకు ఎలాంటి గొడవలు లేవని, అయినప్పటికీ తమ బాలునిపై కత్తితో దాడికి ఎందుకు పాల్పడ్డాడో అర్థం కావడం లేదని గాయపడ్డ బాలుని తల్లిదండ్రులు విలేకరులకు తెలిపారు. అయితే తాము పండ్ల వ్యాపారం చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నామని, చాంద్ పాషా కూడా ఇదే వ్యాపారంలో ఉన్నాడని బాలుని తల్లిదండ్రులు తెలిపారు.

# సిరివంచకోట వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

బుగ్గారం,ప్రభాతవార్త :



సిరివంచకోట వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ధర్మపురి మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుముల లావణ్య-లక్ష్మణ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బుగ్గారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేముల సుభాష్,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నర్సింహులు,డైరెక్టర్లు కాశెట్టి రాజు,రఫీయోద్దీన్,మండల ఉపాధ్యాక్షులు నగునూరి నర్సగౌడ్,ఓయూ జెఏసి నాయకులు కండ్లే మదన్,సోషల్ మీడియా కో ఆర్డినేటర్ చిట్ల విజయ్,జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దనవేణి శంకర్,బీర్‌పూర్ తిరుపతి,వెల్గొండ మాజీ సర్పంచ్ గాదె తిరుపతి,సింగిల్ విండో డైరెక్టర్ పెరుక రమేష్,మరిపెల్లి రవీంధర్‌రెడ్డి,గాజుల సత్తయ్య,గైని శ్రీను,మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ తాడేపు లింగన్న,సిగిరి అంజిత్,సమీద్,అహ్మద్,షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# ట్రాక్టర్ ప్రమాదంలో వ్యక్తి మృతి

కమలాపూర్, ప్రభాత వార్త:

కమలాపూర్ మండలం మద్దన్నపేట గ్రామ సమీపంలో ఘోర ప్రమాదం జరిగింది. హుజురాబాద్ మండలం ధర్మరాజుపల్లి గ్రామానికి చెందిన మంద రవి (48) అనే వ్యక్తి ట్రాక్టర్ పై నుంచి పడి ట్రాక్టర్ టైర్ తలపై నుండి వెళ్ళగా మృతి చెందాడు. కొండ్ర కుమారస్వామి నడుపుతున్న ట్రాక్టర్ అతివేగంగా, నిర్లక్ష్యంగా నడుపుకుంటూ రావడం వలన ప్రమాదం జరిగింది. తన తండ్రిని ట్రాక్టర్ పై పని కొరకు తీసుకొనివెళ్ళి తిరిగి వస్తున్న క్రమంలో మాదన్నపేట గ్రామ శివారులో గల సమ్మక్క గద్దెల వద్ద రాత్రి కొండ్ర కుమారస్వామి తన ట్రాక్టర్ ను అతివేగంగా అజాగ్రత్తగా నడపడం వలన మడ్‌గేర్ పైన కూర్చున్న తన తండ్రి కింద పడిపోగా ట్రాక్టర్ యొక్క టైర్ తలపై నుండి వెళ్ళగా అక్కడికక్కడే మృతి చెందాడు అని మృతుడి కుమారుడు మంద వినయ్ ఫిర్యాదు మేరకు తన తండ్రి పని నిమిత్తం ట్రాక్టర్ పై వెళ్తుండగా ప్రమాదం జరిగినట్లు తెలిపారు. ఈ ఘటన పై సిఐ హరికృష్ణ ధ్రువీకరించిన మేరకు కొండ్ర కుమారస్వామి పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# రాజారాంపల్లి ఆదివాసి తోటికుల సంఘం కార్యవర్గ ఎన్నిక

ఎండపల్లి,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా ఎండపల్లి మండల రాజారాంపల్లి గ్రామ ఆదివాసి తోటి కుల సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం గ్రామ పటేల్ కుర్సెంగి దామోదర్ ఆధ్వర్యంలో నూతన పాలకమండలి ఎన్నిక నిర్వహించారు. అధ్యక్షుడుగా కుర్సెంగ విజయ్ కుమార్,ఉపాధ్యాక్షుడుగా ఆత్రం చక్రపాణి, ప్రధాన కార్యదర్శిగా కుర్సెంగ రాజుకుమార్,కోశాధికారిగా ఆత్రం కార్తీక్,ప్రచార కార్యదర్శిగా ఆత్రం స్వరాజ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా కుర్సెంగ భావనరావు,కుర్సెంగ సాగర్,కుర్సెంగ రవికిరణ్,ఆత్రం శేఖర్,కుర్సెంగ రత్నకుమార్,ఆంత్రం వంశీ,కుర్సెంగ అబిషేక్,కుర్సెంగ రాకేష్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గానికి పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

# ముంపు ప్రజల సమస్యల పరిష్కార దిశగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం

**- ముంపు గ్రామాల అధ్యక్షులు కూస రవీందర్**

బోయినిపల్లి, ప్రభాత వార్త:

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండల కేంద్రంలో మిడ్ మానేరు 12 గ్రామాల నిర్వాసితులకు ఇందిరమ్మ పథకం కింద 4696 కుటుంబాలకు ఇండ్ల నిర్మాణానికి కాంగ్రెస్ ప్రభుత్వం రూ. 5 లక్షలు మంజూరు చేయడం జరిగిందని ముంపు గ్రామాల ఐక్యవేదిక అధ్యక్షులు కూస రవీందర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముంపు గ్రామాల ప్రజల సమస్యల పరిష్కార దిశగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం సిఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని,మంజూరుకు కృషి చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణలకు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి 12 గ్రామాల నిర్వాసితుల పక్షాన హృదయ పూర్వక కృతజ్ఞతలను ముంపు గ్రామాల ఐక్యవేదిక అధ్యక్షులు కూస రవీందర్ తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకు శాలువా కప్పి సన్మానించారు.

## నేరాలు-దారుణాలు

# ట్రాక్టర్ కేజీ విల్ ఢీకొని యువరైతు మృతి

తంగళ్ళపల్లి,నవంబర్ 17ప్రభాతవార్త:



తంగళ్ళపల్లి మండలం చిన్న లింగాపూర్ గ్రామానికి చెందిన యువరైతు ముచ్చర్ల పరశురాములు తన పొలం దగ్గర కేజీ వీల్స్ ట్రాక్టర్ తో పొలం దున్నిస్తూ ఉండగా ట్రాక్టర్ డ్రైవర్ బోలవేణి వేణు కేజీ విల్ ట్రాక్టర్ ను అతివేగంగా అజాగ్రత్తగా నడుపుకుంటూ వచ్చి ముచ్చర్ల పరుశరాములను ఢీకొట్టగా తలకు మోకాళ్ళకు తీవ్ర గాయాలు కాగా సిరిసిల్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా మెరుగైన చికిత్స కోసం పరశురాములును కరీంనగర్ కు తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు. మృతుని భార్య కవిత ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. మృతునికి తల్లి ఎల్లవ్వ,తండ్రి రాజయ్య,కొడుకు ఉన్నారు.

# ఆర్థిక ఇబ్బందులతో యువకుడు ఆత్మహత్య

మల్యాల/ప్రభాతవార్త:



మల్యాల మండలంలోని నూక పల్లి గ్రామానికి చెందిన సైదల నరేందర్ అనే యువకుడు ఆదివారం మధ్యాహ్నం ఆత్మహత్యచేసుకున్నట్లు మల్యాల ఎస్ ఐనరేష్ కుమార్ తెలిపారు, గత కొన్ని రోజులుగా తీవ్ర ఆర్థిక ఇబ్బందులు బాధపడుతూ జీవితంపై విరక్తి చెందిన నరేందర్ ఇంట్లో ఎవరు లేని సమయంలో సీలింగ్ ఫ్యాన్ కు ఉరివేసుకొని ఆత్మ హత్య చేసుకున్నాడని మృతుడు తండ్రి హనుమయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు మల్యాల ఎస్ఐ నరేష్ కుమార్ తెలిపారు,

# రోడ్డు ప్రమాదంలో యువకుడి దుర్మరణం

ఎండపల్లి,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం అంబారిపేట గ్రామానికి చెందిన ఆరెల్లి విఘ్నేష్ తండ్రి భూమయ్య 19 సంవత్సరాల వయస్సు గల యువకుడు శనివారం రాత్రి వెల్గటూర్ మండలం ముత్తునూర్ గ్రామ శివారులో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందినట్లు వేరే పెట్టేది ఎస్సై రాపల్లి ఉమాసాగర్ పోలీస్ అంతర్జాల సమూహ వేదికగా పలు మీడియాలకు విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. మృతుడు విఘ్నేష్ అంబారిపేట గ్రామానికి చెందిన లింగంపల్లి లక్ష్మణ్ తండ్రి నర్సయ్య స్నేహితుడితో కలిసి ద్విచక్ర వాహనంపై శనివారం రాత్రి 8 గంటలకు అంబారిపేటకు ఇంటికి తిరిగివస్తున్న క్రమంలో ముత్తునూర్ గ్రామ శివారులోని మూలమలుపు వద్దవాహనం అదుపుతప్పి రోడ్డు ప్రక్కన గల ఎత్తిపోతల పథకంలో భాగంగా నిర్మించిన కుండీ గోడకు ఢీ కొని విఘ్నేష్ తలకు బలమైన దెబ్బ తగలడంతో సంఘటన స్థలంలోనే మృతి చెందినట్లు ఎస్సై తెలిపారు. లక్ష్మణ్‌కు గాయాలు కావడంతో కరీంనగర్‌లోని ఆసుపత్రికి తరలించారని తన కొడుకు మృతిపై తగిన చర్యలు తీసుకోవాలని మృతుని తల్లి ఆరేల్లి శంకరమ్మ భర్త భూమయ్య పిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఉమాసాగర్ తెలిపారు.

# మతిస్థిమితం లేని యువకుడు బావిలో పడి మృతి

బుగ్గారం,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా బుగ్గారం మండలం వెలిగొండ గ్రామంలో రాత్రి జుట్టు గంగాధర్ అనే 31 సంవత్సరాల యువకుడు ఇంటి ముందున్న బావిలో పడి మృతి చెందాడు. చుట్టు గంగాధర్ చిన్నతనం నుంచి మతిస్థిమితం సరిగ్గా లేక జీవిస్తున్నాడు. ఇంటి ముందున్న బావిలో ప్రమాదవశాత్తు పడి చనిపోవడం జరిగింది. మానసిక వైకల్యంతో బావిలో పడి చనిపోయినట్లు తల్లి మల్లవ్వ ఇచ్చిన ధరఖాస్తు మీద కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరుగుతుంది.

# ఈ కుటుంబం మిస్సింగా...కిడ్నాపా..?

**పోలీసు స్టేషన్‌లో మిస్సింగ్ కేసు నమోదు**

**అదే వార్డులో మరో వ్యక్తి మిస్సింగ్...?**

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలోని 22వ వార్డు రాంనగర్‌లో ఓ వివాహిత తన ముగ్గురు పిల్లలతో కనిపించకుండా పోయిన ఘటన ఈ నెల 14న చోటు చేసుకుంది. ఈ వివాహిత మిస్సింగ్ అయ్యిందా.. కిడ్నాప్‌కు గురైందా... మరో వ్యక్తి మాయ మాటలకు చిక్కి అతనితో వెళ్లిపోయిందా అని పలు అనుమా నాలకు తావిస్తుంది. పట్టణంలోని 22వ వార్డుకు చెందిన కేలేటి మహితశ్రీ తన ముగ్గురు పిల్లలు విజ్ఞశ్రీ, విగ్నేష్, వేదాన్ స్‌లతో ఈ నెల 14 గురువారం సాయంత్రం 4గంటల నుండి ఇంట్లో నుండి కనిపించకపోవడంతో కుటుంబ సభ్యులు గాలించిన ఎలాంటి ఫలితం లేకపోవడంతో గురువారం రాత్రి పోలీసు స్టేషన్‌లో మహితశ్రీ అత్త లక్ష్మీ ఫిర్యాదు చేయగా అదే రోజు రాత్రి 11గంటలకు పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపడుతున్నారు. ఆ వివాహిత మిస్సింగ్ అయిన రోజు ఆ వార్డుకు చెందిన ఒక వ్యక్తి మిస్సింగ్ అయినట్లు సమాచారం. ఆ వ్యక్తే ఆ వివాహితతో పాటూ పిల్లలతో వెళ్లిపోయాడా.. కిడ్నాప్ చేశాడా..అని పలు అనుమానాలకు దారితీస్తుంది. ఏది ఏమైనా మిస్సింగ్ అయిన వివాహితతో పాటూ ముగ్గురు పిల్లల ఆచూకీని త్వరితగతిన గుర్తించి వారిని కాపాడాలని భర్త కేలేటి రంజిత్, కుటుంబ సభ్యులు పోలీసులను కోరుతున్నారు.

## ప్రశాంతంగా గ్రూప్-3 పరీక్షలు

కోరుట్ల, ప్రభాతవార్త



ప్రభుత్వం చేపడుతున్న గ్రూప్ -3పరీక్షలు ఆదివారం ప్రశాంతంగా ముగిసాయి. పట్టణంలోని 8 పరీక్షా సెంటర్‌లను ఏర్పాటు చేయగా అభ్యర్థులంతా సకాలంలో కేంద్రాలకు చేరుకొని పరీక్షలు రాశారు. సెంటర్‌ల వద్ద ఎలాంటి సంఘటనలు జరుగకుండా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. గ్రూప్-3 పరీక్షల దృష్ట్యా కోరుట్ల పోలీసుల ఆధ్వర్యంలో కొత్త బస్టాండ్, నందీ చౌరస్తా వద్ద హెల్ప్ డేస్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. గ్రూప్ -3 పోటీ పరీక్షలు రాస్తున్నటువంటి అభ్యర్థుల సౌకర్యార్థం కిట్టి హెల్త్ డెస్క్‌లను ఏర్పాటు చేయడం జరిగిందని కోరుట్ల సీఐ సురేష్‌బాబు, ఎస్సై శ్రీకాంత్‌లు తెలిపారు. ఈ డెస్క్‌లను డీఎస్పీ రాములు సందర్శించి, ఈ డెస్క్‌లను అభ్యర్థులంతా సద్వినియోగం చేసుకున్నట్లు వివరించారు.

## అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి

**-పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలి**

**- అధికారులు ప్రతిరోజు పరిశీలించాలి**

**- జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలని జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పేర్కొన్నారు జగిత్యాల పట్టణ 42 వ వార్డు లో 10 లక్షలతో సీసీ రోడ్డు,స్లాబ్, డ్రైన్,13 వార్డు లో 5 లక్షలతో సీసీ రోడ్డు పనులు 5వ వార్డ్ సాయిరాం నగర్ ఐదు లక్షలతో సిసి రోడ్డు పనులకుభూమిపూజ చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ఎమ్మెల్యే మాట్లాడుతూ త్వరలోనే 40 కోట్ల నిధులతో జగిత్యాల పట్టణం లో అభివృద్ధి పనులు 9 కోట్ల పనులకు టెండర్ లు పూర్తి అయ్యాయి..34 కోట్ల తో డబల్ బెడ్ రూం ఇండ్ల మోలిక సదుపాయాలు పనులు జరుగుతున్నాయి.గోవింద్ పల్లి లో బ్రిడ్జి మరియు రోడ్డు నిర్మాణనికి నిదులు మంజూరుకు కృషి చేస్తా జగిత్యాల అభివృద్ధి ద్యేయంగా పనిచేస్తాఅన్ని వర్గాల సంక్షేమం కోసం పని చేస్తా..గతంలో ఎప్పుడూ లేని విధంగా ఈ ఐదేండ్ల లో ప్రతి వార్డులో కోట్ల లో అభివ్రుది పనులు చేశాం.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతి లక్ష్మణ్,వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్,మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం,తిని శరన్,కౌన్సిలర్ లు మన్సూర్,ఆసియా సుల్తానా కమాల్,అహమ్మద్,జియా,నవీద్,ఇమామ్,బాకర్,దుమలరాజ్ కుమార్, ఫిరోజ్,జమీల్, ఆజార్ భయ్, మొసిన్, అస్గర్,నాయకులు, మున్సిపల్



## మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో సొమారపు లావణ్య

గోదావరిఖని, ప్రభాతవార్త.

మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలలో భాగంగా రాష్ట్ర మహిళా మోర్చ 6గురు రాష్ట్ర మహిళ్యా నాయకురాల్లతోపాటు పెద్దపల్లి జిల్లాకు చెందిన సొమారపు లావణ్య ముంబైలోని చార్కోప్ అసెంబ్లీలో ప్రవాసిగా 5 రోజులు ఇన్‌ఛార్జిగా చురుగ్గా పని చేస్తున్నారు. బిజెపిని బలోపేతం చేస్తూ వారి విజయానికి కృషి చేస్తున్నారు. ఈ సందర్భంగా 11 సంవత్సరాలుగా పేద, మధ్య తరగతి కుటుంబాలకు మోడీ అందిస్తున్న సంక్షేమ పథకాలను, ప్రపంచ స్థాయిలో దేవాన్ని అగ్రగామిగా నిలిపేందుకు ప్రధాని మోడీ వ్యవహరిస్తున్న తీరును, మహారాష్ట్రలో మోడీ చేసిన అభివృద్ధి వివరిస్తూ ప్రచారం చేపడుతున్నారు. చార్కోప్ అసెంబ్లీ నియోజక వర్గ అభ్యర్థి యోగేష్ సాగర్‌ను అధిక మెజారిటీతో గెలిపించాలని ప్రచారం చేపట్టారు. ఈ ప్రచారంలో మహిళా మోర్చ రాష్ట్ర జనరల్ సెక్రటరీ సుధ, స్టేట్ మెంబర్స్ మాధవి, నీలిమ, సంగీత తదితరులున్నారు.

## 19న గోదావరిఖని ఆర్టీసీ డిపో ముందు ధర్నా

**- సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్**

గోదావరిఖని, ప్రభాతవార్త.



ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం సిఐటియు రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 19న తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని డిపోల వద్ద ధర్నాలకు పిలుపునివ్వడం జరిగిందని, అందులో భాగంగా గోదావరిఖని బస్ డిపో ముందు ధర్నా నిర్వహించడం జరుగుతుందని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్ పిలుపునిచ్చారు. గోదావరిఖని శ్రామిక్ భవన్ సిఐటియు కార్యాలయంలో జిల్లా కమిటీ సమావేశం సిఐటియు జిల్లా అధ్యక్షులు వేల్పుల కుమారస్వామి అధ్యక్షతన ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా గత ప్రభుత్వం ఆర్టీసీలో కార్మిక సంఘాలను నిషేధించారని గుర్తు చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే కార్మిక సంఘాలను పునరుద్ధరిస్తామని చెప్పి ఇప్పటికీ 10 నెలలు గడుస్తున్న గత ప్రభుత్వ విధానాలనే అవలంబిస్తోందని అన్నారు. ఆర్టీసీలో కార్మిక సంఘాలను అనుమతించాలని, వెంటనే గుర్తింపు ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారం కోసం చేపట్టే ధర్నాను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో నాయకులు ఎ.మత్యుం రావు, ఎన్.బిక్షపతి, అంజయ్య, రవీందర్, జ్యోతి పాల్గొన్నారు.

## కేయూ ఇంటర్ యూనివర్శిటీ క్రాస్ కంట్రీ జట్టు ఎంపిక

ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు 17 ప్రభాతవార్త :

కేయూ ఇంటర్ యూనివర్శిటీ క్రాస్ కంట్రీ పురుషుల జట్టును ఎంపిక చేసినట్లు కేయూ క్రీడా కార్యదర్శి ఆచార్య వై.వెంకయ్య తెలిపారు. కర్ణాటక రాష్ట్రం మంగళూరులోని మంగుళూరు యూనివర్శిటీలో ఈనెల 19న జరిగే పోటీలో ఈ జట్టు పాల్గొంటుందని క్రీడా కార్యదర్శి తెలిపారు.




## ఎస్‌జీఎఫ్ టోర్నమెంట్‌ల్లో పీఆర్భీయం విద్యార్థికి కాంస్య పతకం

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త




తైక్వాండో అండర్ -17 ఎస్‌జీఎఫ్ టోర్నమెంట్ స్టేట్ లెవల్లో పీఆర్బీయం కళాశాలకు చెందిన మారంపల్లి రోహిత్ కాంస్య పతకం సాధించినట్లు కళాశాల కరస్పాండెంట్ పోతని ప్రవీణ్‌కుమార్ తెలిపారు. పతకం సాధించిన విద్యార్థిని కళాశాల కరస్పాండెంట్ పోతని ప్రవీణ ్‌కుమార్, తైక్వాండో నేషనల్ కోచ్, మాస్టర్ తైక్వాండో క్లబ్ ఫౌండర్ నావనంది రమేష్, టీఎస్టీపీ అధ్యక్ష, కార్యదర్శులు ముతా శ్రీహరి, కురువ శ్రీహరి, ప్రతినిధులు గాందే సంతోష్‌కుమార్, కోల గంగారావు, కళాశాల ఉపన్యాసక బృందం రోహిత్‌ను అభినందించారు.

## జాతీయ స్థాయి తైక్వాండో పోటీలకు మాస్ట్రో కళాశాల విద్యార్థినీ ఎంపిక

కోరుట్ల అర్బన్, ప్రభాతవార్త



పట్టణంలోని మాస్ట్రో జూనియర్ కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న బోడ నందిని అనే విద్యార్థినీ ఆదివారం సంగారెడ్డి జిల్లాలో జరిగిన అండర్ -19 తైక్వాండో రాష్ట్ర స్థాయి పోటీలలో గోల్డ్‌మెడల్ సాధించి రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తైక్వాండో నేషనల్ కోచ్ నావనంది రమేష్ కృషితోనే నందిని అనే విద్యార్థి జాతీయ స్థాయికి ఎంపికకావడం జరిగిందని తెలిపారు. రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబర్చి జాతీయ స్థాయికి ఎంపికైన విద్యార్థినీని నందినిని కళాశాల చైర్మెన్ ఆకుల రాజేష్, ఉపన్యాసక బృందం అభినందించారు.

## టీచర్స్ కాలనీ అభివృద్ధి కమిటీ నియామకం

కోరుట్ల, ప్రభాతవార్త



గృహలక్ష్మీ హౌసింగ్ సొసైటీ నూతన అభివృద్ధి కమిటీని ఆదివారం స్థానిక టీచర్స్ క్లబ్‌లో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వీరిలో అధ్యక్షునిగా కొలుగూరి శ్రీపతిరావు, ప్రధాన కార్యదర్శిగా కల్వకోట చంద్రప్రకాశ్, కోశాధికారిగా బెజ్జారపు వేణుగోపాల్, ఉపాధ్యక్షునిగా రుద్ర సుధాకర్, సంయుక్త కార్యదర్శిగా బండారి గంగారెడ్డి, కార్యవర్గ సభ్యులుగా తునికి వేణుగోపాల్, జక్కని పరాందాం, పెంట గణేష్, కమిటీ గౌరవాధ్యక్షులుగా దేవనపల్లి ఆనంద్, ముఖ్య సలహాదారులుగా దువ్వ సత్యనారాయణ, హనుమంతరావులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

# వైభవంగా ఆలయ నిర్మాణానికి శంఖుస్థాపన

**-భక్తుల భాగస్వామ్యం నవదుర్గా పీఠ క్షేత్రం నిర్మాణం**
**-భక్త జన సంద్రం పీఠ క్షేత్రం పరిసర ప్రాంతం**

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :




జగిత్యాల పట్టణంలోని నవదుర్గా పీఠ క్షేత్రంలో వైభవంగా నూతన ఆలయ నిర్మాణానికి కార్యక్రమం అంగరంగ వైభవంగా శ్రీమాన్ నంబి వేణుగోపాల చార్య కౌశిక ఆధ్వర్యంలో వేద మంత్రోచ్చరణలతో ప్రత్యేక పూజలు చేసి శంఖుస్థాఫన నిర్వహించారు.శనివారం రాత్రి 9.32 నిమిషాలకు లక్ష్మి గణపతిపూజ,స్వస్తి పుణ్యాహవచనం,నవగ్రహ మండప పూజ,ప్రధాన కలశ పూజ ప్రారంభించారు.ఆలయ నిర్మాణం ఆదివారం ఉదయం 8.40 శంఖుస్థాఫన చేశారు.ఆలయ పరిసరాల్లో భక్తులు,మహిళల అమ్మవారి నామస్మరణతో క్షేత్ర భక్త జన సంద్రంతో మారుమోగింది.జిల్లా కేంద్రంలో నవదుర్గా సేవా సమితి ట్రస్ట్ ఆధ్వర్యంలో గోవిందు పల్లిలో గత 29 ఏళ్ల తరబడి కళగా ఉన్న ఆలయ నిర్మాణం నేడు ఆలయ నిర్మాణం చేపట్టాలనే సత్సంకల్పంతో భక్తులు భాగస్వామ్యంతో అమ్మవారి ఆలయ నిర్మాణానికి భక్తులు,దాతల సహకారంతో చేపట్టేందుకు ముందుకు వచ్చామన్నారు.అమ్మవారి ఆలయాన్ని కృష్ణశిలలతో నవదుర్గా పీఠ క్షేత్రం శతాబ్దాల పాటు మన్నిక ఉండేలా తరతరాలుగా నిలిచిపోయే పీఠక్షేత్ర నిర్మాణం చేపడుతున్నట్లు నవదుర్గా సేవా సమితి ట్రస్ట్ సభ్యులు పేర్కొన్నారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి మాట్లాడుతూ నవదుర్గా పీఠక్షేత్రం ఆలయ నిర్మాణ అభివృద్ధిలో భక్తులు,ప్రజలు భాగస్వామ్యం కావాలని మున్సిపల్ చైర్‌పర్సన్ జ్యోతి అన్నారు.తాజీ మాజీ జిల్లా జెడ్పి చైర్‌పర్సన్ దావ వసంతసురేష్ మాట్లాడుతూ అద్యాత్మిక విరజిల్లే విదంగా అందరి సహకారంతో నవదుర్గా పీఠక్షేత్రం ఆలయ నిర్మాణం సాగుతుం దన్నారు.అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభిం చారు.ఈ కార్యక్రమంలో బ్రహ్మ శ్రీ తిగుళ్ల విషుశర్మ మృత్యుం జయం,సాంబయ్య ,శ్రీమాన్ నంబి వాసుదేవ చార్య కౌశిక, భారత్,భక్తులు,నవదుర్గా సేవా సమితి ట్రస్ట్ సభ్యులు మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూ షణం,కౌన్సిలర్ కొలగాని సత్యం, ప్రేమలత,తదితరులున్నారు.

# సిఎస్ఐ వెస్లీ చర్చిలో ఘనంగా బాలికల భద్రత దినోత్సవం

**- బాలికలు ఎదిగి ఔనత్యాన్ని చాటుకునేలా ప్రోత్సహించాలి**

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

బాలికల పట్ల చిన్నచూపు చూడకుండా వారు సమాజంలో ఉన్నతంగా ఎదిగి ఔన్నత్యాన్ని చాటుకునేలా ప్రోత్సహించాలని ఇందుకు తల్లిదండ్రులతో పాటు సమాజం యొక్క బాద్యత కూడా ఉందని జగిత్యాల సిఎస్ఐ వెస్లీ చర్చి పాస్టర్ రెవ.జీవరత్నం అన్నారు.క్రైస్తవ ఆరాధన క్రమంలో భాగంగా ఆదివారం జిల్లా కేంద్రంలోని సిఎస్ఐ వెస్లీ చర్చిలో బాలిక భద్రత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దురాచారాలతో పాటు భ్రూణ హత్యలు,శిశుహత్యలు వ్యతిరేకంగా పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. ఆడపిల్లల పట్ల సమా జంలో ఉన్న వివక్షకు దూరంగా తల్లిదండ్రులు ఆడపిల్లలను గౌరవించి, రక్షించాల్సిన సందర్భాన్ని ఆయన వివరించారు.నేడు సమాజంలో బాలికల పట్ల కొనసాగుతున్న వివక్షను పరిశీలిస్తే ఎంతో



ఆందోళన కలిగిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.బాలికల భవిష్యత్తుకు సమాజం, తల్లిదండ్రులు భరోసా ఇవ్వాలనే బాధ్యతపై ప్రసంగించారు.ఈ సందర్భంగా సండే స్కూల్ చిల్డ్రన్స్

# బొగ్గు గనుల వేలాన్ని కేంద్రం రద్దు చేయాలి

**- సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎ.ముత్యం రావు**

గోదావరిఖని, ప్రభాతవార్త.




కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం బొగ్గు గనుల వేలాన్ని వెంటనే రద్దు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎ.ముత్యం రావు డిమాండ్ చేశారు. సిఐటియు అనుబంధ సింగరేణి కాలరీస్ ఎంప్లాయీస్ యూనియన్ ఆర్జీ 1 బ్రాంచ్ కమిటీ సమావేశం గోదావరిఖని శ్రామిక్ భవన్‌లో ఆరెపల్లి రాజమౌళి అధ్యక్షతన ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలోని బొగ్గు గనులను సింగరేణికి కేటాయించాలని డిమాండ్ చేస్తూ పెద్ద ఎత్తున సిపిఎం రాష్ట్ర కమిటీ బస్సు యాత్ర నిర్వహించిందని, ప్రభుత్వ రంగ పరిశ్రమల రక్షణ కోసం అలుపెరగని పోరాటం చేస్తుందని తెలిపారు. ఈ నేపథ్యంలో సిపిఎం ఆల్ ఇండియా మహాసభలతోపాటు రాష్ట్రాల మహాసభలు, జిల్లాల మహాసభలు నిర్వహిస్తున్నారని, జిల్లా మహాసభలు ఎన్టీపీసీ రామగుండం ఏరియాలో ఈ నెల 23, 24 తేదీల్లో చేపట్టనున్నట్లు తెలిపారు. అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆరెపల్లి రాజమౌళి, మండే శ్రీనివాస్, తోట నరహరి రావు, ఆసరి మహేష్, రాజేశ్వర చారి, నంది నారాయణ, శివరాం రెడ్డి, దుర్గాప్రసాద్, ఈద వెంకటేశ్వర్లు, ఎస్.శ్రీనివాస్, పోలేటి నరేష్ తదితరులున్నారు.

# పేద యువతి వివాహానికి నాయకుల ఆర్థిక సహాయం

బీర్‌పూర్,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలం తాళ్ల ధర్మారం గ్రామానికి చెందిన నిరుపేద యువతి వివాహం నిశ్చయం కాగా స్థానిక నాయకులు,వారి మిత్రులతో కలిసి మండల నాయకులు,మాజీ ప్రజా ప్రతినిధులు రూ.20 వేలు ఆర్థిక సహాయం అందించి వారి కుటుంబానికి చేయూతగా నిలిచారు.సహాయం అందజేసిన వారిలో తాజా మాజీ సర్పంచులు నల్ల మహిపాల్‌రెడ్డి,చిక్రం మారుతి,ఎలగందుల అశోక్,పర్వతం రవి,చుంచు నరేంధర్‌లు కలిసి రూ.10 వేలు,ఎంపిటిసిలు రమేష్ రూ.5 వేలు,సూచిన్ రూ.2 వేలు,బీర్‌పూర్ దేవస్థానం మాజీ చైర్మన్ సుమన్ రూ.2 వేలు,ఉపసర్పంచ్ హరీష్ రూ.1 వేయి,మొత్తంగా 20 వేలు అందించారు.ఈ సందర్భంగా సహాయం చేసిన నాయకులకు కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.




# టాస్కా పోరాట ఫలితంగా వృద్దుల సంరక్షణ పాలసీ

**-సీనియర్ సిటిజెన్స్ రాష్ట కార్యదర్శి హరి అశోక్‌కుమార్**

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :

తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ పోరాట ఫలితంగా కేంద్ర ప్రభుత్వం వృద్దుల సంరక్షణ పాలసీని రూపొందించడానికి నిర్ణయించినట్లు టాస్కా రాష్ట్ర కార్యదర్శి,జిల్లా అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్ పేర్కొన్నారు.ఆదివారం జిల్లా కేంద్రంలోని సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ కార్యాలయంలో కేంద్రం వృద్దుల సంరక్షణ పాలసీ సంక్షేమ చట్టానికి సవరణలు అనే అంశంపై సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా హరి అశోక్‌కుమార్ మాట్లాడుతూ తమ టాస్కా రాష్ట్ర అధ్యక్షుడు పి.నర్సింహరావు ఆధ్వర్యంలో 33 జిల్లాల టాస్కా సంఘాల సభ్యులు తల్లిదండ్రులు,వృద్దుల సంరక్షణ,సంక్షేమ చట్టానికి కేంద్రం సవరణలు చేయాలని ప్రధాన మంత్రికి లక్షలాది పోస్టుకార్డులు పంపి ఉద్యమ కార్యచరణ చేపట్టిన ఫలితంగా ఈనెల 16న కేంద్రం సామాజిక న్యాయ,సాధికారత మంత్రిత్వ శాఖ కార్యదర్శి అమిత్ యాదవ్ వృద్దుల సంరక్షణ పాలసీని రూపొందించడానికి కేంద్రం నిర్ణయం తీసుకుందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం,ఉపాద్యాక్షుడు పి.హన్మంత్‌రెడ్డి,కోశాధికారి వెల్ముల ప్రకాష్‌రావు, సంయుక్త కార్యదర్శి దిండిగాల విఠల్,ఎండి.యాకూబ్ ,అశోక్ రావు, సత్యనారాయణ,ఇంద్రయ్య, విజయ్,రతన్,జిల్లా, డివిజన్,మండల,గ్రామా శాఖల ప్రతినిధులు పాల్గొన్నారు.

# సర్వే సిబ్బందికి పారితోషకం ప్రకటించాలి

**-స్టేట్ టీచర్స్ యూనియన్**

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :




రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 6 నుండి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ కులగణన సర్వే చేస్తున్న ఎన్యుమరేటర్లకు, సూపర్వైజర్స్,సిబ్బందికి ఇచ్చే పారితోషికంపై వెంటనే జీవో రూపంలో స్పష్టత ఇవ్వాలని స్టేట్ టీచర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష,ప్రదాన కార్యదర్శులు బైర హరికిరణ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.ఆదివారం విద్యానగర్‌లోని ఎస్టీయు భవన్‌లో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ గతంలో బోధనేతర పనులకు వినియోగించిన ఉపాద్యాయులకు ఇతర సిబ్బందికి ఇచ్చే రెమ్యునరేషన్‌పై ముందస్తుగా ప్రభుత్వ ఉత్తర్వులు రూపంలో ఆదేశాలు జారీ చేసేవారన్నారు.ఈసర్వేలో ఎన్యుమరేటర్‌లను తక్కువగా నియమించి ఇండ్ల గణన ఎక్కువగా కేటాయించడం వల్ల సర్వే చేసే సిబ్బంది తీవ్రమైన ఒత్తిడితో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు.సెలవు రోజుల్లో సర్వే చేసిన సిబ్బందికి ప్రత్యేక సెలవులు మంజూరుచేస్తూ ఉత్తర్వులు జారీ చేయాలన్నారు.అలాగే చెల్లించే మొత్త పారితోషికం సర్వే పూర్తయిన చివరి రోజునే వెంటనే రెమ్యునరేషన్ చెల్లించాలని డిమాండ్ చేశారు.గడువు పొడిగించే ఒత్తిడి దూరం చేయాలన్నారు.ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు రావాల్సిన ఎన్నో బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని గుర్తు చేశారు.రాష్ట్ర కార్యదర్శి రవీంధర్,జిల్లా ఆర్థిక కార్యదర్శి బండి శ్రీనివాస్,జిల్లా బాద్యులు మేకల ప్రవీణ్,నరేష్,మురళి,దశరథ్ రెడ్డి,కృష్ణ,వెంకటేష్,తదితరులు ఉన్నారు.

# పెళ్లి బస్సులపై ఆర్టీసీ భారీ తగ్గింపు

నవంబర్ 17, ప్రభాతవార్త బాలసముద్రం :

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ బస్సులను అద్దెకు తీసుకునే వారికి ఆర్టీసీ భారీ తగ్గింపు ఇస్తుందని వరంగల్ 2 డిపో మేనేజర్ జ్యోత్స్న ఒక ప్రకటనలో తెలియజేశారు. పెళ్లిళ్ల, తీర్థయాత్రలు, దైవదర్శనాలకు ఆర్టీసీ అద్దెకు తీసుకున్న వారి కోసం సంస్థ 15 నుండి 20 వరకు తగ్గించిందని తెలియజేశారు. కిలోమీటర్ ప్రకారం పల్లె వెలుగు బస్సు అద్దె ధర 68 నుండి 52 కు, ఎక్స్ప్రెస్ బస్సు 69 నుండి 62 కు, మరియు డీలక్స్ ధర 65 నుండి 57కు, సూపర్ లగ్జరీ ధర 65 నుండి 59 కు తగ్గించడం జరిగింది అన్నారు. అదేవిధంగా పల్లె వెలుగు బుక్ చేసుకున్న స్పెషల్ బస్సుకు 200 కిలోమీటర్ల కు గతంలో 16,750 అద్దె ఉండగా ప్రస్తుతం తగ్గించిన ధర ప్రకారం 12,220 మాత్రమే ఉంటుంది, మరియు 100 కిలో మీటర్లకు పిక్ మరియు డ్రాపింగ్ కూడా ధరలు తగ్గించడం జరిగింది. కావున పట్టణ మరియు పరిసర ప్రాంతాల ప్రజలు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వరంగల్ 2 డిపో మేనేజర్ శ్రీమతి జ్యోత్స్న తెలియజేశారు.

# మంత్రి శ్రీధర్‌బాబు, శ్రీనుబాబును విమర్శిస్తే సహించేది లేదు

**- చల్లా నారాయణ రెడ్డిపై ముత్తారం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు**

ముత్తారం, ప్రభాతవార్త.



రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, కాంగ్రెస్ యువజన నాయకుడు శ్రీనుబాబును విమర్శిస్తే సహించబోయేది లేదని కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం, మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ హెచ్చరించారు. మంత్రి శ్రీధర్‌బాబుపై చేసిన ఆరోపణల నేపథ్యంలో చల్లా నారాయణ రెడ్డిపై ముత్తారం పోలీస్ స్టేషన్‌లో కాంగ్రెస్ నాయకులు ఆదివారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పుట్ట మధును మంత్రి శ్రీధర్‌బాబు, శ్రీనుబాబు హత్య చేయమన్నారని అనడం సరికాదని అన్నారు. పుట్ట మధుతో కుమ్మక్కైన చల్లా నారాయణ రెడ్డి నీచపు రాజకీయాలకు తెర లేపుతున్నారని అన్నారు. ఒకప్పుడు చల్లా నారాయణ రెడ్డిని మావోయిస్టులు టార్గెట్ చేయగా, హైదరాబాద్‌కు వెళ్లి శ్రీధర్‌బాబు ప్రాదేయపడి ఇద్దరు గన్‌మెన్లతోపాటు రివాల్వర్ లైసెన్స్ పొందింది వాస్తవం కాదా అని అన్నారు. తమ నాయకులపై అసత్యపు ప్రచారాలు చేస్తే సహించబోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు మద్దెల రాజయ్య, ఎస్సీ మండల అధ్యక్షుడు ఎడవేన సంపత్, బిసి సెల్ మండల అధ్యక్షుడు అల్లం కుఆమరస్వామి, మైనారిటీ సెల్ మండల అధ్యక్షుడు వాజీద్ పాషా, సీనియర్ నాయకులు బొల్నేని బుచ్చం రావు,చొప్పరి సంపత్, తూటి రజిత రఫీ, తాటిపాముల శంకర్, వేల్పూరి సంపత్ రావు, దాసరి చంద్రమౌళి, కోల విజయ్ తదితరులున్నారు.

## వరి కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

ధర్మపురి,ప్రభాతవార్త :



రైతులు తాము పండించిన వరి ధాన్యాన్ని దళారులకు విక్రయించకుండ వరి కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని డిసిఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుముల లావణ్యలు అన్నారు.దర్మపురి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో మండలంలోని కమలాపూర్,నేరెళ్ల గ్రామాల్లో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలను మారు ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరి కొనుగోలు కేంద్రాల్లో విక్రయించే ఏ గ్రేడ్ క్వింటాల్ వరి దాన్యానికి రూ.2320,సాధరణ రకం వరి ధాన్యానికి రూ.2300 లభిస్తాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సహకార సంఘం ఉపాధ్యాక్షులు షేర్ల రాజేశం,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నర్సింహులు సహకార సంఘ సీఈవో అయ్యోరి రాజేష్,ఏఈవో నవ్య,మార్కెట్ కమిటీ సహకార సంఘాల డైరెక్టర్లు పాల్గొన్నారు.

## నెరెళ్ళ వారి పెళ్ళికానుక అందజేత

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :



ఇబ్రహింపట్నం మండలం లోని తిమ్మాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ నెరెళ్ళ హైమలత దేవేంధర్ లు అందచేస్తున్న తమ ఉరి అడ్డబిడ్డ నెరెళ్ళ వారి కళ్యాణ కానుక ను ఆదివారం బోడ రాజేంధర్ సుజాత దంపతుల కుమార్తె శ్రావ్యప్రశాంత్‌ల వివాహనికీ రుపాయలు 5016/ చెక్కును కట్టెకోల భుమేశ్వర్ చేతుల పైన అందచేశారు. ఇప్పటివరకు 68 మంది తమ ఊరి ఆడబిడ్డలకు కళ్యాణ లక్ష్మి చెక్కులు అందజేసినట్లు మాజీ ఎంపీపీ నేరెళ్ల దేవేందర్ తెలిపారు. ఈకార్యక్రమంలో ఎల్ల గంగాధర్, బోడ లింగరెడ్డి, మెండీ కిరణ్, భోడ రమేష్, సల్ల గంగ నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## వంట గ్యాస్ లీక్ మంటల్లో చిక్కుకొని దంపతులకు గాయాలు

కరీంనగర్ టౌన్ , ప్రభాత వార్త:

కరీంనగర్ సీతారాంపూర్ లోనీ ఓ ఇంట్లో వంట గ్యాస్ లీక్ అయి అకస్మాత్తుగా మంటలు ఆదివారం చెలరేగినట్లు సమాచారం... కుటుంబ సభ్యుల ఆర్తనాధాలతో చుట్టుపక్కల వారు అప్రమత్తమై అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించడంతో మంటలను అదుపు చేశారు . ఫైర్ అధికారులు గాయపడిన భార్యాభర్తలు ఇద్దరినీ అంబులెన్స్ సహాయంతో నగరంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. ఫైర్ సిబ్బంది సుమారు గంట పాటు శ్రమించి మంటలను అదుపులోకి తీసుకువచ్చినట్లు సమాచారం. గాయపడిన భార్యాభర్తలు రామస్వామి లత లుగా గుర్తించారు.

## నిరుపేద యువతీ వివాహానికి కాంగ్రెస్ నాయకుల ఆర్థికసాయం

బీర్‌పూర్,ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా తాళ్ల ధర్మారం గ్రామానికి చెందిన నిరుపేద యువతి వివాహం నిశ్చయం కాగా ఆర్థిక పరిస్థితి సరిగ్గాలేక సతమతమవుతున్న పరిస్థితిని స్థానిక కాంగ్రెస్ నాయకులు దృష్టికి తీసుకెళ్లగా ధర్మపురి మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఏనుగు జోగిరెడ్డి,బీర్‌పూర్ మండల కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు నాయకులు ఏనుగు మల్లారెడ్డి తక్షణం స్పందించి వారి వివాహ ఖర్చుల నిమిత్తం తక్షణ సహాయంగా 5 వేల రూపాయలు అందజేశారు.వారు సహాయ పడటమే కాకుండా తల కొంత సాయం చేసేలా అన్ని వర్గాల ప్రజలకు వారి కుటుంబ పరిస్థితిని తెలియజేస్తూ సహాయం అందేలా కృషి చేస్తూ నిరుపేద యువతి వివాహం జరిగేలా సహాయపడ్డారు.ఈ సందర్బంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ తమకు జీవన్‌రెడ్డి సేవాభావం అలవాటు తోనే తమ గ్రామంలో నిరుపేద యువతకు సహాయపడినట్లు తెలిపారు.సహాయం చేసిన కాంగ్రెస్ నాయకులను కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## అభిప్రాయాలు చెప్పుకునేలా ప్రజలకు స్వేచ్ఛనివ్వాలి

**- సిపిఐ ఎంఎల్ మాస్‌లైన్ ప్రజా పంథా రాష్ట్ర నాయకులు నంది**

గోదావరిఖని, ప్రభాతవార్త.



ఎన్టీపీసీలో నూతనంగా ఏర్పాటు చేయనున్న విద్యుత్ ప్లాంట్ కోసం జరుగనున్న ప్రజాభిప్రాయ సేకరణలో ప్రజలంతా స్వేచ్ఛగా అభిప్రాయాలు చెప్పుకునే వెసులుబాటు కల్పించాలని సిపిఐ ఎంఎల్ మాస్‌లైన్ ప్రజా పంథా రాష్ట్ర నాయకులు నంది రామయ్య డిమాండ్ చేశారు. సిపిఐఎంఎల్ మాస్‌లైన్ ప్రజా పంథా కరీంనగర్ ఉమ్మడి జిల్లా కమిటీ సమావేశం గోదావరిఖనిలో ఆదివారం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ గతంలో ఎన్టీపీసీ ఏర్పాటులో భూములు కొల్పోయిన భూ నిర్వాసితులకు తక్షణమే ఉద్యోగాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను పూర్తి స్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని ప్రజల సమస్యలను దృష్టి మళ్లించడానికి కాంగ్రెస , బిఆర్ఎస్‌లు రాజకీయ క్రీడ నడుపుతున్నాయని విమర్శించారు. ఈ సమావేశంలో కరీంనగర్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి జూపాక శ్రీనివాస్, జిల్లా నాయకులు తోకల రమేష్, గుమ్మడి వెంకన్న, ఆడేపు శంకర్, గూడూరి వైకుంఠం, గొల్లపల్లి చంద్రయ్య, పెండ్యాల రమేష్, కోడిపుంజుల లక్ష్మి, కట్టతేజేశ్వర్, తిగుట్ల రాములు, కాలువల రాయమల్లు తదితరులున్నారు.

## ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ పరామర్శ

గోదావరిఖని, ప్రభాతవార్త.

ఓసిపి 1 కాంట్రాక్టు కార్మికుడు రామిండ్ల రమేష్ పని స్థలంలో జరిగిన ప్రమాదంలో కాలు విరిగి గోదావరిఖనిలోని సింగరేణి ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా, విషయం తెలుసుకున్న ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్, రాష్ట్ర కనీస వేతన సలహా మండలి చైర్మన్ జనక్ ప్రసాద్, సింగరేణి కాంట్రాక్టు అండ్ అవుట్ సోర్సింగ్ లేబర్ యూనియన్ నాయకులతో కలిసి ఆదివారం పరామర్శించారు. మెరుగైన చికిత్స అందించాలని వైద్య సిబ్బందికి సూచించారు. త్వరలోనే సిఅండ్ఎండితో మాట్లాడి కాంట్రాక్టు కార్మికులకు కూడా రిఫరల్ సదుపాయం కల్పించాలని కోరుతామని అన్నారు. ఆయన వెంట నాయకులు నరసింహా రెడ్డి, ధర్మపురి, కాంపల్లి సమ్మయ్య, దాస్, వికాస్ కుమార్ యాదవ్, ఉడుత శంకర్, కిరణ్ రెడ్డి తదితరులున్నారు.

# మెట్‌పల్లి వార్త



ఇబ్రహీంపట్నం, మల్లాపూర్

## మెట్‌పల్లికి హైకోర్టు న్యాయమూర్తి రాక

మెట్‌పల్లి అర్బన్ ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఇవి వేణుగోపాల్ సోమవారం (18 నవంబర్2024) రోజున సాయంత్రం 400 గంటలకు మెట్ పల్లి కి రానున్నారు. జస్టిస్ ఇవి వేణుగోపాల్ పర్యటనలో భాగంగా 19వ తేదిన మాజీ శాసన సభ్యురాలు కొమిరెడ్డి జ్యోతిదేవి "ద్వాదశదినకర్మ" కార్యక్రమమానికి కుటుంబ సభ్యులతో కలిసి హాజరు కానున్నారు. మరుసటి రోజు (20 వ తేది బుధవారం రోజున) జుళిలీ గార్డెన్ లో జరిగే "పెద్దకర్మ" కార్యక్రమంలో కూడా కుటుంబంతో కలిసి హాజరవుతారు. కొమిరెడ్డి జ్యోతిదేవి జస్టిస్ ఇవి వేణుగోపాల్ కు స్వయానా చిన్నమ్మ (తల్లీ గారి చెల్లెలు) అవుతారు. మాజీ శాసన సభ్యురాలు జ్యోతిదేవి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలిసినదే. కార్యక్రమం అనంతరం రాత్రి 800 గంటలకు తిరిగి హైదరాబాద్ కు వెళ్తారు.

## ఎలక్ట్రీషియన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కూన గోవర్ధన్‌కు ఘన సన్మానం

మెట్‌పల్లి అర్బన్ ప్రభాతవార్త:



మెట్‌పల్లి పట్టణంలో టీపీసీసీ డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావు మరియు నూతనంగా నియమితులైన మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ ను ఆదివారం ఘనంగా సన్మానించిన మెట్ పల్లి ఎలక్ట్రీషియన్ అసోసియేషన్ సభ్యులు. యూనియన్ పరంగా ఎలాంటి సమస్యలను తమ దృష్టికి తీసుకొస్తే తక్షణమే పరిష్కరించి ప్రజలకు అందుబాటులో ఉండి పరిష్కరిస్తానని సుజిత్ రావ్ హామీ ఇచ్చారు ఈ కార్యక్రమం లో రాజు ఆధ్వర్యంలో ఎలక్ట్రీషియన్ అసోసియేషన్ సభ్యులు మరియు మెట్ పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఖుతుబ్ పాషా, టీపీసీసీ ఫిషర్మాన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రుత్త నారాయణ, నియోజకవర్గ । ఎన్ ఎస్ యు ఐ వర్కింగ్ ప్రెసిడెంట్ గద్దల భరత్ రాజ్, ముద్దం ప్రశాంత్, అమ్ముల పవన్ సమీర్ సర్కార్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయ నిధి చెక్కులను పంపిణి చేసిన టీపీసీసీ డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావు

మెట్‌పల్లి అర్బన్ ప్రభాతవార్త:

మెట్ పల్లి లోని సుజిత్ రావు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో లో సీఎం సహాయ నిధి చెక్కుల ను 6గురు లబ్దిదారులకు ..2,36500 రూపాయల విలువ గల చెక్కులను అందజేసిన టీపీసీసీ డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావు అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల పక్షాన ఉంటూ ప్రజలకు అవసరమైన సంక్షేమ పథకాలను అందించడంలో ముందుం టుందని పేర్కొన్నారు ఈ కార్యక్రమం లో మెట్ పల్లి వ్యవసాయ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్, మెట్ పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఖుతుబ్ పాషా,టీపీసీసీ ఫిషర్మాన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రుత్త నారాయణ, నియోజకవర్గ ఎన్ ఎస్ యు ఐ వర్కింగ్ ప్రెసిడెంట్ గద్దల భరత్ రాజ్,మొగిలి రాజేందర్,అమ్ముల పవన్, యండి మాజీద్,సమీర్ సర్కార్ తదితరులు ఉన్నారు.



# పవర్‌లూమ్ కార్మికుల ఆత్మహత్యలు నివారించాలి

**-వస్త్ర పరిశ్రమ సమస్యలపై వెంటనే ముఖ్యమంత్రి చర్యలు తీసుకోవాలి**
**- వేములవాడ సభలో వర్కర్ టు ఓనర్ పథకం ప్రకటన చేయాలి**
**- సీపీఎం జిల్లా కార్యదర్శి ముశం రమేష్**

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త

సిరిసిల్ల పట్టణంలోని పవర్లూమ్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మూశాం ఆదివారం అమృత లాల్ శుక్ల కార్మిక భవనంలో విలేకరుల సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి ము శం రమేష్ మాట్లాడుతూ 19,20 తేదీల్లో జరిగే సిపిఎం జిల్లా మూడవ మహాసభలకు సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు భాస్కర్ సిపిఎం రాష్ట్ర నాయకులు కూరపాటి రమేష్ ముఖ్య అతిథులుగా హాజరవుతున్నారు అన్నారు. మహాసభ సందర్భంగా సిరిసిల్ల ఆర్డీవో కార్యాలయం నుండి భారీ ర్యాలీ షాదీ ఖానా వద్ద బహిరంగ సభ నిర్వహించడం జరుగు తుంది అన్నారు. ర్యాలీ బహిరంగ సభకు పవర్లూమ్ కార్మికులు ఆసాములు వార్పిన్ వై పని డబల్ బెడ్ రూమ్ రానివాళ్లు గ్రామపంచాయతీ హమాలి, అంగన్వాడి కార్మికులు రైతులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు వేములవాడకు వస్తున్న సందర్భంగా జిల్లాలోని ప్రధాన సమస్యలన్నీ పరిష్కరించే విధంగా ప్రకటనలు చేయాలని, నేతన్నల ఆత్మహత్యలు నివారించేందుకు వెంటనే ఉపాధి చర్యలు చేపట్టాలని వర్కర్ టు ఓనర్ పథకాన్ని ప్రకటించాలని 2023 సబ్సిడీ విడుదల చేయాలన్నారు. పవర్లూమ్ సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి అన్నారు. డ్రాలో డబల్ బెడ్ రూమ్ రాని వాళ్ళందరికీ. మొదటి ప్రాధాన్యతగా ఇందిరమ్మ ఇల్లు ప్రకటించాలి అన్నారు. పోడు రైతులకు హక్కు పత్రాలు ఇవ్వాలి వారిపై



పెట్టిన. అక్రమ కేసులు ఎత్తివేయాలి. గ్రామపంచాయతీ మున్సిపల్ కార్మికుల కనీసవేతనాలు అమలు చేయాలి మల్టీ పర్పస్ విధానం రద్దు చేయాలి హమాలి కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలి అన్నారు. .మిడ్ మానేరు ముప్పుగామాల ప్రజలకు ఉపాధి కల్పించాలి అన్నారు. ప్రభుత్వం నుంచి రావాల్సిన బకాయిలు వెంటనే విడుదల చేయాలి అన్నారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కోడం రమణ, సూరం పద్మ, సిపిఎం పట్టణ కార్యదర్శి అన్నల్ దాస్ గణేష్. సిపిఎం నాయకులు రమేష్ చంద్ర పాల్గొన్నారు





# అక్రమ ఇసుక డంపులు

**-జాలీ పట్టి ఎక్కువ ధరకు విక్రయం**

సిరిసిల్ల, నవంబర్ 17ప్రభాతవార్త:





సిరిసిల్ల పట్టణంలో ఇసుక గత కొద్దిరోజులుగా లేక పట్టణంలో కొత్త ఇంటి నిర్మాణాలు నిలిచిపోయాయి. ఉపాధి లేక కార్మికులు రోడ్డున పడ్డారు. కొత్త ఇంటి నిర్మాణాలు ఆగిపోయాయి. ఇసుక రవాణాకు అధికారులు పారద ర్శకంగా ఇసుక రవాణా జరగాలని ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు ఆఫీసు వేళల్లోనే ఇసుక రవాణాకు అనుమతి ఇచ్చారు. కానీ కొందరు అక్రమ ఇసుకను డంపు చేసుకొని అధిక ధరలకు విక్రయిస్తున్నారు. ఒక ట్రాక్టర్ కు నాలుగు ట్రిప్పులకు మాత్రమే అనుమతిస్తున్నారు. దీన్ని అదనుగా చేసుకొని కొందరు డంపులు చేసుకుంటున్నారు. కూలీలను ఏర్పాటు చేసుకొని ఇసుకను జాలి పట్టి సన్నాపు ఇసుకగా మారుస్తూ ఉన్నారు. ఒక్క ట్రిప్పు ఇసుక జాలి పట్టినందుకు కూలీలకు రూ. 800 చెల్లిస్తున్నారు. దానిని ఇసుక కొరత ఏర్పడినప్పుడు ఇంటి నిర్మాణదారులు అధిక ధరలను చెల్లించి కొనుగోలు చేస్తున్నారు. ఇలాంటి ఇసుక డంపు చేస్తున్న వారిని అధికారులు కట్టడి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఈ ప్రభుత్వం పారదర్శకంగా ఇసుకను అందిస్తుంది. కానీ ఇలాంటి అక్రమార్కుల వల్ల కొత్తగా ఇంటి ని నిర్మించుకుంటున్న వారికి నిర్మాణ వ్యయం ఇసుకకే అధికంగా ఖర్చు చేయాల్సి వస్తుంది.

# నిరుపేదలకు వరం ముఖ్యమంత్రి సహాయనిధి

**-కాంగ్రెస్ మండల అధ్యక్షుడు టోనీ**

తంగళ్ళపల్లి, నవంబర్ 17, ప్రభాతవార్త



తంగళ్ళపల్లి, చిన్నలింగాపూర్ గ్రామాలలో లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను మండల కాంగ్రెస్ నాయకులు అందజేసారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు టోనీ మాట్లాడుతూ నిరుపేదల కుటుంబాల వైద్యానికి ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. అనంతరం చెక్కుల మంజూరుకి కృషిచేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జీ కేకే మహేందర్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రవీణ్ జే టోనీ, మాజీ ఎంపీటీసీ బైరినేని రాము లకు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ ప్రెసిడెంట్ నేరళ్ళ నరసింగం గౌడ్, జిల్లా నాయకులు లింగాల భూపతి, మచ్చ శ్రీనివాస్, మాజీ ఎంపిటిసి బైరినేని రాము, గ్రామ మాజీ ఉప సర్పంచ్ పెద్దురి తిరుపతి, మండల నాయకులు సుద్దాల శ్రీనివాస్, బండి పరుశురాం, సుద్దాల కరుణాకర్, చుక్క రాజశేఖర్, ఎండీ హమీద్, సలీం, గణాది కిషన్, మాసిని మదు, గుర్రం రామిరెడ్డి, పిట్ల తిరుపతి, అభి తదితరులు పాల్గొన్నారు..

# గంభీరావుపేట ఒకటవ గీతా సొసైటీ అధ్యక్షునిగా సుమన్ గౌడ్

గంభీరావుపేట, ప్రభాతవార్త:



గంభీరావుపేట మండల కేంద్రంలోని ఒకటవ గీతా పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులుగా గడ్డమీది సుమన్ గౌడ్ ఆదివారం ఎన్నికయ్యారు. 120 మంది సభ్యులు ఉన్న సహకార సంఘంలో సొసైటీ అధ్యక్షులుగా గడ్డమీద సుమన్ గౌడ్, చేరాల యాదగిరి గౌడ్ లు పోటీపడ్డారు. 120 ఓట్లలో 94 మంది సభ్యులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోలైన ఓట్లలో సుమన్ గౌడ్ కు 63 ఓట్లు రాగా, చేరాల యాదగిరి గౌడు కు 31 ఓట్లు వచ్చాయి. 32 ఓట్ల మెజార్టీతో సుమన్ గౌడ్ అధ్యక్షులుగా గెలుపొందారు. ఎన్నికల కమిటీ నిర్వాహకులుగా పాపగారి యాదగిరి గౌడ్, సింగారపు బాలా గౌడ్, పాప గారి శ్రీనివాస్ గౌడ్, ఆశయ్య గారి రమేష్ గౌడ్, దమ్మన్నపేట శంకర్ గౌడ్ వ్యవహరించారు. అధ్యక్షులుగా గెలుపొందిన సుమన్ గౌడును పలువురు సంఘ సభ్యులు ఘనంగా సన్మానించారు.

# సిఎం సభా ప్రాంగణం ఏర్పాట్ల పరిశీలన

**- అధికారులకు ప్రభుత్వ విప్, కలెక్టర్, ఎస్పి అఖిల్ మహజన్ సూచనలు**

వేములవాడ టౌన్, ప్రభాత వార్త:



ఈనెల 20వ తేదిన జిల్లా పర్యటనకు రాష్ట్ర సిఎం రేవంత్ రెడ్డి రానున్న సందర్భంగా ఏర్పాట్లను ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పి అఖిల్ మహాజన్ ఆదివారం సాయంత్రం పరిశీలించారు. వేములవాడ గుడి చెరువు ప్రాంగణంలో సిఎం సభా స్థలం, పార్కింగ్ స్థలం, అలాగే శ్రీ వేములవాడ రాజ రాజేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలోని ఎన్‌టిఆర్ గెస్ట్ హౌస్, ఆలయ ఈవో గెస్ట్ హౌస్ ను ప్రభుత్వ విప్, కలెక్టర్, ఎస్పి పరిశీలించారు. సభా ప్రాంగణం వద్ద అలాగే దర్శనం ఇతర చోట్ల చేయాల్సిన ఏర్పాట్లపై అధికారులకు సలహాలు, సూచనలు అందజేశారు. అన్ని పనులను వేగంగా పకడ్బందీగా పూర్తి చేయాలని ఆదేశించారు. రాజన్న భక్తులకు కూడా దర్శనానికి ఇబ్బందులు రాకుండా చూడాలని సూచించారు. ఇక్కడ వేములవాడ ఏఎస్పి శేషాద్రిని రెడ్డి, ఆర్‌డివో రాజేశ్వర్, ఆలయ ఈవో వినోద్ రెడ్డి, ఆలయ ఈఈ రాజేష్, ఏఈఓ బ్రహ్మన్నగారి శ్రీనివాస్, ఆలయ పర్యవేక్షకులు తిరుపతి రావు, ప్రోటోకాల్ పర్యవేక్షకులు జి. అశోక్, ఆలయ సిబ్బంది ఉన్నారు.

# రాష్ట్ర పద్మశాలి సంఘం ఆర్గనైజింగ్ సెక్రటరీగా నాగుల విష్ణు ప్రసాద్

సిరిసిల్ల బ్యూరో, నవంబర్ 17, ప్రభాతవార్త ః



తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం ఆర్గనైజింగ్ సెక్రటరీగా వేములవాడ పట్టణం తిప్పాపురంకు చెందిన నాగుల విష్ణు ప్రసాద్ ను నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షులు వల్లకాటి రాజకుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా విష్ణు ప్రసాద్‌కు నియామక పత్రాన్ని అందజేశారు. నాగుల విష్ణు ప్రసాద్ జిల్లాలో పద్మశాలి సంఘం తో పాటు సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటారు. విష్ణు ప్రసాద్ ప్రస్తుతం పద్మశాలి సంఘం సహాయ కార్యదర్శిగా, కాంగ్రెస్ పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా ఉపాధ్యక్షులుగా కొనసాగుతున్నారు, ఈ సందర్భంగా నాగుల విష్ణు ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్రంలో పద్మశాలీల సంక్షేమం కోసం నిరంతరం పనిచేస్తామన్నారు, అలాగే ప్రభుత్వ సంక్షేమ పథకాలను పద్మశాలిలకు అందే విధంగా కృషి చేస్తానన్నారు, తన నియామకానికి కృషి చేసిన రాష్ట్ర అధ్యక్షులు రాజకుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావు, జిల్లా అధ్యక్షులు గాజుల బాలయ్య కు కృతజ్ఞతలు తెలిపారు.


# రాష్ట్ర పద్మశాలి సంఘం ఆర్గనైజింగ్ సెక్రటరీగా నాగుల విష్ణు ప్రసాద్


వేములవాడ టౌన్, ప్రభాత వార్త:




తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం ఆర్గనైజింగ్ సెక్రటరీగా వేములవాడ పట్టణం తిప్పాపురం కు చెందిన నాగుల విష్ణు ప్రసాద్ ను నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షులు వల్లకాటి రాజ్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. వారికి నియామక పత్రాన్ని అందజేశారు. నాగుల విష్ణు ప్రసాద్ జిల్లాలో పద్మశాలి సంఘంతో పాటు సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్నారు. నాగుల విష్ణు ప్రసాద్ ప్రస్తుతం పద్మశాలి సంఘం సహాయ కార్యదర్శిగా, కాంగ్రెస్ పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా ఉపాధ్యక్షులుగా కొనసాగుతున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... రాష్ట్రంలో పద్మశాలీల సంక్షేమం కోసం నిరంతరం పనిచేస్తామన్నారు. అలాగే ప్రభుత్వ సంక్షేమ పథకాలను పద్మశాలీలకు అందే విధంగా కృషి చేసిన రాష్ట్ర అధ్యక్షులు రాజ్ కుమార్, రాష్ట్రప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రావు, జిల్లా అధ్యక్షులు గాజుల బాలయ్య కు కృతజ్ఞతలు తెలిపారు.

# మానకొండూర్‌లో.. బెల్ట్ జోరు





- 400 పైగా బెల్ట్ షాపులు - మామూళ్ల మత్తులో ఎక్సైజ్, పోలీస్ అధికారులు

**మానకొండూర్, ప్రభాతవార్త :** మానకొండూరు మండలంలో 28 గ్రామాలలో సుమారు 15 నుంచి 20 బెల్ట్ షాపులు వాడవాడల్లో రాత్రి పగలు తేడా లేకుండా బెల్ట్ షాపుల దంద జోరుగా కొనసాగుతుంది. పల్లెల్లో జోరుగా బెల్టు దుకాణాలలో మద్యం వ్యాపారం విచ్చలవిడిగా కొనసాగుతున్న సంబంధిత ఎక్సైజ్,పోలీస్ శాఖ అధికారులకు స్థానిక ప్రజలు పలుమార్లు తెలిపిన పట్టించుకోవడంలేదని ఆరోపిస్తున్నారు..మామూళ్ల మత్తులో ఎక్సైజ్ అధికారులు.. బెల్ట్ షాపుల దందా రాత్రి పగలు తేడా లేకుండా విచ్చలవిడిగా మండలంలో ప్రతి గ్రామంలో 15 నుండి 20 బెల్ట్ షాపులు వాడవాడలో కొనసాగుతు మద్యం అమ్మకాలు జరుగుతున్న ఎక్సైజ్ అధికారులు ఏమాత్రం పట్టించుకోవడంలేదని స్థానికులు అనుకుంటున్నారు. మద్యం ప్రియులు బెల్ట్ షాపులో అతిగా మద్యం సేవించి రోడ్లమీదకు వచ్చి మద్యం మత్తులో భయభ్రాంతులకు గురి చేస్తూ రోడ్లమీదనే పడిపోతున్నారూ. పల్లెల్లో తమ పిల్లల్ని సాయంత్రం వేళ కిరాణం షాపులకు బయటకు పంపించాలంటే తల్లిదండ్రులు భయంతో జంకుతున్నారు. బెల్ట్ షాపుల్లో ఏర్పాటుచేసిన సెట్టింగుల్లో రెండు వర్గాల మధ్య గొడవలు దాడులు కొనసాగుతూ స్థానికులను ఇబ్బందులు గురి చేస్తున్నరని, అంతేకాకుండా బెల్ట్ షాపుల గొడవ పోలీస్ స్టేషన్ మెట్ల ఎక్కినారు మద్యం బాబులు. ఇంత జరుగుతున్నా అధికారులు తమ చెవుకు పట్టనట్టుగా వ్యవహరిస్తున్నారని జోరుగా ఆరోపణలు వినిపిస్తున్నాయి. పల్లెల్లో బెల్ట్ షాప్ నిర్వాహకులు మద్యం ప్రియుల కోసం సిట్టింగ్ ఏర్పాటు చేసి, తిను బండారాలతో పాటు మాంసాహారాలు వంటలు చేస్తూ వారికి కావాల్సిన సౌకర్యాలను అందుబాటులో తెల్లవారుజాము నుండి అర్ధరాత్రి వరకు ఏర్పాటు చేపడుతున్నారు. రెస్టారెంట్ లేక బెల్ట్ షాపుల అనే విధంగా చూపర్లకు కనిపిస్తున్నాయి. మండలంలో ఎక్సైజ్ అధికారులు ఉన్నారా.. లేరా..?మానకొండూరు మండలంలో బెల్ట్ షాపులు విచ్చలవిడిగా వ్యాపారం కొనసాగుతున్న సంబంధిత ఎక్సైజ్ అధికారులు మండలంలో ఉన్నారా.. లేరా..? అని స్థానిక ప్రజల్లో సందేహం ఏర్పడుతుంది. త్రాగునీటి కోసం పల్లెల్లో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్న, గ్రామాలలో మద్యానికి మాత్రం ఎలాంటి సమస్య లేకుండా ఎనీ టైం బెల్ట్ షాపుల్లో మందు అందుబాటులో ఉండే విధంగా వాడవాడల్లో ఏర్పాటు చేసే విధంగా అధికారులే బెల్ట్ షాపులను అనధికారికంగా ప్రోత్సహిస్తున్నారు. గత ఆరు మాసాల నుండి మండలంలో ఏ ఒక్క బెల్ట్ షాప్ లపై ఎక్సైజ్, పోలీస్ శాఖ అధికారులు దాడులు చేసి కేసులు నమోదు చేసిన దాఖలాలు లేవని వినిపిస్తున్నాయి. దీన్ని బట్టి చూస్తుంటే సంబంధిత అధికారులే బెల్ట్ షాప్ నిర్వాహకులు ఇచ్చే మామూళ్లకు కక్కుర్తి పడి చూసి చూడనట్టుగా వ్యవహరిస్తున్నారని తెలుస్తుంది. వైన్స్ షాప్ నుండి బెల్ట్ షాపులకు సరఫరా... మానకొండూర్ మండలంలో అధికారికంగా మానకొండూర్, గట్టుదు ద్దనపల్లి, పచ్చునూర్, గంగిపల్లి, అన్నారం గ్రామాలలో ఐదు వైన్ షాపులు కొనసాగుతున్నాయి. ఈ ఐదు షాపులకు అనుసంధానంగా వివిధ గ్రామాలలో 400 పైగా బెల్ట్ షాపులకు వైన్ షాప్ యజమానులు ఎమ్మార్పీ ధర కంటే మద్యాన్ని అమ్ముతూ, మేము మీకు ఉన్నాం.. మందు మాత్రం మా వద్ద కొనాలి అంటూ ఒప్పందం ప్రకారం.. వైన్ షాపుల అండదండలతో బెల్ట్ షాపు లల నిర్వాహకులు కొనసాగుతున్నట్లు చెప్పుకొచ్చారు. బెల్ట్ షాపులకు మద్యాన్ని వైన్ షాపుల యజమానులు సరఫరా చేస్తున్నారు. వైన్ షాప్ నిర్వాహకులు ఒక క్వార్టర్ పై 10, ఆఫ్ పై 30, ఫుల్ బాటిల్ పై 60 రూపాయలకు బెల్ట్ షాప్ నిర్వాహకు లకు అమ్ముతున్నారు. పల్లెల్లో బెల్ట్ షాప్ నిర్వాహకులు క్వార్టర్ పై రూ.30 హాఫ్ పై రూ. 60, ఫుల్ బాటిల్ పై 120 బీర్ పై 50 రూపాయలను మద్యం ప్రియుల వద్ద అదనంగా దోచుకుంటున్నారు. మండలంలో అధికారిక వైన్ షాపులకు నిత్యం వచ్చే మద్యం ప్రియులకు ఎమ్మార్పీ ధరలకు అమ్మకాలు చేస్తున్నారని, అయితే ఇటీవల పండుగ సందర్భంగా వైన్ షాపుల్లో కూడా ఎమ్మార్పీ ధర కంటే ఎక్కువగా అమ్మినప్పటికీ ఎక్సైజ్ శాఖ అధికారులు తెలిపిన స్పందించకపోవడం పై అనుమానాలను వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు నిద్రమత్తులో నుండి వదిలి చట్టానికి వ్యతిరేకంగా కొనసాగుతున్న బెల్ట్ షాప్ నిర్వాహకులపై కేసులు నమోదు చేసి శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. పల్లెల్లో బెల్ట్ షాపు లేని గ్రామాలుగా చూడాలన్నదే స్థానిక ప్రజల ఆకాంక్ష.

## భక్తిశ్రద్ధలతో... ఘనంగా గార్మి జెండా పండుగ



- హాజరైన కాంగ్రెస్ నేత ఒడితల ప్రణవ్

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** ముస్లిం సోదరులతో పాటు లారీ డ్రైవర్లు, క్లీనర్స్, పెద్ద పెద్ద వాహనాలలో డ్రైవర్లుగా పనిచేసే వారు ప్రతియేట, జమ్మికుంట పట్టణంలో అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా గార్మి జెండా పండుగ ఘనంగా నిర్వహిస్తారు. అందులో భాగంగానే ఆదివారం జమ్మికుంట పట్టణంలోని కోరపల్లి రోడ్డులో గల లారీ డ్రైవర్స్, క్లీనర్స్ ఆధ్వర్యంలో గ్యార్మీ జెండా పండుగ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హుజురాబాద్ నియోజకవర్గ కాం గ్రెస్ పార్టీ ఇంచార్జి ఒడితల ప్రణవ్ హాజరైయ్యారు. జెండా ఎగురవేసిన అనంతరం డ్రైవర్లు, క్లీనర్లు వారికి ఉన్న సమస్యలను కాంగ్రెస్ నేత ప్రణవ్ ఎదుట విన్నవించారు. అందుకు స్పందించిన ఒడితల ప్రణవ్ మాట్లాడుతూ స్వయం కృషితో యజమానుల వద్ద డ్రైవర్లు, క్లీనర్లుగా పనిచేస్తున్న వారికి బ్యాంకు లోన్లతో వాహనాలు కొనుగోలు చేసి నడుపుతున్న వారికి, రాష్ట్రంలో కాం గ్రెస్ ప్రభుత్వం మీ అందరికి అండగా ఉంటుందని ప్రణవ్ వారికి భరోసా ఇచ్చారు. కార్మికుల సమస్యలు పరిష్కార దిశగా పనులు చేస్తామని, ఎవరు అధైర్యపడవద్దని నమ్ముకున్న వృత్తిని శక్తి వంచన లేకుండా శ్రమించాలని, అప్పుడే ఆర్థికంగా బలపడుతారని ప్రణవ్ బాబు వారిలో భరోసా కల్పించారు. హుజురాబాద్ నియోజకవర్గంలోని డ్రైవర్లకు, క్లీనర్ల సమస్యలను పరిష్కరిస్తామని వారికి ప్రణవ్ హామీ ఇచ్చారు. గార్మి పండుగను పురస్కరించుకుని, ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు (దువా) నిర్వహించారు ప్రతి ఒక్కరు మహ్మద్ ప్రవక్త సూచించిన మార్గంలో నడుచుకోవాలని, ఇతరుల పట్ల ప్రేమ, అనురాగాలు కల్గి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ పొనగంటి మల్లయ్య, దేశిని కోటి, బొంగోని వీరన్న, సుంకరి రమేష్, పుల్లూరి సదానందం, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎర్రం సతీష్‌రెడ్డి, మార్కెట్ పాలకవర్గ సభ్యులు, లారీ సంఘం అసోసియేషన్ సభ్యులు అదిక సంఖ్యలో పాల్గొనగా, ఈ సందర్భంగా ప్రణవ్‌బాబును ఘనంగా సన్మానించారు.

## నేడు ప్రజావాణి కార్యక్రమం నిర్వహణ



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం ప్రతి సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని నేటి నుంచి యథావిధిగా నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ సత్య ప్రసాద్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.కలెక్టరేట్ వచ్చి ఫిర్యాదులు సమర్పించాలనుకొనే ఫిర్యాదుదారులు ప్రజావాణి కార్యక్రమంలో ఫిర్యాదులు సమర్పించవచ్చని కలెక్టర్ అట్టి ప్రకటనలో వెల్లడించారు.

# గ్రూప్-3 పరీక్ష కేంద్రంను పరిశీలించిన జిల్లా కలెక్టర్

జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లాలో జరుగుతున్న గ్రూప్-3 పరీక్ష సెంటర్లను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఆదివారం రోజున పట్టణంలోని ఎస్ఎస్‌వి డిగ్రీ కళాశాల, ఎస్‌కెఎన్ఆర్ డిగ్రీ కళాశాల, నలం కాలేజీలో జరుగుతున్న గ్రూప్ 3 పరీక్షల కేంద్రాలను తనిఖీ చేశారు. అనంతరం జిల్లాలో ప్రశాంత వాతావరణంలో గ్రూప్ 3 పరీక్షలు జరుగుతున్నట్లు తెలిపారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా పకడ్బందీగా నిర్వహించేందుకు కావాల్సిన అన్ని చర్యలు తీసుకున్నామని తెలిపారు. వెంట ఎమ్మార్వో, రామ్‌మోహన్, సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# 'ఏనుగును పెంచుకుందాం' పిల్లల పుస్తకావిష్కరణ

- కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్



**సిరిసిల్ల బ్యూరో, నవంబర్ 17, ప్రభాతవార్త:** బాల సాహిత్యంలో అధిక రచనలు, ఆనేక ప్రక్రియల్లో రచించిన రచయిత్రి డాక్టర్ కందేపి రాణీప్రసాద్ రచించిన "ఏనుగును పెంచుకుందాం" పుస్తకాన్ని సిరిసిల్ల జిల్లా అడిషనల్ కలెక్టర్ బీమ్యా నాయక్ ఆవిష్కరించారు. ఆదివారం సిరిసిల్ల పట్టణంలోని ఆసుపత్రిలో ఉన్న బాల బాలికల మధ్య బాల సాహిత్యాన్ని ఆవిష్కరించడం మంచి పరిణామమని ఖీమ్యానాయక్ అభిప్రాయపడ్డారు. ఎక్కడైనా స్కూళ్ళలో పుస్తక ఆవిష్కరణలు జరగడం చూశామని కానీ పిల్లల ఆసుపత్రిలో పిల్లల పుస్తకం విడుదల చేయటం ఆనందంగా ఉందన్నారు. తెలుగు భాషకూ, తెలుగు సాహిత్యానికీ ఎక్కువ ప్రాచుర్యం కల్పిస్తున్నందుకు అందులో విద్యార్థులను భాగం చేస్తున్నందుకూ సృజన్ చిల్డ్రన్ హాస్పిటల్ సిఇఓ డాక్టర్ కందేపి ప్రసాదరావును ప్రశంశించారు. ప్రముఖ పిల్లల వైద్య నిపుణుడు, మాజీ ఐఎపి ప్రెసిడెంట్ డాక్టర్ కందేపి ప్రసాదరావు మాట్లాడుతూ మొదటి నుంచీ తెలుగు భాషా ప్రచారంలో తమ ఆసుపత్రి ముందుంటుందనీ, తమ ప్రిస్క్రిప్షన్ ప్యాడ్ మీద పాటలు, పొడుపు కథలు ఉంటాయనీ అన్నారు. పిల్లలు చిన్నతనంలో చేసిన అల్లరి పనులు పెద్దయ్యాక ఇంట్లో వాళ్ళు చెప్పుకుని నవ్వుకుంటారని ఇలాంటి అల్లరి పనులను పదిమందీ చూసి చదివి ఆనందపడుతారనీ తెలిపారు. పిల్లల అమాయకత్వం సునిశిత తత్వం, ఆలోచనా విధానం, ప్రశ్నించేతత్వం వంటివన్నీ పిల్లల మనస్తత్వానికి అద్దం పడతాయన్నారు. పిల్లలు పెరిగే సమయంలో మంచి విషయాలు నేర్పించాలని. కల్మషం, అసూయ, ద్వేషం, వంటి వాటిని పిల్లలకు దూరంగా ఉంచితే మంచి వాతావరణం నెలకొంటుందన్నారు. ఈ పుస్తకం లో రాణీప్రసాద్ తో పాటు ఆమె తల్లి కీశే అంగలకుదిటి గోవిందమ్మ రాసిన అల్లరి కథనాలు సైతం ఉన్నాయని తెలిపారు. శ్రీకృష్ణుని అల్లరి పనులను పోతన భాగవతంలో అధ్భుతంగా చెప్పాడని పిల్లల అల్లరి కథనాలను రాసినవారు అతి తక్కువ మంది ఉన్నారని తెలిపారు. పిల్లల హాస్పిటల్ కు మేనేజింగ్ డైరెక్టర్ గా ఉండి ప్రతిరోజూ పిల్లలతో మమేకం కావడం వల్ల పిల్లల కోసం ఆమె అత్యధిక రచనలు చేశారని తెలిపారు. తమ ఆసుపత్రితో రోగులకు శారీరక వైద్యంలో పాటు మానసిక వికాసం, పరిణతి కలిగిస్తూ విద్యార్థులను, తల్లులను చైతన్య వంతం చేయటంలో ఆగ్రశ్రేణిలో ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోనేటాలజిస్ట్ డాక్టర్ స్వాప్నిక్, డాక్టర్ రవి కుమార్, హాస్పిటల్ మేనేజర్ సృజన్ పాల్గొన్నారు.

## జిల్లాలో 72.62 శాతం సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పూర్తి

రాజన్న జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్

**సిరిసిల్ల బ్యూరో,నవంబర్ 17, ప్రభాతవార్త :** రాజన్న సిరిసిల్ల జిల్లాలో 72. 62 శాతం ఇంటింటి కుటుంబ సమగ్ర సర్వే పూర్తయిందని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. రాజన్న సిరిసిల్ల జిల్లా వ్యాప్తంగా 1531 ఎన్యుమరేషన్ బ్లాక్ ల పరిధిలో 1,92,432 ఇండ్లు సర్వే చేయాల్సి ఉండగా నవంబర్ 17 నాటికి మొత్తం 1,39,743 ఇండ్ల సర్వే పూర్తి చేశామని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో 1154 ఎన్యుమరేషన్ బ్లాక్ ల పరిధిలో 1,44,972 ఇండ్లకు గాను ఇప్పటి వరకు 1,02,521 ఇండ్లు, పట్టణ ప్రాంతాలలో 377 ఎన్యుమరేషన్ బ్లాక్ ల పరిధిలో 47,460 ఇండ్లకు 37,222 ఇండ్ల సర్వే పూర్తి చేశామని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో గ్రామీణ ప్రాంతాల్లో 70.72 శాతం, పట్టణ ప్రాంతాల్లో 78.43 శాతం, జిల్లా వ్యాప్తంగా 72.62 శాతం సర్వే పూర్తయిందని, మిగిలిన ఇండ్లలో సైతం ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా సర్వే పూర్తిచేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## గ్రూప్ 3 పరీక్ష మొదటి రోజు ప్రశాంతం



**సిరిసిల్ల టౌన్ ప్రభాత వార్త:** రాజన్న సిరిసిల్ల జిల్లాలో గ్రూప్ 3 పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. జిల్లాలో 25 పరీక్ష కేంద్రాల్లో ఆదివారం గ్రూప్ 3 పరీక్షను ఉదయం, మధ్యాహ్నం వేళల్లో నిర్వహించారు.గ్రూప్ 3 పరీక్షలకు ఉదయం పరీక్షకు 3808 అభ్యర్థుల హాజరయ్యా రు , 3254 గైహాజరయ్యారు తెలిపారు.మధ్యాహ్నం పరీక్షకు 3794 హాజరు3268 గైర్హాజరు తెలిపారు. గ్రూప్ 3 పరీక్షలు ప్రశాంతంగా జిల్లాలో నిర్వహించుకోవడం జరిగిందన్నారు. ఉదయం పరీక్ష కేంద్రాలను జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తనిఖీ చేశారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించడం జరిగింది అన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద పోలీస్ భాను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

# కరీంనగర్ మానేరు రివర్ ఫ్రంట్‌కు వెలిచాల జగపతిరావు పేరు పెట్టాలి

**కరీంనగర్ టౌన్, ప్రభాత వార్త:** సుదీర్ఘ కాలం పాటు ఎమ్మెల్సీగా ఎమ్మెల్యేగా మార్క్ ఫెడ్ చైర్మన్ గా పని చేసి ప్రజలకు అత్యుత్తమ సేవలు అందించిన, కరీంనగర్ అభివృద్ధికి అహర్నిశలు కృషిచేసిన ప్రముఖ తెలంగాణ ఉద్యమకారులు కాంగ్రెస్ సీనియర్ నేత దివంగత నాయకుడు వెలిచాల జగపతిరావు పేరును కరీంనగర్ లోని మానేరు రివర్ ఫ్రంట్ కు పెట్టాలని మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్, నగర మేయర్ సునీల్ రావు తో పాటు పలువురు ముఖ్య నేతలకు వెలిచాల సాధన సమితి కన్వీనర్ సరిల్ల రతన్ రాజు, కో కన్వీనర్ గండి రాజేశ్వర్, అడ్వైజర్లు దర్శనాల నారాయణ, ఎండి ఖషిద్, పులి నరసింహారావు డైరెక్టర్ చిందం శ్రీనివాస్ వినతి పత్రాలు అందజేశారు. తిమ్మాపూర్ లో ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణకు, కరీంనగర్లో గంగుల కమలాకర్, మేయర్ సునీల్ రావుకు వినతి పత్రాలు అందజేశారు. జగపతిరావు అందించిన సేవలకు గానూ మానేరు రివర్ ఫ్రంట్ కు ఆయన పేరు పెట్టేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే కరీంనగర్ నగర పరిధిలో జగపతిరావు విగ్రహం ఏర్పాటు చేసేందుకు 20 గుంటల స్థలాన్ని కేటాయించాలని కోరారు. జగపతిరావు రెండుసార్లు ఎమ్మెల్యేగా, ఒకసారి ఎమ్మెల్సీగా పనిచేశారని, పేదల సంక్షేమం కోసం నిరంతరం పరితపించారని తెలిపారు... కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా పరిధిలో విగ్రహం ఏర్పాటు చేసేందుకు 20 గుంటల స్థలం కేటాయించాలని విజ్ఞప్తి చేశారు.



కరీంనగర్ నియోజకవర్గంలో జగపతిరావు అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రతిష్టాత్మకంగా చేపట్టారని వివరించారు. మార్క్ ఫెడ్ చైర్మన్ గా రైతుల సంక్షేమానికి ప్రత్యేక కృషి చేశారని, వారి అభ్యున్నతికి అనేక విప్లవాత్మక కార్యక్రమాలను రూపొందించి అమలు చేసిన ఘనత జగపతి రావుకే దక్కుతుందన్నారు...జగపతిరావు కాంగ్రెస్ పార్టీ చాలా సీనియర్ నేత, డైనమిక్ లీడర్ అని తెలిపారు. అనేక బృహత్తరమైన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అమలు చేశారని, కరీంనగర్ ప్రజలు ఆయనను ప్రజాబంధు అని పేరు గడించారని గుర్తు చేశారు.

# ప్రశాంతంగా గ్రూప్ 3 పరీక్షలు



**- ఉదయం 4557, మధ్యాహ్నం 4440 మంది హాజరు**
**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష - పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** గ్రూప్ 3 పరీక్షలు జిల్లాలో ప్రశాంతంగా జరుగుతున్నాయని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. ఆదివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లి శాంతినగర్‌లోని ట్రినిటి డిగ్రీ కళాశాల, రామగిరిలోని జెఎన్‌టియు ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్ష



కేంద్రాలలో జరుగుతున్న గ్రూప్ 3 పరీక్షలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ పరీక్ష కేంద్రాలలో అభ్యర్థులకు కల్పించిన వసతులు, బయో మెట్రిక్ విధానం, అభ్యర్థుల చెకింగ్ ప్రక్రియ, లైటింగ్ వంటి ప్రక్రియ సజావుగా జరుగుతుందో లేదో పరిశీలించి, జిల్లాలో గ్రూప్ 3 పరీక్షలు ప్రశాంతంగా జరుగుతున్నాయని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో 8వేల 947 మంది అభ్యర్థులకు 18 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయగా, ఆదివారం ఉదయం జరిగిన మొదటి పేపర్ పరీక్షకు 4557 మంది అభ్యర్థులు హాజరు కాగా, 4390 మంది అభ్యర్థులు గైర్హాజరయ్యారని, మధ్యాహ్నం జరిగిన పరీక్షకు 4440 మంది అభ్యర్థులు హాజరు కాగా, 4507 మంది అభ్యర్థులు గైర్హాజరయ్యారని తెలిపారు. కలెక్టర్ వెంట పలువురు అధికారులున్నారు.

# రామగుండంలో పోలీసు పాలన నడుస్తోంది

**- కక్షపూరిత రాజకీయాలు చేస్తున్న ఎమ్మెల్యే**
**- బిఆర్ఎస్ నాయకులపై పోలీసులతో అక్రమ కేసులు**
**- రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్**

**గోదావరిఖని, ప్రభాతవార్త:** రామగుండంలో ప్రజా పాలన కాదు... పోలీసు పాలన నడుస్తోందని రామగుండం మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ అన్నారు. ఆదివారం గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ రామగుండంలో నియంతలా వ్యవహరిస్తూ పోలీసు పాలనను కొనసాగిస్తున్నారని విమర్శించారు. ప్రజలకు జరుగుతున్న అన్యాయాలను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లాలని ప్రతిపక్ష పార్టీగా నిరసన కార్యక్రమం చేపట్టకుండా పోలీసులతో ఎక్కడికక్కడ అడ్డుకుంటూ దాడులు చేయిస్తూ తమపై కేసులు పెట్టిస్తున్నారని అన్నారు. ప్రజా సమస్యలపై మున్సిపల్ కార్యాలయంలో నిరసన తెలిపే హక్కును కూడా కాలరాస్తూ ఎమ్మెల్యే ప్రోద్బలంతో మహిళా కార్పొరేటర్లపై కేసులు పెట్టించడమే కాకుండా పోలీసు స్టేషన్‌కు వెళ్లి మహిళా కార్పొరేటర్లను, దళిత మహిళలను సిఐ దుర్భాషలాడటం దుర్మార్గమని అన్నారు. ట్రస్ట్‌కు సంబంధించిన భూమిలో ఆలయాన్ని నిర్మాణం చేయాలని పూనుకుంటే ఎమ్మెల్యే తనకు సంబంధించిన వ్యక్తితో తమపై, తన తండ్రిపై, అక్కడ ఉన్న వారిపై పెట్రోల్ పోసి హత్య చేయాలని చూశారని, అయినా పోలీసులు అతనిపై హత్యాయత్నం కేసు పెట్టకుండా కాపాడుతున్నారని ఆరోపించారు. ఈ విషయంపై పోలీసు పై అధికారులు చర్యలు తీసుకోకపోతే ఐజి వరకు వెళ్తామని, అప్పటికీ న్యాయం జరగకపోతే ప్రజా క్షేత్రంలో పోరాటాలకు సిద్ధమవుతామని హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో డిప్యూటీ మేయర్ నడిపల్లి అభిషేక్ రావు, అంతర్గాం మాజీ జడ్పిటిసి ఆముల నారాయణ, కార్పొరేటర్లు కల్వచర్ల కృష్ణవేణి, కవితా సరోజిని, రమ్య యాదవ్, ముద్దసాని సంధ్యారెడ్డి, గుర్రం పద్మ, అచ్చ వేణు, మారుతి, జాహీద్ పాషా, నూతి తిరుపతి, పిల్లి రమేష్, తోకల రమేష్, నీరటి శ్రీనివాస్, కిరణ్ జీ తదితరులున్నారు.



# అడిషనల్ కలెక్టర్‌ను కలిసిన జిఎం

**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:** పెద్దపల్లి అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) డి.వేణును సింగరేణి ఆర్జీ 2 నూతన జిఎంగా బాధ్యతలు స్వీకరించిన బి.వెంకటయ్య ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్‌కు శాలువా కప్పి, పూలమొక్క అందజేసి సన్మానించి పరిచయం చేసుకున్నారు. అనంతరం ఆర్జీ 2 ఏరియా భూసేకరణ, ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ తదితర విషయాలపై మాట్లాడారు. వారి వెంట ఎస్‌ఓటూజిఎం ఎం.రాముడు, సీనియర్ ఎస్టేట్స్ అధికారి జె.సునీత ఉన్నారు.






# 19న దివ్యాంగులకు ఆటల పోటీలు

**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:** మహిళలు, పిల్లలు, వికలాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఈనెల 19న మంగళవారం దివ్యాంగులకు ఆటల పోటీలు నిర్వహించనున్నట్లు జిల్లా సంక్షేమ అధికారి ఎం.సరస్వతి తెలిపారు. వచ్చే నెల 3న దివ్యాంగుల దినోత్సవం పురస్కరించుకొని ఈ ఆటల పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. పోటీల్లో పాల్గొనాలనుకునే దివ్యాంగులు సదరం సర్టిఫికెట్, ఆధార్ కార్డు జిరాక్స్ కాపీ తో 19వ తేదీ ఉదయం 9 గంటలకు కరీంనగర్ లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్టేడియానికి హాజరుకావాలని సూచించారు. అక్కడే పేరు నమోదు చేసుకొని పోటీల్లో పాల్గొనవచ్చని తెలిపారు. 10 నుండి 17 సంవత్సరాల వారికి జూనియర్ విభాగంలో, 18 నుండి 54 సంవత్సరాల వారికి సీనియర్ విభాగంలో పోటీలు ఉంటాయని అన్నారు. చెస్, క్యారం, షాట్ పుట్, రన్నింగ్ పోటీలు నిర్వహిస్తామని తెలిపారు. జిల్లాస్థాయి విజేతలకు రాష్ట్రస్థాయి పోటీల్లో అవకాశం ఉంటుందని తెలిపారు. దివ్యాంగులు, దివ్యాంగ ఉద్యోగులు పెద్ద ఎత్తున ఈ పోటీలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# నామకరణ మహోత్సవం వేడుకల్లో జివిఆర్



**మానకొండూర్, ప్రభాతవార్త:** మండలం శ్రీనివాస్ నగర్ గ్రామ మాజీ సర్పంచ్, బీఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ఎరుకల శ్రీనివాస్ గౌడ్ మనుమడి నామకరణ మహోత్సవం కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ సుడా చైర్మన్ జి వి రామకృష్ణారావు పాల్గొని చిరంజీవి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తాళ్లపల్లి శేఖర్ గౌడ్, మాజీ సర్పంచ్ ఎరుకల భాగ్య, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నెల్లి శంకర్ ముదిరాజ్,నాయకులు పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య యూత్ క్లబ్ సభ్యుల ఆర్థిక సహాయం

**రూ. 20 వేల నగదు, 50 కిలోల బియ్యం పంపిణీ**

**మానకొండూర్, ప్రభాతవార్త :** మానకొండూరు గ్రామానికి చెందిన నెల్లి రమేష్ అనే వ్యక్తి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఆదివారం శ్రీ చైతన్య యూత్ క్లబ్ ఆధ్వర్యంలో మృతుడి కుటుంబాని పరామర్శించి సానుభూతి తెలిపారు, అండగా మేమున్నామంటూ యూత్ సభ్యులు భరోసా కల్పించారు. అనంతరం మృతుడి రమేష్ కుటుంబానికి రూ. 20వేల నగదు, 50 కిలోల బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ ఉపసర్పంచ్ నెల్లి మురళి, రవీందర్, అనిల్, సతీష్, రాకేష్, జెట్టి శ్రీనివాస్, మొగిలిపాక శ్రీకాంత్, అవినాష్, పిల్లి శ్రావణ్, జంగపల్లి రాజు, యూత్ సభ్యులు పాల్గొన్నారు.



## బిరుకూరి ప్రదీప్ ను అభినందించిన ప్రధాని నరేంద్ర మోది

ఆలేరు నవంబర్ 17 ప్రభాతవార్త

కిలిమంజారో శిఖరాన్ని అధిరోహించిన, ఆలేరు పట్టణానికి చెందిన బిరుకూరి ప్రదీప్ , మూడు దేశాల పర్యటనలో భాగంగా నైజీరియా రాజధాని, అంబుజా చేరుకున్న ప్రధానమంత్రి నరేంద్ర మోది ని , ఆదివారం మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. భారత కమ్యూనిటీ ప్రజలతో కలిసి త్రివర్ణ పతాకలు చేత భూని డప్పు వాయిద్యాలతో, బాలికా సాంస్కృతిక నృత్యాలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రదీప్ ని అభినందించారు.



కిలి మంజారో ఫోటో పై ప్రధాని ఆటోగ్రాఫ్ చేశారు. వృత్తిరీత్యా ప్రదీప్ నైజీరియాలో పనిచేస్తున్నాడు

## కాంగ్రెస్ సేవాదళ్ మండల అధ్యక్షుడుగా సైదాపురం సురేష్

ఆలేరు నవంబర్ 17 ప్రభాతవార్త ఆలేరు మండలం శర్బనపురం గ్రామానికి చెందిన సైదపురం సురేష్ ను కాంగ్రెస్ సేవాదళ్ మండల అధ్యక్షునిగా నియమిస్తూ, , ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య నియామక పత్రాన్ని ఎమ్మెల్యే నివాసం లో అందజేశారు. ఈ సందర్భంగా సైదాపురం సురేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషిచేస్తానని, తనపై నమ్మకంతో సేవాదళ్ మండలాధ్య క్షుడుగా నియమించిన ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య, రాష్ట్ర కార్యదర్శి పిట్టల బాలరాజ్, సుబ్బూరి శ్రీనివాస్ లకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి పిట్టల బాలరాజ్, జాయింట్ సెక్రటరీ సుబ్బూరి శ్రీనివాస్ మరియు కాంగ్రెస్ నాయకులు జల్తారు రాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



## ముదిరాజు సంఘం జిల్లా ఉపాధ్యక్షులుగా బత్యం బాలరాజు

రాజపేట, నవంబర్ 17 ప్రభాతవార్త



యాదాద్రి భువనగిరి జిల్లా ముదిరాజ్ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడిగా రఘునాథపురం మాజీ ఉపసర్పంచ్ బత్యం బాలరాజు నియమి తులైనట్లు రాజాపేట మండల ముది రాజ్ సంఘం అధ్యక్షునిగా పులి చంద్రమోళి తెలిపారు. ఆదివారం ఆయన వివరాలు చెబుతూ జిల్లా ఉపాధ్యక్షుడిగా, మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షునిగా ఎన్నుకున్న జిల్లా ముదిరాజ్ సంఘం అధ్యక్షులు కొలుపుల హరినాథ్ కు ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్తులో జిల్లాలోని ముదిరాజ్ సోదరుల అభ్యున్నతికి పాటుపడతామని అంకితభావంతో పనిచేస్తామని తెలిపారు. ఎన్నికకు సహకరించిన పెద్దలందరికీ కుల బంధువులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## ఆర్థిక సాయం చేసిన బీర్ల ఫౌండేషన్ చైర్మన్ బీర్ల అనిత రాజాపేట,

నవంబర్ 17 ప్రభాతవార్త

రాజాపేట మండలం రఘు నాథపురం గ్రామానికి చెందిన శాగ మమత వివాహానికి ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సతీమణి బీర్ల ఫౌండేషన్ చైర్మన్ బీర్ల అనిత ఆర్థిక సాయం చేశారు. ఈ సందర్భంగా పలువురు కృతజ్ఞతలు చెప్పారు.



## ఎస్ ఎఫ్ ఎస్ కన్వీనర్ గా ఉప్పు సాయికిరణ్ నియామకం

తుర్కపల్లి ,నవంబర్ 16 ప్రభాతవార్త



నల్లగొండ విభాగ్ ఎస్ ఎఫ్ ఎస్ కన్వీనర్ గా తుర్కపల్లి మండలానికి చెందిన ఉప్పు సాయికిరణ్ నియమించారు. జిల్లా ప్రముఖ నాగేష్ నియామక పత్రాన్ని అందజేశారు. అఖిల భారతీయ విద్యార్థి పరిషత్తు నల్గొండ విభాగ్ అభ్యాస వర్గ సమావేశాన్ని ఈనెల 15,16వ తేదీల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఉమ్మడి నల్లగొండ జిల్లాకు సంబంధించిన కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉప్పు సాయికిరణ్ మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి నన్ను నల్లగొండ విభాగం ఎస్ఎఫ్ఎస్ కన్వీనర్ గా ఎన్నిక చేసిన విద్యార్థి పరిషత్ పెద్దలందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు అన్నారు

## రాష్ట్ర చేనేత సంఘం ఉపాధ్యక్షులుగా కటకం వెంకటేష్

రాజాపేట, నవంబర్ 17 ప్రభాతవార్త



రాజాపేట మండలం రఘునాథపురం గ్రామానికి చెందిన కటకం వెంకటేష్ తెలంగాణ రాష్ట్ర చేనేత విభాగం ఉపాధ్యక్షులుగా నియమితులయ్యారు. ఆదివారం గజ్వేల్ లో నిర్వహించిన మొదటి సమావేశంలో నియామక పత్రాన్ని రాష్ట్ర అధ్యక్షులు వల్లకాటి రాజకుమార్ అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా సంతోషం వ్యక్తం చేస్తూ చేనేత పరిశ్రమ అభివృద్ధికి ధనవంతు కృషి చేస్తానని, హక్కుల కోసం పాటుపడతానని తన ఎంపికకు సహకరించిన వారికి ప్రత్యేక కృతజ్ఞతలు చెప్పారు.

## టియుటిఎఫ్ రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ గా జిల్లా వాసి...ఏకగ్రీవంగా ఎన్నికైన ఊటుకూరి జానకి రాములు.

....సూర్యాపేటనవంబర్ 17 ప్రభాతవార్త :



తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షునిగా సూర్యాపేట ఊటుకూరి జానకి రాములు ఏకగ్రీవంగా ఎన్నికయ్యా రు.ఇటీవలే అదిలాబాద్ జిల్లాలో జరిగిన సంఘ మహా సభలలో ఈ ఎన్నిక జరిగి నట్లు జానకి రాములు ఆదివారం స్థానికంగా తెలిపారు ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అనేక ఉపాధ్యాయ సంఘాలు ఉన్నప్పటికీ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కారం చూపడం లోనూ,ఉద్యమాలు చేపట్ట డంల లోనూ టియుటిఎఫ్ సంఘం ముందుంటుందని వెల్లడించారు.తనపై ఉన్న నమ్మకంతో నాకు ఇంతటి బాధ్యతను అప్పగించినందుకు తన భాధ్యత మరింత పెరిగిందని,అంతే రీతిలో సంఘ అభివృద్ధితో పాటు ఉపాధ్యాయుల సమస్యలపై పరిష్కారం చూపేందుకు తన వంతు కృషి చేస్తానని స్పష్టం చేశారుఈ సందర్భంగా జానకి రాములుకు పలువురు సంఘ నాయకులు ఉపాధ్యాయులు, బంధు మిత్రులు శుభాకాంక్షలు చెప్పారు.కాగా జానకి రాములు ప్రస్తుతం సూర్యాపేట జిల్లాలోని మఠంపల్లి మండలం వరదాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్(ఇంగ్లీష్) ఉపాధ్యాయునిగా పని చేస్తున్నారు.

## వైభవంగా అయ్యప్ప మహా పడిపూజ మహోత్సవం

బీబీనగర్ నవంబర్ 17 ప్రభాతవార్త :

మండల పరిధిలోని గూడూరు గ్రామ శివారులో గల బిర్లా ఓపెన్ మైండ్స్ ఇంటర్నేషనల్ స్కూల్ ఆవరణలో మోనిక ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ తూడి సుఖేందర్ రెడ్డి ఆధ్వర్యంలో అయ్యప్ప మహా పడిపూజ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు.

## అధిక బిల్లుల చెల్లింపు పై ఫీల్డ్, టెక్నికల్ అసిస్టెంట్లకు షోకాజు నోటీసులు

రాజాపేట, నవంబర్ 17 ప్రభాతవార్త

రాజపేట మండలంలోని మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం మెటీరియల్ అధిక బిల్లుల చెల్లింపులో సంబంధిత ఫీల్డ్ అసిస్టెంట్లు టెక్నికల్ అసిస్టెంట్లకు షోకాజు నోటీసులు జారీ చేస్తున్నట్లు అధికారులు చెప్పారు. సరైన పత్రాలు సమర్పించకపోతే రికవరీ చేయాలని చర్యలు తీసుకోవాలని అధికారులు ఆదేశించారు. అదేవిధంగా మస్టర్లో కూలీలకు డబ్బుల చెల్లింపు విషయంలో 24, 161 రూపాయలు తేడా వచ్చినట్లు తెలిపారు. వాటిని కూడా రికవరీ చేయాలన్నారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా రాజాపేట మండలంలో గత సంవత్సరం ఏప్రిల్ 1వ తేదీ నుండి ఈ సంవత్సరం మార్చి 31వ తేదీ వరకు జరిగిన పనుల పై అన్ని గ్రామాలలో సామాజిక తనిఖీ నిర్వహించి, తుది నివేదిక 16 తేదీ రోజున ప్రజా వేదిక నిర్వహించి వివరాలు వెల్లడించారు. ఇందులో 23 గ్రామాల్లో 3 కోట్ల 24 లక్షల రూపాయలకు పనులు చేయటం జరిగిందన్నారు . ఇట్టి కార్యక్రమానికి జడ్పీసీఈఓ శోభారాణి , అడిషనల్ డి. ఆర్. డి. ఓ సురేష్ , ఏపివో మందడి ఉపేందర్ రెడ్డి, అంబుడ్స్ మెన్ వీరమళ్ళు, ఎస్. టి. ఎం.దత్తు , ఎస్. ఆర్. పి రమేష్ , ఎంపిడిఓ నాగవేని గ, ఎంపీవో ఆవుల కిషన్, ఉపాధి సిబ్బంది హాజరయ్యారు .

## బెస్ట్ టీచర్ ఇన్స్పిరేషన్ అవార్డు అందుకున్న పెంటపర్తి

రాజాపేట, నవంబర్ 17 ప్రభాతవార్త




రాజాపేట మండలం కుర్రారం గ్రామానికి చెందిన రఘునాథపురం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు పెంటపర్తి మాధవరెడ్డి బెస్ట్ టీచర్ ఇన్స్పిరేషన్ అవార్డు ఆదివారం అందుకున్నారు. శారద ఎడ్యుకేషన్ సొసైటీ వారు హైదరాబాదులోని భాస్కర ఆడిటోరియంలో ఈ అవార్డును ప్రొఫెసర్ ఉమేష్ కుమార్ చేతుల మీదుగా అందజేసి సత్కరించి అభినందించారు.

## కళాకారుడు కొట్టే శ్రీధర్ కు ఘన నివాళులు

..ఆలేరు నవంబర్ 17 ప్రభాతవార్త



ఆలేరు మండల కేంద్రం తూర్పు గూడెం గ్రామానికి చెందిన కళాకారుడు కొట్టే శ్రీధర్ ప్రథమ వర్ధంతి సందర్భంగా జన చైతన్య కళామండలి రాష్ట్ర కన్వీనర్, ఆలేరు అసెంబ్లీ కన్వీనర్ చిలిగే శ్రీనివాస్ , బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు పూజారి కుమారస్వామి ఆదివారం తూర్పు గూడెం గ్రామంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బొమ్మలరామారం మండలంలో గత సంవత్సరం ఎన్నికల ప్రచారంలో భాగంగా జన చైతన్య కలమండలి ఆధ్వర్యంలో ప్రదర్శన చేస్తునంగా ప్రోగ్రాంలోనే కుప్పకూలిపోయిన కొట్టే శ్రీధర్ బ్రెయిన్ స్ట్రోక్ తో మృతి చెందడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ఉద్యమంలో కూడా డప్పు కళాకారునిగా శ్రీధర్ ఎన్నో కార్యక్రమాలు చేశాడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు అమరేందర్ కళాకారులు నిఖిల్ మధు నాగార్జున,కుమార్, కర్ణాకర్ రాము పాల్గొన్నారు.

# రైతుల కళ్ళలో ఆనందం నింపడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

**-పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు**

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:



రైతుల కళ్ళల్లో ఆనందం నింపడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్య మనీ పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు అన్నారు ఆదివారం మండలం, లోని మంగపేట, కూనరం గ్రామాల్లో సింగిల్ విండో, ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎక్కడ కూడా వడ్ల గింజ కూడా కటింగ్ లేకుండా చేసామన్నారు కొనుగోలు కేంద్రాల ద్వారా మద్దతు రైతులకు మద్దతు ధర కల్పిస్తున్నామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు సన్న వడ్లు సాగు చేసుకున్న రైతులకు క్వింటాలుకు 500 బోనస్ చెల్లిస్తామని హామీ ఇచ్చిన ప్రకారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వానకాల పంటకు రైతులకు ఇచ్చిన మాట ప్రకారం క్వింటాలకు 500 బోనస్ రైతుల అకౌంట్ లో డబ్బులు జమ చేయబడిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన మాట నిలబెట్టుకుందన్నారు. రైతుల ఖాతాలో బోనస్ పడుతున్న కూడా ప్రతిపక్ష నాయకులు తప్పుడు ఆరోపణలు చేస్తూ పబ్బం గడుపుతున్నారన్నారు. రైతుల ఖాతాలో బోనస్ పడడం ప్రారంభమైందని రైతులెవరు అదేర్య పడవద్దని సన్నవడ్లు సాగు చేసుకున్న ప్రతి ఒక్కరికి బోనస్ అందుతుం దన్నారు. దళారుల చేతిలో మోసపోవద్దని కాంగ్రెస్ ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి మద్దతు ధర కల్పిస్తుంది అన్నారు. కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. నిబంధనలు మేరకు ధాన్యంలో తేమ శాతం ఉండేలా రైతులు ధాన్యాన్ని ఆరబోయాలని సూచించారు. తడిసిన, మొలకెత్తిన ధాన్యం ఉంటే వేరువేరుగా ఉంచాలని మిలర్లతో మాట్లాడి సపరేటుగా మద్దతు ధరకు కొనుగోలు చేయించే భాధ్యత నాదేనని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు ఈ కార్యక్రమాల్లో మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్, గా జన వేణసదయ ,సింగిల్ విండో చైర్మన్ గజవెల్లి పురుషోత్తం నాయకులు డొంకెన మొగిలి, ఎండి ఖలీల్, సాధనవేన కొమరయ్య, వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ రాజమల్లు,డైరెక్టర్లు మరియు కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు మరియు అధికారులు, రైతులు మహిళలు తదితరులు పాల్గొన్నారు..

# మహారాష్ట్రలో సోమారపు లావణ్య ఎన్నికల ప్రచారం

పెద్దపల్లి ప్రభాతవార్త:

మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలలో భాగంగా తెలంగాణ రాష్ట్ర మహిళా మోర్చా నాయకురాలు సోమారపు లావణ్య ఆధ్వర్యంలో ఆరుగురు రాష్ట్ర మహిళ నాయకులతో కలిసి రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు ముంబై లోని చార్కోప్ అసెంబ్లీ లో నరేంద్ర మోడీ నాయకత్వంలో ప్రవాసిగా ఐదు రోజులు ఇన్చార్జ్ గా పనిచేస్తూ చాలా చురుగ్గా మహిళాలను కలుస్తూ బిజెపి ఎన్నికల ప్రచారంలో పాల్గొని బీజేపీ పార్టీ అభ్యర్థికి ఓటు వేయాలని ఇంటింటికి తిరుగుతూ ఓట్లను అభ్యర్థించారు. బిజెపి అభ్యర్థి విజయానికి కృషి చేస్తున్నారు. 11 ఏళ్లుగా పేద మధ్యతరగతి కుటుంబాలకు మోడీ అందిస్తున్న సంక్షేమ పథకాలను ,ప్రపంచ స్థాయిలో భారతదేశాన్ని అగ్రగామిగా నిలప డానికి ప్రపంచ దేశాలతో మోడీ వ్యవహరిస్తున్న తీరును ,మహారాష్ట్ర లో మోడీ చేసిన అభి వృద్ధిని వివరిస్తూ చురుకుగా ప్రచారంలో పాల్గొ న్నారు. చార్కోప్ అసెంబ్లీ ఎమ్మెల్యే అభ్యర్థి యోగేష్ సాగర్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించి అసెంబ్లీకి పంపించాలని ఆయన తర ఫున ఇంటింటి ప్రచారము, బూత్ కమిటీలు, శక్తి కేంద్రాలతో , స్ట్రీట్ కార్నర్ మీటింగ్లులో పాల్గొ న్నారు. మహారాష్ట్ర అసెంబ్లీ ప్రచారంలో మహి ళా మోర్చా రాష్ట్ర జనరల్ సెక్రటరీ సుధ, స్టేట్ మెంబర్స్ మాధవి, నీలిమ ,సంగీత తో పాటు పలువురు పాల్గొన్నారు



# ఈ నెలాఖరుకల్లా ఆర్ అండ్ ఆర్ ప్యాకేజ్ వచ్చేలా చేస్తా

**ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్**

పాలకుర్తి ప్రభాత వార్త:



ఈ నెలాఖరుకల్లా సర్వే నిర్వహించి అర్హులందరికీ ఎల్లంపల్లి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ వచ్చేలా చర్యలు తీసుకుంటానని రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ మక్కాన్సింగ్ అన్నారు. ఆదివారం మండలంలోని కుక్కల గూడూరు గ్రామంలో ఆయన సమ స్యల పరిష్కార వేదిక నిర్వహిం చారు. ఈ సందర్భంగా గ్రామస్తులను ఉద్దేశించి మాట్లాడుతూ నేను గతంలోనే ఎన్నికల ప్రచారానికి గు వచ్చినప్పుడు మన ప్రభుత్వం వస్తుందని చెప్పడం జరిగిందని అన్నారు. అన్న ప్రకారం మీ అందరి ఆశీర్వాదం వల్లమన ప్రభుత్వం వచ్చిందని ఇక అన్ని సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు. ఎన్నో ఏళ్ల నుంచి ఎదురుచూస్తున్న ఆర్ అండ్ ఆర్ ప్యాకేజ్ త్వరలోనే అందరికీ అందేలా సర్వే నిర్వహించడం జరుగుతుందని తానే దగ్గరుండి అందరికీ ప్యాకేజీ అందేలా చూస్తానని మక్కాన్సింగ్ అన్నారు. మన ప్రభుత్వం వచ్చిన తర్వాత ఎన్నికల సందర్భంగా ఇచ్చిన వాగ్దానాలన్నీ రేవంత్ రెడ్డి నాయకత్వంలో అమలవుతున్నాయని వివరించారు. త్వరలోనే విజయోత్సవ సంబరాలు ఏర్పాటు చేసుకుం దామని అపరిష్కృతంగా ఉన్న అన్ని సమస్యలను పరిష్కరించుకుందాం అని అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దంపతులు తమ సమస్యలు వివరించిన గ్రామస్తులను అక్కును చేర్చుకొని మేముఉన్నామంటూ ఓదార్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బయ్యపు మనోహర్ రెడ్డి ముక్కెర శ్రీనివాస్, గంగాధర్ రమేష్, పొన్నం సత్తయ్య శ్రీపతి శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

# గ్రూప్ త్రీ పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేసిన అదనపు కలెక్టర్

**-నలుగురు అభ్యర్థులు లేట్, అనుమతించని అధికారులు**

సుల్తానాబాద్ ప్రభాతవార్త :

గ్రూప్ త్రీ పరీక్ష కేంద్రాలు పట్టణంలోని శ్రీవాణి జూనియర్ కళాశాల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేయగా ఆదివారం పరీక్ష కేంద్రాలను పెద్దపెల్లి జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అరుణశ్రీ తనిఖీ చేశారు. శ్రీవాణి జూనియర్ కళాశాలలో 480 మంది అభ్యర్థులకు గాను 185 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కాగా 295 మంది అభ్యర్థులు హాజరు కాలేదు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 384 మంది అభ్యర్థులకు గాన్145 మంది హాజరు కాగా 239 మంది పరీక్షకు హాజరు కాలేదు. సిఐ సుబ్బారెడ్డి



ఎస్ఐ శ్రావణ ఆధ్వర్యంలో పోలీసులు సెంటర్ల వద్ద భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు . నలుగురు అభ్యర్థులు లేటుగా రావడంతో అధి కారులు వారిని అనుమతించలేదు. ప్రశాంతమైన వాతావరణం గ్రూప్ త్రీ పరీక్షలు సాగాయి.

# పెద్దపల్లి వార్త



పెద్దపల్లి, ఎలిగేడు, ధర్మారం, సుల్తానాబాద్, ఓదెల, కొత్తపల్లి, కొలనూర్, జూలపల్లి, కాల్వశ్రీరాంపూర్, గోదావరిఖని, అనంతారం, పాలకుర్తి, యైటింక్లైన్ కాలనీ

# సహకార సంఘాలతోనే రైతుల అభివృద్ధి

సుల్తానాబాద్ ప్రభాతవార్త:



ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలతోనే రైతులు అభివృద్ధి చెందుతారని సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్ అన్నారు . 71 వ అ ఖిల భారత సహకార వారోత్సవాలను పురస్కరించుకొని ఆదివారం కార్యాలయంలో రైతులతో కలిసి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ శ్రీనివాస్ మాట్లాడుతూ సహకార సంఘాలు అభివృద్ధి చెందితేనే ఇందులోని సభ్యులు అభివృద్ధి చెందుతారని, సహకార సంఘం సభ్యులకు ఉపయోగపడే ఎలాంటి వ్యాపారాలు అయినా చేయవచ్చుని అన్నారు. ఈ కార్యక్రమం లో అసిస్టెంట్ రిజిస్ట్రార్ వెంకటేశ్వర్లు , కోపరేటివ్ ఫ్యాకల్టీ వెంకటేశ్వర్లు , సంఘం పాలక వర్గ సభ్యులు పన్నాల రాములు, ఒదెలు, పోచమల్లమ్మ, గెల్లు పద్మ, సంఘ కార్యదర్శి బూరుగు సంతోష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ అప్పల తిరుమల, సంఘ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# ఆరోగ్య సమాజాభివృద్ధికి తోడ్పడాలి

**-ఆల్ఫోర్స్ల అధినేత నరేందర్ రెడ్డి**

సుల్తానాబాద్ ప్రభాత వార్త:



ఆరోగ్య సమాజాభివృద్ధికి ప్రతి ఒక్కరూ సమిష్టిగా ముందుకు పోవాలని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత కరీంనగర్ పట్టబదుల ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ నరేందర్ రెడ్డి అన్నారు ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం సుల్తానాబాద్ వాకర్స్ అసోసియేషన్ సభ్యులతో ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానసికంగా శారీరకంగా పటిష్టంగా ఉంటేనే ఆరోగ్య సమాజాన్ని నిర్మించవచ్చు నని అన్నారు. విద్యార్థి దశ నుంచే వ్యాయామం పట్ల ఆసక్తి పెంచుకోవాలని పటిష్టంగా ఎదిగే అవకాశం ఉంటుందన్నారు. రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనకు మద్దతు తెలిపి తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వాకర్స్ ను కోరారు తాను ఎన్నికైతే వాకర్స్ ఎదుర్కొంటున్న సమస్యల పట్ల ప్రత్యేక దృష్టి పెట్టి పరిష్కరిస్తానన్నారు. ప్రతి ఒక్కరిని పరిచయం చేసుకొని తనకు మద్దతు తెలపాలని ఆకాంక్షించారు. పట్టణంలోని నీరుకుల రోడ్డులోని అయ్యప్ప ఆలయ అభివృద్ధికి ఒక లక్ష రూపాయల విరాళాన్ని ప్రకటించారు. సాయిరి మహేందర్, కందుకూరి ప్రకాష్ , తానిపర్తి తిరుపతిరావు, మునీందర్, అమీరిశెట్టి తిరుపతి, తదితరులున్నారు

# మూసి సుందరీకరణ పేరుతో పేదల ఇళ్లను తొలగించడం సరికాదు

**- భారత సురక్ష సమితి రాష్ట్ర ఉపాధ్యాక్షులు ఎస్ఎస్ రాజు**

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

మూసినది సుందీకరణ పేరుతో ప్రభుత్వం పేదల ఇళ్లను తొలగించడం సరికాదని భారత సురక్ష సమితి నాయకులు అన్నారు. జగిత్యాలలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బిఎస్ఎస్ రాష్ట్ర ఉపాధ్యాక్షులు ఎస్ఎస్ రాజు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మూసి ప్రక్షాళన,సుందీకరణ పేరుతో నిరుపేదల ఇళ్లను కూలగొట్టి వాళ్లకు నిలువ నీడ లేకుండా చేసి రాక్షాసానందం పొందుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బిజెపి అద్యక్షుడు కిషన్రెడ్డి మూసి నది బాధితులకు న్యాయం జరగాలని కోరుతూ మూసినది వద్ద బస చేయడం భరోసా కల్పించడం శుభపరిణామం అన్నారు. పుప్పాల సత్యనారాయణ,వేముల పోచమల్లు,నరేందుల శ్రీనివాస్,ఎడమల వెంకట్రెడ్డి,బండారి మల్లికార్జున్,రాజేశ్వర్రావు,బషెట్టి దుబ్బరాజం,ప్రవీణ్రావు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరానికి స్పందన

## ప్రారంభించిన ఎమ్మెల్యే మెడిపల్లి సత్యం



**ప్రభాతవార్త చొప్పదండి** చొప్పదండి పట్టణంలోని హరికృష్ణ ఇప్పనపల్లి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల లో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి స్పందన లభించింది బిగ్ టీవీ రేణి ఆసుపత్రి యాజమున సౌజన్యంతో వైద్య శిబిరాన్ని నిర్వహించారు మేడిపల్లి సత్యం ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపట్టడం అర్షనీయమని అభినందించారు. అనంతరంచొప్పదండి లోని పలు వివాహ కార్యక్రమాల్లో పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి,పట్టణ అధ్యక్షులు నిజనాపురమ్ చందు, మున్సిపల్ చైర్మన్ గుర్రం నీరజ భూంరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మహేష్,దీదిది వర్కింగ్ ప్రెసిడెంట్ పద్మాకర్ రెడ్డి, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు పురం రాజేశం, జిల్లా అధికార ప్రతినిధి పెరుమండ్లగంగయ్యగౌడ్, కౌన్సిలర్ కొట్టే అశోక్, ముద్దం తిరుపతి,రాజేందర్ రెడ్డి , గుర్రం రమేష్, కడారి శంకర్, విద్యాసాగర్ రెడ్డి, కృష్ణహారి, కైలాసపతి, రాములు, గుంటి స్వరూప, మార్కెట్ డైరెక్టర్స్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# ప్రజా పోరాటాలతోటే సమస్యలు పరిష్కారం

## -సిపిఎం జిల్లా కార్యదర్శి సిహెచ్ రంగయ్య

*చెన్నారావుపేట, నవంబర్ 17, ప్రభాతవార్త*



ప్రజా పోరాటాల ద్వారానే సమస్యలు పరిష్కారం అవుతాయని భారత కమ్యూనిస్టు పార్టీ(మార్క్సిస్టు) జిల్లా కార్యదర్శి సిహెచ్ రంగయ్య అన్నారు. చెన్నారావుపేట మండల కేంద్రంలో భారత కమ్యూనిస్టు పార్టీ(మార్క్సిస్టు) చెన్నారావుపేట, నెక్కొండ, పర్వతగిరి మండల ఏరియా మహాసభను మొగులోజు శారద, పరికి మధుకర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ మహాసభకు ముఖ్య అతిథిగా జిల్లా కార్యదర్శి హాజరై మాట్లాడుతూ దేశంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన బిజెపి బడా కార్పొరేట్ శక్తులకు కొమ్ము గాస్తుందన్నారు. దేశంలో విద్య, వైద్యం, ఉపాధి పైన దృష్టి పెట్టకుండా ప్రజలపై భారాలు మోపేవిధంగా, నిత్యవసర ధరలు విపరీతంగా పెంచుతుందని ఆయన అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇవ్వాల్సిన రైతు భరోసా, రైతు రుణమాఫీ పూర్తి స్థాయిలో విఫలమైందని ఆయన అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఈసంపెల్లి బాబు, భూక్య సమ్మయ్య, కోరబోయిన కుమారస్వామి, మండల కార్యదర్శి నమిండ్ల స్వామి, బిల్లా భూపాల్‌రెడ్డి, ఏనుగుతల నరేష్, మం ఐలయ్య, బొడ్డు రవి, మాదాసి యాకూబ్, కుక్కల సదయ్య, జన్ను రమేష్, కంకర నర్సమ్మ, మొగిలి జనార్దన్‌రెడ్డి, పెరుమాళ్ల అమరేందర్‌రెడ్డి, కుక్కల సతీష్, పోగుల అశోక్, చింతకింది వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# 19న వరంగల్ రానున్న ముఖ్యమంత్రి

## -విజయోత్సవ సభకు పదివేల

## మందితో తరలిరావాలని పిలుపునిచ్చిన ఎమ్మెల్యే

*నర్సంపేట, నవంబర్ 17, ప్రభాతవార్త*



ఈ నెల 19న వరంగల్‌లో ఏర్పాటు చేసిన తెలంగాణ ప్రజాపాలన సభకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వస్తున్నారని ఆ సభకు పదివేల మంది కార్మికులు, నాయకులు నర్సంపేట నియోజకవర్గం నుండి తరలివచ్చి ఈ సభను విజయవంతం చేయాలని ముఖ్యకర్తలతో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన ఆరు మండలాల పట్టణ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# తిమ్మంపేట హైస్కూల్‌లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం

*దుగ్గొండి, నవంబర్ 17, ప్రభాతవార్త*



ఎక్కడో పుట్టి ఎక్కడో పెరిగి చదువులమ్మ చెట్ల క్రింద కలుసుకున్న వేళ. మండలంలోని తిమ్మంపేట హైస్కూల్‌లో 2005-2006 పదో తరగతి బ్యాచ్‌కు చెందిన 30మంది విద్యార్థులు పూర్వ విద్యార్థుళ సమ్మేళనం నిర్వహించుకున్నారు. ముందుగా చదువు చెప్పిన గురువులు మధుసుదన్, అరుణకుమారి, మాధవి, సారంగపాణి, రవీందర్‌రెడ్డి, యాకయ్య, సమ్మిరెడ్డి, సతీష్‌కుమార్‌నలు శాలువాలు, మెమోంటోలతో ఆదివారం ఘనంగా సన్మానం చేశారు. 19 సంవత్సరాల తర్వాత కలుసుకున్న విద్యార్థులు ఒకరినొకరు ఆలింగనం చేసుకొని అప్యాయంగా పలకరించుకున్నారు. చదువు నేర్చుకున్న తరగతి గదులను తిరిగి ఒకసారి గతంలో జరిగిన వాటిని నెమరు వేసుకున్నారు. వివిధ స్థాయిలో విద్యార్థులు స్థిరపడ్డారు. ఈ సందర్భంగా మామునూరి విజ్ఞేష్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకొని సంఖ్యను పెంచుకోవాలన్నారు. విద్యార్థులు సోడ రంజిత్, సంకటి నరేష్, మల్లేష్, గణేష్, విజేందర్, సుమన్, మయ్య అనిల్, అనురాధ, దేవి, మమత, సృజన, రాధిక, లావణ్య, భవాణి తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి పరామర్శ

*నర్సంపేట, నవంబర్ 17, ప్రభాతవార్త*

మండలంలోని గురిజాల గ్రామంలో మృతురాలి కుటుంబాన్ని మేపా సంఘం బాధ్యులు పరామర్శించారు. గ్రామానికి చెందిన మేపా కమిటీ సభ్యులు కొక్కు నరసింహస్వామి తల్లి కొక్కు సమ్మక్క ఇటీవలే మృతిచెందిన విషయం తెలిసిందే. ఈ మేరకు మేపా (ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్) రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్ ఆదివారం దశదిన కర్మ సందర్భంగా హాజరై సమ్మక్క చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించి అనంతరం మౌనం పాటించి ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని అలాగే కుటంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. మెపా కమిటీ సభ్యులు కొక్కు సుమన్, రామకృష్ణ, కొక్కు లింగయ్య, కొక్కు మొగిళి, సంతోషన, సారంగం, సాంబయ్య, ఎంబాడి వెంకటయ్య, ఎంబాడి కుమారస్వామి, ఎదరబోయిన సాంబయ్యలతో పాటు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# మహిళాభివృద్ధికి ఎల్లవేళలా ప్రోత్సాహం అందిస్తాం

*నార్కట్‌పల్లి, నవంబర్ 17 ప్రభాతవార్త*

భక్తి భావంతో పాటు కళలకు ఎల్లవేళలా ప్రోత్సాహం అందిస్తానని మండలంలోని యల్లారెడ్డిగూడెం గ్రామ మాజిసర్పంచ్ కొండూరు శంకర్ అన్నారు.ఆదివారం గ్రామంలోని హనుమాన్ దేవాలయంలో భజన బృందం



ఆధ్వర్యంలో సుమారు 50 మంది మహిళలకు భజనలు, కోలాటాలు నేర్పించారు.వీరికి చేయూత నివ్వడానికి ఆయన బృందం నిర్వాహకులకు రూ.15 వేల ఆర్థిక సహాయాన్ని అందించి మాట్లాడారు.మహిళలు అన్ని రంగాలలో ముందుకు రావాలని భవిష్యత్తులో వారికి ఉపాధి అందించే ప్రతి విషయంలో ముందు ఉంటానని తెలిపారు.కార్యక్రమంలో భజన బృందం సభ్యులు చంద రాంబాబు, సారా మల్లేష్, వడ్డేపల్లి నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# చొప్పదండి వార్త



# గ్రూప్ 3 పరీక్షలకు 188 మంది అభ్యర్థులు డుమ్మా

*మల్యాల/ప్రభాత వార్త*

గ్రూప్ 3 పరీక్షల సందర్భంగా మల్యాల క్రాస్ రోడ్డు వద్ద గల ఎన్ఎస్వి కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రంలో 288 మంది అభ్యర్థులకు గాను కేవలం 100 మంది మాత్రమే పరీక్షలకు హాజరయ్యారు, పరీక్ష కేంద్రం కు సమయానికి ఇద్దరు అభ్యర్థులు ఆలస్యంగా రావడంతో వారిని నిరాకరించారు, కాగా రెండు పూటలా జరిగిన ఈ పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి, మల్యాల ఎస్ఐ నరేష్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు నిర్వహించారు, మల్యాల తహసిల్దార్ మునీందర్ పర్యవేక్షించారు,

# గామా ఫౌండేషన్ చారిటబుల్ ట్రస్ట్

*గంగాధర ప్రభాత వార్త*



గంగాధర మండల కేంద్రం లోని మంగపేట గ్రామం లో 10కుటుంబలకు నిత్యఅవసరసరుకులు పంపిణీ చేయడం మరియు గర్శకుర్తి ముప్పిడిపెల్లి హిమ్మత్నగర్ ఒద్యారం గ్రామాల్లో ఆర్థిక భరోసా లో భాగంగా ఒక్కో కుటుంబ నికి 1000రూపాయలు చొప్పున ఆర్థిక భరోసా అందజేయడం జరిగింది.. కార్యక్రమం లో చొప్పదండి నియోజకవర్గం ప్రాజెక్టు డైరెక్టర్ జోగు నర్సయ్య గారు మాట్లాడుతూ గామా ఫౌండేషన్ చారిటబుల్ ట్రస్ట్ వారు అందిస్తున్న ప్రయోజనలను ఫౌండేషన్ వాళ్ళు అందిస్తున్న భద్రతలను ప్రజలకు వివరిస్తూ గ్రామాలలో తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి కుటుంబం వినియోగించు కోవాలని చెప్పడం జరిగింది చొప్పదండి నియోజకవర్గం సెక్రటరీ పోతూరి సురేష్ ఉపాధ్యక్షులు గజ్జెల సతీష్ మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# కాంగ్రెస్‌పార్టీ ఆరుగ్యారంటీలు పెద్దమోసం

## -బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఉడుగుల రమేష్

*రఘునాథపల్లి, నవంబరు 17 ప్రభాతవార్త :*



ప్రజలకు ఇచ్చిన హామీలను అమలుచేయాలని బీజేపీరాష్ట్రకార్యవర్గ సభ్యులు ఉడుగుల రమేష్ అన్నారు. ఆదివారం మండలకేంద్రంలో బీజేపీ మండల కార్యవర్గ సమావేశం మండల అధ్యక్షులు పుప్పాల వేణుకుమార్ అధ్యక్షతన జరగగా ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఉడుగుల రమేష్ హాజరై మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలు అని చెప్పి మోసం చేసి గద్దెనెక్కడం జరిగిందని, ఒక్క గ్యారంటీ కూడా తీర్చలేని స్థితిలో కాంగ్రెస్‌ప్రభుత్వం ఉందని, రైతుల రుణమాఫీ వందశాతం పూర్తి చేయాలన్నారు. రైతులు పండించిన పంట సేకరించడంలో పూర్తిగా కాంగ్రెస్‌ప్రభుత్వం విఫలమైందన్నారు. సన్నధాన్యానికి రూ.500 బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. 2028సంవత్సరంలో బజీఏపీ పార్టీ తప్పకుండా అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తంచేశారు. ఈ ప్రభుత్వం రైతు వ్యతిరేక ప్రభుత్వం అని, విద్య, వైద్యరంగంలో అనేకమైన ఉద్యోగాలు ఖాళీగా ఉన్నప్పటికీ వాటిని భర్తీ చేయలేక పోతుందని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ అధికసీట్లు గెల్చుకుంటుందన్నారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కావటి ముత్యాలు, జిల్లా కార్యదర్శి మంద వెంకటేశం, సీనియర్ నాయకులు వల్లపు తిరుమల్‌ప్రసాద్, యామంకి కొమురెల్లి, యువమోర్చ జిల్లా కార్యదర్శి బోళ్ల అఖిల్, దళిత మోర్చ మండల అధ్యక్షుడు ఉడుగుల మహేష్, వీరోజీ, సుబ్బారెడ్డి, సంపత్, చంద్రమౌళి, వివిధ గ్రామాల బూత్ అధ్యక్ష, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాజన్న ఆలయ తంతేలపై ముంపు గ్రామాల ప్రజలకు మాట ఇచ్చి మోసం చేసిన కెసిఆర్

**- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

**- సిఎం రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం**

వేములవాడ, ప్రభాతవార్త.



రాజన్న ఆలయం తంతేలపై కెసిఆర్ ముంపు

గ్రామాల ప్రజలకు ఇచ్చిన మాటను తప్పి మోసం చేశారని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. వేములవాడ అర్బన్ మండలం మారుపాక నంది కమాన్ వద్ద అర్బన్ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మిడ్ మానేరు ముంపు గ్రామాల ప్రజలకు 4696 ఇందిరమ్మ ఇండ్ల కొరకు 234.80కోట్ల రూపాయలు మంజూరు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఆదివారం సంబురాలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ హాజరై సిఎం రేవంత్ రెడ్డి, మంత్రుల చిత్ర పటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముంపు గ్రామాల ప్రజలను బిఆర్ఎస్ మోసం చేస్తే కాంగ్రెస్ పార్టీ అక్కున చేర్చుకుందని అన్నారు. ముంపు గ్రామాల ప్రజలకు ఆశల పల్లకిలో కెసిఆర్ ఆనాడు డబుల్ బెడ్ కింద 5లక్షలు ఇస్తామని మోసం చేశారని అన్నారు. నాడు ఇచ్చిన మాట ప్రకారం ముంపు గ్రామాల ప్రజల ఇళ్లకు రూ.230 కోట్లను కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేసిందని అన్నారు. ఇది ప్రజా పాలనకు నిదర్శనమని అన్నారు. 20న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వేములవాడకు రానున్నారని, ఈ సందర్భంగా బహిరంగ సభ ఏర్పాటు చేయడం జరుగుతుందని, సభకు పెద్ద సంఖ్యలో తరలి వచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# ఊరిస్తున్న మార్కెట్ కమిటీ పదవులు

**- ఆశావాహుల్లో నిరాశ**

**- చైర్మన్ పదవీ కోసం ముగ్గురు పోటీ**

చందుర్తి, ప్రభాతవార్త.



మార్కెట్ కమిటీ పదవులకు నేటికీ పాలక వర్గాన్ని నియమించకపోవడంతో ఆశావాహుల్లో నిరాశ నెలకొంది. చందుర్తి, రుద్రంగి మండలాలను కలుపుతూ రుద్రంగి వ్యవసాయ మార్కెట్ కమిటీని ఏర్పాటు చేశారు. ఈ మార్కెట్ కమిటీకి ఇప్పటి వరకు మూడు పర్యాయాలుగా పాలక వర్గాన్ని నియమించారు. గత బిఆర్ఎస్ హయాంలో దప్పుల అశోక్, పొన్నాల శ్రీనివాస రావు, ఏనుగు శ్రీనివాస్ చైర్మన్‌లుగా పని చేశారు. నూతన కాంగ్రెస్ ప్రభుత్వంలో కొత్త పాలక వర్గాన్ని ఏర్పాటు చేసేందుకు గత కొద్ది రోజుల నుంచి ప్రయత్నాలు జరుగుతున్నప్పటికీ నేటికీ కొలిక్కి రావడం లేదు. తెలంగాణ వ్యాప్తంగా దాదాపు అన్ని మార్కెట్ కమిటీలకు పాలక వర్గాలు ఖరారు అయినప్పటికీ వేములవాడ నియోజక వర్గంలో ఇంకా పాలక వర్గాల కమిటీలను ప్రకటించకపోవడంతో ఆశావాహులలో నిరాశ నెలకొంది. రుద్రంగి మార్కెట్ కమిటీలో చైర్మన్‌తోపాటు 18 మందిని డైరెక్టర్లుగా నియమించనున్నారు. రెండు మండలాలను కలుపుతూ ఈ కమిటీని వేయనున్నారు. ఇందులో 12 మంది అధికారికంగా డైరెక్టర్లు కాగా, ఇద్దరు ట్రేడర్స్‌ల నుంచి, ఒకరు సర్పంచ్ కోట నుంచి, ఒకరు సింగల్ విండో చైర్మన్, మరొకరు మార్కెట్ శాఖ నుంచి, మరొకరు వ్యవసాయ శాఖ నుంచి డైరెక్టర్‌గా రానున్నారు. మొత్తం 18 మందితో మార్కెట్ కమిటీ పాలక వర్గం కొలువుదీరనుంది. రుద్రంగి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కోసం రుద్రంగి కాంగ్రెస్ నాయకులు చెలుకల తిరుపతి, చందుర్తి నుంచి బొజ్జ మల్లేశం, బండారి శేఖర్ పోటీ పడుతున్నారు. చందుర్తి మండలం నుంచి 9 మంది డైరెక్టర్లకు అవకాశం కల్పిస్తుండగా, రుద్రంగికే మార్కెట్ కమిటీ చైర్మన్ దక్కుతుందని ప్రచారం జరుగుతుంది. మార్కెట్ కమిటీ పాలక వర్గంలో చోటు దక్కేందుకు వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆశీస్సులు పొందేందుకు ఆశావాహులు ప్రతీ రోజూ క్యాంప్ కార్యాలయం చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. ఏది ఏమైనా మార్కెట్ కమిటీ పాలక వర్గం నియామకంలో ఆలస్యం జరగడంతో కార్యకర్తల్లో నిరాశ నెలకొంది. ఇప్పటికైనా మార్కెట్ కమిటీ పాలక వర్గాన్ని వీలైనంత తొందరగా నియమించాలని పార్టీ కార్యకర్తలు కోరుతున్నారు.

# క్రీడలతో ఐక్యతాభావం పెంపు

**మానకొండూర్ శాసనసభ్యుడు**

**డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ**

శంకరపట్నం,నవంబర్17 ప్రభాతవార్త:



నవంబర్క్రీడల వల్ల ఐక్యత భావాన్ని పెంపొందించడం సాధ్యపడుతుందని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్య నారాయణ అన్నారు. ఆదివారం శంకరపట్నం మండలం తాడికల్ గ్రామం లోని ఎస్సారెస్పీ మైదానంలో చింతగుట్ట గ్రామానికి చెందిన దివంగత కరివేద సదాశివరెడ్డి స్మారక క్రికెట్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ సత్యనారాయణ మాట్లాడుతూ రైతుల ప్రగతికి తోడ్పాటు అందించిన సదాశివరెడ్డి పేరిట క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం ముదావహమని పేర్కొన్నారు. రైతుల విషయంలో ఆయన చూపించే శ్రద్ధ, తోడ్పాటు అందరికీ స్ఫూర్తివంతమన్నారు. క్రీడల వల్ల విద్యార్థులు, యువతి యువకుల్లో ఐక్యమత్యాన్ని పెంపొందించవచ్చున్నారు.ముఖ్యంగా క్రికెట్ టోర్నమెంట్ లు యువకుల్లో ఐక్యతను పెంచుతాయన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో క్రికెట్ టోర్నమెంట్లు విరివిగా నిర్వహించాల్సి న అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు.అనంతరం ఈ టోర్నమెంట్ విజేత మొగిలిపాలెం జట్టుకు, రన్నరప్ తురకల మద్దికుంట జట్టుకు ఎమ్మెల్యే డాక్టర్ సత్యనారాయణ కప్పుతోపాటు ప్రైజ్ మనీ అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సభ్యుడు, మాజీ జడ్పీటీసీ బత్తిని శ్రీనివాస్ గౌడ్, మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు గోపగాని సారయ్య, మాజీ మండలాధ్యక్షుడు ఊట్కూరి వెంకట రమణారెడ్డి, హుజరాబాద్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తిరుపతి పార్టీ నాయకులు కీసర సంపతి, బండారు తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# మహాపాదయాత్రను విజయవంతం చేయండి

కొనరావుపేట, ప్రభాతవార్త.



ఈ నెల 19న పిల్లి సుధాకర్ చేస్తున్న మహాపాద యాత్రను విజయవంతం చేయాలని మాలల ఐక్య వేదిక నాయకులు పిలుపునిచ్చారు. కొనరావుపేట మండలంల కేంద్రంలో మాలల ఐక్య వేదిక ఆధ్వర్యంలో ఆదివారం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ రగుడు నుంచి సిరిసిల్ల డాక్టర్ బిఆర్.అంబేద్కర్ విగ్రహం వరకు పిల్లి సుధార్ చేస్తున్న పాదయాత్రను విజయవంతం చేసేందుకు మాల సోదరులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. డిసెంబర్ 1న హైదరాబాద్‌లోని జింఖానా గ్రౌండ్‌లో 30లక్షల మాలల సింహగర్జనకు హలో మాల ఛలో హైదరాబాద్‌కు మండలం నుంచి మాలలు అధిక సంఖ్యలో తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐక్య వేదిక జిల్లా కమిటీ సభ్యులు అంగూరి సుధాకర్, మండల ఉపాధ్యక్షులు మాదాసు భూమయ్య, ఎడ్ల సుధాకర్, కార్యదర్శి కులేరు బాబు, ట్రెజరర్ ఎర్రవెల్లి ప్రసాద్, మండల నాయకులు బత్తుల స్వామి, కులేరు చంద్రయ్య, మండల యూత్ అధ్యక్షులు మాసం జనార్ధన్, సకినాల చేతన్, బొల్లం శ్రీనివాస్, మ్యాకల బాబు, తీపిరి నందయ్య, తిక్కల బాబు, ప్రభాకర్, రాముల, గుంటి అంజయ్య తదితరులున్నారు.

# వేములవాడ వార్త

## వివాహ వేడుకకు హాజరైన చల్మెడ

రుద్రంగి ప్రభాతవార్త:



రుద్రంగి మండల కేంద్రానికి వివాహ వేడుకకు హాజరైన చల్మెడ లక్ష్మి నరసింహారావు. రుద్రంగి సెస్ డైరెక్టర్ ఆకుల గంగారం సోదరుని కూతురు వివాహ వేడుక రుద్రంగిలోని శుభంగార్డెన్ లో జరగగా ఈ వేడుకకు బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మి నరసింహారావు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. మాజీ ఎంపీపీ గంగం స్వరూప మహేష్, కేడీసీసీ బ్యాంకు డైరెక్టర్ జలగం కిషన్ రావు, సీనియర్ నాయకులు దయ్యాల కమలాకర్, సిహెచ్. గణేష్, ఉప్పులూటీ గణేష్, ఆకుల గంగాధర్, తర్రె నరేందర్, మ్యాకల రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న చల్మెడ

చందుర్తి, ప్రభాతవార్త.



చందుర్తి మండలం రామన్నపేట గ్రామానికి చెందిన తిప్పని రాజయ్య కూతురు అనూష వివాహ వేడుకల్లో బిఆర్ఎస్ వేములవాడ నియోజక వర్గ ఇన్‌ఛార్జి చల్మెడ లక్ష్మినరసింహ రావు ఆదివారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆయన వెంట బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు మ్యాకల ఎల్లయ్య, మాజీ సర్పంచ్ దుమ్ము అంజయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు తిప్పని అజయ్, కెడిసిసి డైరెక్టర్ జలగం కిషన్ రావు, సెస్ డైరెక్టర్ పొన్నాల శ్రీనివాస రావు, ప్యాక్స్ చైర్మన్ తిప్పని శ్రీనివాస్, మాజీ మార్కెట్ డైరెక్టర్ పోతరాజు నగేష్, నాయకులు చిలుక పెంటయ్య, బైరగోని రమేష్, ఈర్లపల్లి రాజు, రమేష్ రావు, పోతరాజు తిరుపతి, ఏరెడ్డి రాజిరెడ్డి, లచ్చిరెడ్డి, బొడ్డు రాజేష్, శ్రీనివాస్, లింగాల మల్లయ్య, సిరికొండ మల్లయ్య తదితరులున్నారు.

## పవన్ కళ్యాణ్‌ను కలిసిన ప్రతాప రామకృష్ణ

వేములవాడ, ప్రభాతవార్త.



మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ పాల్గొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. వేములవాడ రాజరాజేశ్వర స్వామి ఆలయ విశిష్ట గురించి తెలియజేసి, వేములవాడ రాజరాజేశ్వర స్వామివారిని దర్శించుకోవాలని కోరారు. త్వరలోనే వేములవాడ రాజన్నను దర్శించుకుంటానని చెప్పినట్లు ప్రతాప రామకృష్ణ తెలిపారు.

# వెలమ సంక్షేమ మండలి జగిత్యాల ఎన్నికలు ఏకగ్రీవం

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా వెలమ సంక్షేమ మండలి ఎన్నికలు ఏకగ్రీవమైనట్లు ఎన్నికల అధికారులు కొలుగురి దామోదర్‌రావు కొండపలకల వెంకటేశ్వరరావు,చీటి రామకృష్ణరావు,పునుగోటి వెంకటేశ్వరరావు తెలిపారు. అధ్యక్షులుగా అయిల్నేని సాగర్‌రావు,ప్రధాన కార్యదర్శిగా దన్నపునేని వేణుగోపాల్‌రావు,కోశాధికారిగా వెన్నమనేని కృష్ణారావు,ఉపాధ్యక్షులు బండారి దివాకర్‌రావు,సురికగినేని కమలాకర్‌రావు,ఆర్గనైజింగ్ సెక్రెటరీగా ఇమ్మనేని ప్రశాంతరావు,ఐల్నేని రవీంద్రరావు,కార్యవర్గ సభ్యులు యాచమనేని అజయ్‌రావు,తాండ్ర అనిల్‌రావు,మేనేని ప్రవీణ్‌రావు,కల్వకుంట్ల రాముప్రసాద్‌రావు,పునుగోటి సురేందర్‌రావు,మేనేని సురేంధర్‌రావు,మహిళా కార్యవర్గ సభ్యులుగా బోయినిపల్లి హరిప్రియ ,బల్మూరి సరళ,ఐల్నేని శ్రీలతలు ఎన్నికయ్యారు.

# జేఎన్టీయూహెచ్‌లో ప్రశాంతంగా గ్రూప్3 పరీక్షలు

**-గ్రూప్ త్రీ పరీక్షకు గైర్హాజరైన శాతమే ఎక్కువ..**

**-పరీక్ష కేంద్రాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్**

రామగిరి ప్రభాతవార్త



గ్రూప్ త్రీ పరీక్షకు పెద్ద సంఖ్యలో అభ్యర్థులు గైర్హాజరైనారు. కేవలం మూడవ వంతు అభ్యర్థులు మాత్రమే పరీక్షకు హాజరు కావడం గమనార్హం. మంథని జేఎన్టీయూహెచ్ ఇంజనీ రింగ్ కళాశాలలో ఆదివారం జరిగిన పరీక్షకు 38.8 మాత్రమే విద్యార్థులు హాజరయ్యారు. అభ్యర్థులు లేక పరీక్షా కేంద్రం బోసిపోయింది. మంథని జేఎన్టీయూహెచ్ ఇంజనీరింగ్ కళాశాలకు 768 మంది అభ్యర్థులను కేటాయించగా కేవలం 283 మంది మాత్రమే హాజరయ్యారు. 485 మంది గైర్హాజరు కావడం గమనార్హం. ఉదయం షిఫ్టులో ముగ్గురు అభ్యర్థులు నిర్ణీత సమయం దాటిన తర్వాత రావడంతో పరీక్షకు అనుమతించలేదు. అలాగే మధ్యాహ్నం జరిగిన పరీక్షల్లో ఉదయం రాసిన ఇద్దరు అభ్యర్థులు ఆలస్యంగా రావడంతో పరీక్ష కేంద్రంలోకి రానివ్వలేదు. మధ్యాహ్నం 768 మందికి గాను 281 మంది హాజరు కాగా 487 మంది



గైర్హాదులు అయినట్లు ప్రిన్సిపల్ చెరుకు శ్రీధర్ రెడ్డి తెలిపారు. పరీక్ష కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ శ్రీహర్ష, డీసీపీ రాజు, గోదావరిఖని ఏసీపీ మడత రమేష్, టీ.జీ.పీ.ఎస్.సి కి చెందిన ఇరువురు పరిశీలకులు కేంద్రాన్ని సందర్శించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మంథని సీఐ రాజు గౌడ్, రామగిరి ఎస్సై చంద్రకుమార్ ఆధ్వర్యంలో పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించారు.

# నారాయణరెడ్డి వాఖ్యలు సత్యదూరం

**- తప్పుడు వాఖ్యలపై పోలీసులకు ఫిర్యాదు**

**- మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అయిలి ప్రసాద్**

మంథని - ప్రభాతవార్త



మంథని ప్రాంతానికి అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తున్న రాష్ట్ర ఐటీ మంత్రి శ్రీదర్‌బాబుపైన అతని సోదరుడు శ్రీనుబాబుపైన చల్లా నారాయణరెడి తప్పుడు వాఖ్యలు చేయటాని న్ని మండల కాం గ్రెష్ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నామని అదేవిధంగా నారాయణరెడ్డిపైన చట్టపరంగా చర్యలు తీసుకోవాలని మంథని పోలీసులకు పిర్యాదు చేశామని మంథని మండల కాం గ్రెస్ అధ్యక్షుడు అయిలి ప్రసాద్, ప్రచార కన్వీనర్ ఒడ్నాల శ్రీనివాస్, జిల్లా కిసాన్‌సెల్ చైర్మన్ ముస్కుల సురేందర్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మంథని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. నారాయణరెడ్డి తమ నాయకులపైన నిరాదారణ ఆరోపణలు చేశారని దీనిపైన చట్టపరంగా తాము చర్యలు తీసుకుంటామని తెలిపారు. మంథని నియోజకవర్గంలో మంత్రి శ్రీదర్ బాబు, శ్రీను బాబు వ్యక్తిత్వాలు ఏమిటో అదేవిధంగా నారా యణరెడ్డి , పుట్ట మదు వ్యక్తిత్వాలు ఏమిటో ప్రజలకు తెలుసునని వారు అన్నారు. నారాయణరెడ్డి కాంగ్రెస్ పార్టీలోఉన్నది ఎన్నడూ పార్టీ వీడింది ఎన్నడు ఎన్నడు మాట్లా డాడు అని వారు అన్నారు. కేవలం తమ నాయకున్ని బదననాం చేయ టానికే తప్పుడు వాఖ్యలు చేశాడని వారు అనా న్నరు. కాంగ్రెస్ పార్టీని వీడి పది సంవత్సరాలు గడుస్తున్నాయని ఇంతకాలం నారాయణరెడ్డి బిఆర్ఎస్ పుట్ట మదు వెంటనే ఉనా న్నవ్ కదా అప్పుడు ఎందకు మాట్లాడలేదని బిఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నపుడు విచారణ జరిపిస్తే సరిపోతుండే కదా అని వారు అనా న్నరు. ఆరోజు లేని సోయి ఇప్పుడు ఏలా వచ్చిందని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులను, పుట్ట మధును అణిచివేయాలనే ధోరణి తమ నాయకునికి ఏనాడు లేదని నియోజకవర్గం అభివృద్ధి, సంక్షేమమే తమ నాయకుని ఆలచన అని హత్యలు చేయించే సంస్కృతి తమ నాయకునిది కాదని వారు పేర్కొన్నారు. మంథని నియోజకవర్గలలో కొంతమంది అలజడుతు సృష్టించాలని కుట్రలు పన్నునతున్నను తమ నాయకుడు శాంతియుత మార్గంలో ముందుకు పోతున్నాడని తామంతా తమ నాయకుని అడుగు జాడల్లో ముందుకు సాగుతున్నామని అన్నారు. మంథని ప్రాంత ప్రజల కోసం శ్రీధర్‌బాబు కుటుంబం నుండి ప్రాణత్యాగం జరిగిందని ప్రాణం తీసిన వారికి క్షమాబిక్ష పెట్టిన కుటుంబం దద్దిళ్ల కుటుంబమని వారు పేర్కొన్నారు. చిల్లర రాజకీయాలు చేసే నారాయణరెడ్డి గురించి తమ నాయకుడు ఏనాడుపటి ట్టించు కోలేదని శ్రీపాదరావు, శ్రీధర్ బాబు ద్వార రాజకీయంగా ఎదిగిన నారాయ ణరెడ్డి ఆ కుటుంబం పైన తప్పుడు వాఖ్యలు చేయటాన్ని ప్రజలు ఖండిస్తున్నారని వారు పేర్కొన్నారు. మతి భ్రమించి మాట్లాడిన నారాయణరెడ్డి వాఖ్యలను ఎవరూ పట్టించుకోరని మంథని నియోజక వర్గంలో దుద్దిళ్ల కుటుంబం ద్వార రాజకీయంగా పదువులు పొందిన పుట్ట మధు, నారాయణరెడ్డిలు ఇద్దరు కుమ్మకై తమ నాయకునిపైన లేని పోని ఆరోపణలు చేస్తే సహించేది లేదని వారు పేర్కొన్నారు. ఈ సమావేశంలో కాం గ్రెస్ నాయకులు పర్శవేన మోహన్ యాదవ్, దొరగోర్ల శ్రీనివాస్, మద్దెల రాజయ్య, తోకల మల్లేశ్, ఎరుకల రమేష్‌బా, కోడి సురేష్, అగే రమేష్,పేరవేన లింగయ్య యాదవ్, ఉడుత పర్వతాలు యాదవ్ తదిత

# ముదిరాజ్ శతాబ్ధి ఉత్సవాలను విజయవంతం చేయండి

**- తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బల్ల సత్తయ్య**

ముత్తారం, ప్రభాతవార్త.



ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం సందర్భంగా ఈ నెల 21న జరుగనున్న తెలంగాణ ముదిరాజ్ మహాసభ శతాబ్ధి ఉత్సవాలను విజయవంతం చేయాలని తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు బల్ల సత్తయ్య పిలుపునిచ్చారు. ఆదివారం ముత్తారం మండల కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు ముందగా పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కామారెడ్డి బిసి డిక్లరేషన్‌లో మొదటి అంశం అయిన బిసి రిజర్వేషన్ అంశానికి చర్యలు చేపట్టి కుల గణన సంపూర్ణంగా పూర్తి చేసి ముదిరాజ్‌లను బిసి డి నుంచి బిసి ఎకు మార్చే విధంగా చర్యలు చేపట్టాలని, ముదిరాజ్‌ల అభివృద్ధి కోసం రాష్ట్ర ముదిరాజ్ కో ఆపరేటివ్ సొసైటీ కార్పొరేషన్ ఏర్పాటు చేస్తూ ప్రకటించినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తూ 50 కోట్లు మాత్రమే నిధులు మంజూరు చేశారని, ముదిరాజ్‌ల సంఖ్యా పరంగా 100 కోట్లు కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ మంథని నియోజక వర్గ ఇన్‌ఛార్జి మల్యాల రాజయ్య, ముదిరాజ్ కులస్తులు కుక్కల చంద్రమౌళి, ఆకుల ఓదెలు, నూనె సమ్మయ్య, హనుము గోపి, దెయ్యాల శంకరయ్య, పెయ్యాల కుమార్ తదితరులున్నారు.

## ఐఎన్‌టియుసి కేంద్ర కమిటీ కార్యదర్శిగా గడ్డం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

ఐఎన్‌టియుసి అనుబంధ సింగరేణి కోల్‌మైన్స్ లేబర్ యూనియన్ కేంద్ర కమిటీ కార్యదర్శిగా యైటింక్లయిన్‌కాలనీకి చెందిన సింగరేణి ఆర్జీ 3 ఓసిపి 1 ఇపి ఆపరేటర్ గడ్డం తిరుపతి యాదవ్ నియమితులయ్యారు. కేంద్ర కమిటీని 135 మందితో ఐఎన్‌టియుసి జాతీయ అధ్యక్షులు డాక్టర్ జి.సంజీవ రెడ్డి ప్రకటించగా, ఆర్జీ 3 ఏరియా నుంచి ఆరుగురికి అవకాశం ఇచ్చారు. ఇందులో గడ్డం తిరుపతి యాదవ్‌ను యూనియన్ కేంద్ర కమిటీ కార్యదర్శిగా నియమిస్తూ ప్రకటించారు. తనపై నమ్మకంతో కేంద్ర కార్యదర్శిగా నియమించినందుకు జాతీయ అధ్యక్షులు సంజీవ రెడ్డికి, సహకరించిన మంత్రి శ్రీధర్ బాబుకు, యూనియన్ సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్‌కు, పలువురు నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఆయన నియామకం పట్ల నాయకులు జక్కుల దామోదర్ రావు, కొలిపాక సారయ్య, మాడుగుల ప్రభాకర్ రెడ్డి, జి.వెంకటస్వామి, ప్రవీణ్ రెడ్డి తదితరులు హర్షం వెల్లిబుచ్చారు.

మంథని వార్త

## గోదావరి హారతిని విజయవంతం చేయండి

మంథని ప్రభాతవార్త :

కార్తీకమాసాన్ని పురస్కరించుకొని ఈనెల 18న మంథని పట్టణ శివారులోని గోదావరి తీరంలో గోదావరి హారతి కార్యక్రమం నిర్వహించనున్నట్లు గోదావరి హారతి ఉత్సవ సమితి రాష్ట్ర కో కన్వీనర్ ఖ్యాతం వెంకటరమణ తెలిపారు. గత 13 సంవత్సరాలుగా మంథని పట్టణంలోకార్తీక మాసం పురస్కరించుకొని గోదావరి మహా హారతి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని నేడు సోమవారం సాయంత్రం ఐదు గంటలకి గౌతమేశ్వర దేవాలయం చెంత గోదావరి తీరాన మహా హారతి కార్యక్రమం నిర్వహించనున్నామని ఆయన తెలిపారు సోమవారం నిర్వహించే మహా హారతి కార్యక్రమానికి శ్రీ శ్రీ రామ్ రెడ్డి హనుమాన్ స్వామి. హనుమాన్ దీక్ష పీఠం రాష్ట్ర అధ్యక్షులు ఆసీస్ ప్రసంగం ఉంటుంది అని అనంతరం గోదావరి మాతకు నక్షత్ర హారతి, ఏక హారతి, కర్పూర హారతి, ధూప హారతి ఇవ్వనున్నాము. ఈ మహత్తర కార్యక్రమంలో భక్తులంతా అధిక సంఖ్యలో పాల్గొని గోదావరి మాత ఆశీస్సులు పొందగలరని ఆయన కోరారు

## సర్పంచ్‌ల మొండి బకాయిలను ప్రభుత్వం వెంటనే చెల్లించాలి

**- సర్పంచ్‌ల ఫోరం మాజీ అధ్యక్షుడు శ్రీనివాస్**

మంథని - ప్రబాతవార్త



సర్పంచ్ మొండి బకాయిలను కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే చెల్లించాలని సర్పంచ్ ఫోరం మాజీ అధ్యక్షుడు కనవేన శ్రీనివాస్ అన్నారు. ఆదివారం మంథని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వం హయాంలో పనిచేసిన పనులు నేటికి బిల్లులు చెల్లించక పోవటంతో మాజీ లైన సర్పంచ్‌లు అనేకరకాలుగా ఆర్తికంగా ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అప్పులు చేసి వడ్డీలకు డబ్బులు తీసుకుని గ్రామాలను అభివృద్ధి చేయటం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రతిపక్షంలో ఉనన సమయంలో సర్ప ంచ్‌ల బిల్లుల చెల్లిస్తామని దేవుళ్లపైన ప్రమాణం చేశాడని ఆయన గుర్తు చేశారు. ఆనాడు ఇచ్చిన మాటను నేడు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నిలబెట్టుకోవాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం కావస్తున్నను నేటికి సర్పంచ్‌ల బిల్లులు చెల్లించకపోవటం విచారకరమన్నారు. సర్పంచ్‌ల పదవికాలం ముగిని ఏడాది కావస్తును ఎన్నికలు నిర్వహించక పోవటం విడ్డూరమని కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైన వెంటనే పెండింగ్‌లో ఉన్న సర్పంచ్‌ల బిల్లులను వెంటనే చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. లేని పక్షంలో ముఖ్యమంత్రి పర్యటనను తాజా మాజీ సర్పంచ్‌లందరు అడ్డుకుంటారని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో తాజా మాజీ సర్పంచ్‌లు బుద్దార్తి రవి, పోగుల సదానందం, ఎర్రవెల్లి నరేష్‌రావు, మంథన దర్గమ్మ లింగయ్య, కారంగుల సుధాకర్, స్వరూప వీరారెడ్డి, కనవన పద్మకొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఐఎన్‌టియుసి కేంద్ర కమిటీ కార్యదర్శిగా గడ్డం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

ఐఎన్‌టియుసి అనుబంధ సింగరేణి కోల్‌మైన్స్ లేబర్ యూనియన్ కేంద్ర కమిటీ కార్యదర్శిగా యైటింక్లయిన్‌కాలనీకి చెందిన సింగరేణి ఆర్జీ 3 ఓసిపి 1 ఇపి ఆపరేటర్ గడ్డం తిరుపతి యాదవ్ నియమితులయ్యారు. కేంద్ర కమిటీని 135 మందితో ఐఎన్‌టియుసి జాతీయ అధ్యక్షులు డాక్టర్ జి.సంజీవ రెడ్డి ప్రకటించగా, ఆర్జీ 3 ఏరియా నుంచి ఆరుగురికి అవకాశం ఇచ్చారు. ఇందులో గడ్డం తిరుపతి యాదవ్‌ను యూనియన్ కేంద్ర కమిటీ కార్యదర్శిగా నియమిస్తూ ప్రకటించారు. తనపై నమ్మకంతో కేంద్ర కార్య దర్శిగా నియమించినందుకు జాతీయ అధ్యక్షులు సంజీవ రెడ్డికి, సహకరిం చిన మంత్రి శ్రీధర్‌బాబుకు, యూనియన్ సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్‌కు, పలువురు నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఆయన నియా మకం పట్ల నాయకులు జక్కుల దామోదర్ రావు, కొలిపాక సారయ్య, మాడుగుల ప్రభాకర్ రెడ్డి,జి.వెంకటస్వామి, ప్రవీణ్‌రెడ్డి హర్షం వెల్లిబుచ్చారు.

# అధిక దిగుబడి వంగడంగా కావేరి సేద్యంపై మొగ్గు చూపుతున్న రైతన్న

**-అధిక దిగుబడి తీసిన రైతులకు ఘన సన్మానం.**

ఓదెల ప్రభాత వార్త




కావేరి సీడ్ లో అధిక దిగుబడి తీసిన రైతులకు ఘన సన్మానం చేశారు ఓదెల మండలంలోని మడక గ్రామంలో కావేరి సీడ్ వారి ఆధ్వర్యంలో రైతులతో కలిసి సమావేశం నిర్వహించినారు ఈ సందర్భంగా కావేరి సీడ్ కంపెనీ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ పి సుమన్ రావు మాట్లాడుతూ కావేరి సీడ్ మేల్ ఫిమేల్ పెట్టిన రైతులకు అభినందనలు తెలుపుతూ ముఖ్యంగా మడక గ్రామంలో కావేరి సీడ్ వారి మేల్ ఫిమేల్ పెట్టిన రైతులు కష్టపడి అధిక దిగుబడితో మంచి లాభాలు పొందుతున్నారని అదేవిధంగా మన తెలంగాణ రాష్ట్రం తో పాటు వివిధ రాష్ట్రాలలో 1 లక్ష 75వేల ఎకరాలలో కావేరి సీడ్ కు సంబంధించి వరి మేల్ ఫిమేల్, మక్కలు, పత్తి పంటలు రైతులు వేస్తున్నారని తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ మహారాష్ట్రలో వరి మెయిల్ ఫిమేల్ సుమారు 45 వేల ఎకరాలలో రైతులు సాగు చేసి అధిక లాభం పొందు తున్నారని వారన్నారు అదేవిధంగా కావేరి సీడ్ కంపెనీ కంటే ఎక్కువ డబ్బులు ఇస్తానని ఎన్నో కంపెనీలు రైతులకు చెప్తున్నారని వాటిని నమ్మకుండా మంచి పంట వచ్చే కావేరి మేల్ ఫిమేల్ సీడు కు సంబంధించిన అధిక దిగుబడి వంగడంగా కావేరి సీడ్ సేద్యంపై అధిక మొత్తంలో రైతులు మొగ్గు చూపుతున్నారని సుమన్ రావు సంతోషం వ్యక్తం చేశారు అదేవిధంగా మీకు అందుబాటులో ఉండే ఆర్గనైజర్ ను ఎన్నుకొని మంచి దిగుబడి ఎకరాకు 13 నుండి 16 క్వింటాళ్ల వరి పండించి అధిక లాభం పొందాలని కావేరి సీడ్ వారి మెయిల్ ఫిమేల్ రకాలు పెట్టి రైతులు అధిక దిగుబడి పండించి లాభాలు పొందాలని వారన్నారు ఈ సందర్భంగా కావేరి సీడ్ మేల్ ఫిమేల్ వరి పెట్టి ఒక్క ఎకరానికి సుమారు 16 క్వింటాళ్ల ధాన్యాన్ని పండించిన రైతు చల్ల మల్లేశంను శాలువాతో ఘనంగా సన్మానించి శక్తి స్పార్జింగ్ పంపు అందజేసినారు అలాగే చర్ల శ్రీనివాస్ ను శాలువాతో సన్మానించి రైస్ కుక్కర్ అందజేసినారు ఈ కార్యక్రమంలో కావేరి సీడ్ కంపెనీ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ పి సుమన్ రావు డిప్యూటీ జనరల్ మేనేజర్ పి తిరుపతిరావు కంపెనీ ఆర్గనైజర్ గోపు నారాయణరెడ్డి రైతులు నోముల ఇంద్రారెడ్డి, నోముల నరోత్తం రెడ్డి, చల్ల చంద్రం నోముల సాగర్ రెడ్డి పేరవీణ శ్యామ్ రెడ్డి రజనీకాంత్ నేదునూరి శ్రీనివాస్ అనంతరావు జలపతి శ్రీధర్ తదితర రైతులు పాల్గొన్నారు

## మరణించిన కుటుంబాలకు ఆర్థిక సహాయం

ఓదెల ప్రభాతవార్త




ఓదెల మండల కేంద్రంలో ఇటీవల వివిధ కారణాలతో మరణించిన కుటుంబాలకు కనికి రెడ్డి సతీష్ ఆర్థిక సహాయం అందజేసినారు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన గాండ్ల ప్రశాంత్ కుటుంబానికి అలాగే అనారోగ్యంతో మరణించిన కొండ్ర లస్మవ్వ కుటుంబ సభ్యులకు చెరో 50కేజీల బియ్యాన్ని మాజీ దేవస్థాన ధర్మకర్త ద్పు. సతీష్ అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ రాచర్ల రాజేశం, రాచర్ల కుమార్, మల్లయ్య, కొండ్ర రాంచేంద్రం, రాజేశం, కుమారస్వామి, రాజేశం తదితరులు పాల్గొన్నారు.

## నామకరణ మహోత్సవం వేడుకల్లో జివిఆర్

మానకొండూర్, ప్రభాతవార్త:



మండలం శ్రీనివాస్ నగర్ గ్రామ మాజీ సర్పంచ్, బీఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ఎరుకల శ్రీనివాస్ గౌడ్ మనుమడి నామకరణ మహోత్సవం కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ సుడా చైర్మన్ జి వి రామకృష్ణారావు పాల్గొని చిరంజీవి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తాళ్లపల్లి శేఖర్ గౌడ్, మాజీ సర్పంచ్ ఎరుకల భాగ్య, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నెల్లి శంకర్ ముదిరాజ్, నాయకులు పాల్గొన్నారు.


## పుత్రుని జన్మదినోత్సవ సందర్భంగా రక్తదానం చేసిన తల్లిదండ్రులు

జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :

పుట్టిన రోజు వచ్చిందంటే విందులు, వినోదాలు పార్టీలు అంటూ అనవసర ఖర్చులతో ఎంజాయ్ చేస్తున్న ఈ రోజుల్లో సమాజానికి ఆదర్శవంతమైన సందేశం అందించిన గొప్ప మనసున్న దంపతులు. జగిత్యాల రూరల్ మండలం మోరపల్లి గ్రామానికి చెందిన కర్నే రాజేంధర్‌రెడ్డి ఎన్నో సందర్భాలలో అనేక కేసుల్లో అత్యవసర పరిస్థితుల్లో రక్తదానం ప్లేట్ లేట్స్ దానం ప్లాస్మా దానంలో రాష్ట్రవ్యాప్తంగా 24 గంటలు ఎక్కడ అవసరం ఉన్న ఆదుకున్న తెలంగాణ ప్రాణదాత. నేడు సమాజంలో మారెందరికో స్ఫూర్తి వంతమైన మెసేజ్ అందించి రక్తదానంలో మహిళలకు ధైర్యం ఇవ్వాలనే గొప్ప సంకల్పంతో తన కుమారుడు చిరంజీవి వేది విఖ్యాత్‌రెడ్డి మూడవ జన్మదినోత్సవ సందర్భంగా తన వందనరెడ్డితో కలిసి ఇద్దరు జగిత్యాలలో భారతి బ్లడ్‌బ్యాంక్‌లో స్వచ్ఛందంగా రక్తదానం చేసి ప్రాణ దాతలుగా నిలిచారు.

## మున్నూరుకాపు సంఘంలో సోమిశెట్టి రమేష్, పూదరి రమేష్‌లకు చోటు

ఎండపల్లి, ప్రభాతవార్త :




జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలంలోని ఉమ్మడి వెల్గటూర్ మండలం మున్నూరుకాపు సామాజిక వర్గానికి చెందిన ఇరువురు రమేష్‌లకు మున్నూరుకాపు యువజన సంఘంలో చోటు దక్కింది. వెల్గటూర్ మండలం కిషన్‌రావుపేట గ్రామానికి చెందిన పూదరి రమేష్ మున్నూరుకాపు యువత సంఘం జగిత్యాల జిల్లా ఉపాధ్యాక్షుడుగా నియమితులయ్యారు. ఈ మేరకు మున్నూరుకాపు యువజన సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఆకుల సంజీవ్ హైదరాబాద్‌లోని హబ్సీగూడ రాష్ట్రం కార్యాలయంలో పూదరి రమేష్‌కు నియామక పత్రాన్ని అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఎండపల్లి మండలం రాజారాంపల్లి గ్రామానికి చెందిన సోమిశెట్టి రమేష్ మున్నూరుకాపు యువజన సంఘం ధర్మపురి అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జిగా నియమితులయ్యారు. సోమిశెట్టి రమేష్‌కు కూడా రాష్ట్ర అధ్యక్షుడు నియామకపత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో మున్నూరుకాపు సంఘం తెలంగాణ రాష్ట్ర సామాజిక మాధ్యమాల ప్రచారకర్త ఎర్ర సంజీవ్, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య యూత్ క్లబ్ సభ్యుల ఆర్థిక సహాయం... 50 కిలోల బియ్యం పంపిణీ


మానకొండూర్, ప్రభాతవార్త :



మానకొండూరు గ్రామానికి చెందిన నెల్లి రమేష్ అనే వ్యక్తి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఆదివారం శ్రీ చైతన్య యూత్ క్లబ్ ఆధ్వర్యంలో మృతుడి కుటుంబాని పరామర్శించి సానుభూతి తెలిపారు, అండగా మేమున్నామంటూ యూత్ సభ్యులు భరోసా కల్పించారు. అనంతరం మృతుడి రమేష్ కుటుంబానికి రూ. 20వేల నగదు, 50 కిలోల బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ ఉపసర్పంచ్ నెల్లి మురళి, రవీందర్, అనిల్, సతీష్, రాకేష్, జెట్టి శ్రీనివాస్, మొగిలిపాక శ్రీకాంత్, అవినాష్, పిల్లి శ్రావణ్, జంగపల్లి రాజు, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## పావని కంటి ఆసుపత్రిలో ఉచిత కంటి ఆపరేషన్లు

జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :



జగిత్యాల పావని కంటి ఆసుపత్రి, ఆపి, రోటరీ క్లబ్ జగిత్యాల వారి ఆధ్వర్యంలో జగిత్యాల నియోజకవర్గానికి చెందిన నిరుపేదలు 15 మందికి ఉచిత కంటి శస్త్ర చికిత్సలు చేసి, ఉచిత కంటి అద్దాలు మందులు పంపిణీ చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్‌కుమార్. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతి, మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం, డా. విజయ్, నాయకులు సొల్లు సురేంధర్, ఆరుముల్ల పవన్, ప్రభాత్‌సింగ్‌ఠాగూర్, జైరాం సురేష్, ఆసుపత్రి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## రాజారాం రెడ్డిని పరామర్శించిన మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్

ఎండపల్లి, ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా మండలం రాజారాంపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎలేటి చంద్రారెడ్డి తండ్రి ఎలేటి రాజారాం రెడ్డి అనారోగ్యంతో కరీంనగర్ ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆదివారం రోజు రాజారాం రెడ్డిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. మాజీ మంత్రి వెంట బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు ఒరుగంటి రమణారావు, ఎలేటి చంద్రారెడ్డి తదితరులు ఉన్నారు.

## నిరుపేదలకు వరం ముఖ్యమంత్రి సహాయనిధి

**- కాంగ్రెస్ మండల అధ్యక్షుడు టోనీ**

తంగళ్ళపల్లి, నవంబర్ 17, ప్రభాతవార్త

తంగళ్ళపల్లి, చిన్నలింగాపూర్ గ్రామాలలో లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను మండల కాంగ్రెస్ నాయకులు అందజేసారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు టోనీ మాట్లాడుతూ నిరుపేదల కుటుంబాల వైద్యానికి ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. అనంతరం చెక్కుల మంజూరుకి కృషిచేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జీ కేకే మహేందర్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రవీణ్ జే టోనీ, మాజీ ఎంపీటీసీ బైరెనేని రాము లకు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. మార్కెట్ కమిటీ వైస్ ప్రెసిడెంట్ నేరళ్ళ నరసింగం గౌడ్, జిల్లా నాయకులు లింగాల భూపతి, మచ్చ శ్రీనివాస్, మాజీ ఎంపిటిసి బైరెనేని రాము, గ్రామ మాజీ ఉప సర్పంచ్ పెద్దురి తిరుపతి, మండల నాయకులు సుద్దాల శ్రీనివాస్, బండి పరుశురాం, సుద్దాల కరుణాకర్, చుక్క రాజశేఖర్, ఎండీ హమీద్, సలీం, గణాది కిషన్, మాసిని మదు, గుర్రం రామిరెడ్డి, పిట్ల తిరుపతి, అభి తదితరులు పాల్గొన్నారు..

## శిథిలావస్థ చేరి ప్రమాదకరంగా మారిన కల్వర్టు

**- పునర్నిర్మాణం చేపట్టాలని మద్దెల దినేష్ విజ్ఞప్తి**

గోదావరిఖని, ప్రభాతవార్త.

రామగుండం కార్పొరేషన్ 33వ డివిజన్‌లోని 5వ ఇంక్లయిన్ సమీపంలో మజీద్ కాంప్లెక్స్ పక్కన ఉన్న కల్వర్టు పూర్తిగా శిథిలావస్థకు చేరుకొని కూలిపోయే ప్రమాదం ఉందని డిహెచ్‌పిఎస్ జిల్లా కన్వీనర్ మద్దెల దినేష్ తెలిపారు. ఈ మేరకు ఆదివారం ప్రమాదకరంగా శిథిలావస్థలో ఉన్న కల్వర్టును ఆయన సందర్శించి పరిశీలించారు. అనంతరం నగర ఇన్‌ఛార్జి కమిషనర్, అదనపు కలెక్టర్ అరుణశ్రీ దృష్టికి విషయాన్ని తీసుకొని వెళ్లారు. కల్వర్టు మీదుగా స్థానిక ప్రజలు అనేక రోజుల నుంచి అటు వైపు వెళ్లాలంటే వాహనదారులు కానీ, పాదాచారులు కానీ జంకుతున్నారని, అది ఎప్పుడు కూలిపోతుందనని భయాందోళన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. వెంటనే ప్రమాదం జరగక ముందే నూతన కల్వర్టు నిర్మించాలని విజ్ఞప్తి చేశారు. దీనికి సానుకూలంగా స్పందించిన ఇన్‌ఛార్జి కమిషనర్ అధికారులకు ఆదేశాలు జారీ చేసి కాంట్రాక్టర్‌ను పంపారు. త్వరలోనే కల్వర్టు నిర్మిస్తామని ఈ సందర్భంగా ఇన్‌ఛార్జి కమిషనర్ హామీ ఇచ్చారు.

# ప్రశాంతంగా గ్రూప్ - 3 పరీక్ష

**కరీంనగర్, ప్రభాతవార్త:** జిల్లాలో గ్రూప్3 పరీక్ష మొదటిరోజైన ఆదివారం ప్రశాంతంగా జరిగింది. అభ్యర్థులు సకాలంలో పరీక్ష కేంద్రానికి చేరుకున్నారు. హాల్ టికెట్, గుర్తింపు కార్డు పరిశీలించి.. క్షుణ్ణంగా తనిఖీ చేసిన తర్వాతే అభ్యర్థిని లోనికి పంపించారు. పరీక్ష కేంద్రాల పరిసరాల్లో 144 సెక్షన్ విధించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్(స్థానిక సంస్థలు) జిల్లాలోని తిమ్మాపూర్ లో ఉన్న శ్రీ చైతన్య, వాగేశ్వరి, విట్స్ ఇంజినీరింగ్ కళాశాలల్లో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాలతో పాటు జిల్లా కేంద్రంలోని ట్రినిటీ కాలేజీ, భగవతి హై స్కూల్, ఫండుస్ హై స్కూల్, ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల, వివేకానంద రెసిడెన్షియల్ స్కూల్





లో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాలను సందర్శించారు. పరీక్ష జరుగుతున్న తీరును పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ పరీక్షా కేంద్రాల్లో అభ్యర్థులకు సౌకర్యాలు కల్పించాలని, ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా ఫ్లయింగ్ స్క్వాడ్ లు చర్యలు తీసుకోవాలన్నారు. అంతకుముందు జిల్లా కేంద్రంలోని జడ్పీ కార్యాలయంలో ప్రశ్నాపత్రాలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూముల సీలు ను అదనపు కలెక్టర్, ఆర్డీఓ మహేశ్వర్, ఏసీపీ విజయ్ కుమార్, పరీక్ష రీజినల్ కోఆర్డినేటర్లు వరలక్ష్మి, సతీష్ సమక్షంలో తీశారు. అనంతరం అధికారులు.. స్ట్రాంగ్ రూమ్ ల నుంచి పోలీసు బందోబస్తు నడుమ పరీక్షా కేంద్రాలకు ప్రశ్నాపత్రాలను తరలించారు. సీఐలు కోటేశ్వర్, విజయ్ కుమార్, జాన్ రెడ్డి, కలెక్టరేట్ సూపరింటెండెంట్ కాళీ చరణ్ తదితరులు ఉన్నారు.

## సిఎం పర్యటనకు ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ



**వేములవాడ, ప్రభాతవార్త:** 20న వేములవాడలో సిఎం రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఎఎస్పీ శేషాద్రిని రెడ్డి, అదనపు ఎస్పీ చంద్రయ్య, వేములవాడ రాజన్న ఆలయ ఈవో కె.వినోద్ రెడ్డితో కలిసి ఆదివారం ఏర్పాట్లను పరిశీలించారు. ఆలయంతోపాటు పరిసర ప్రాంతాల్లో ఉన్న భక్తులను ఎక్కడి నుంచి వచ్చారనే వివరాలను అడిగి తెలుసుకున్నారు. సిఎం పర్యటన సందర్భంగా పకడ్బందీగా భద్రతా ఏర్పాట్లు చేపడుతున్నట్లు తెలిపారు. వారి వెంట వేములవాడ పట్టణ సిఐ వీర ప్రసాద్, ఆలయ ఈఈ రాజేష్, ఏఈఓ బ్రహ్మన్న గారి శ్రీనివాస్, ఆలయ పర్యవేక్షకులు తిరుపతి రావు, ఆలయ, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## రాజన్న ఆలయానికి 100 కోట్లు ఇస్తానని కేసీఆర్ మోసం



- కాంగ్రెస్ హయంలో ఆలయ అభివృద్దికి 50 కోట్లు కేటాయించాం
- నేతన్నల కోసం 50 కోట్లతో యారన్ డిపో ఏర్పాటు - ముంపు గ్రామాల ఇండ్ల కోసం 230 కోట్ల మంజూరు
- ఈ నెల 20న జిల్లాలో పర్యటించనున్న సిఎం రేవంత్ రెడ్డి - జిల్లా కేంద్రంలోని పోలీస్ కార్యాలయం ప్రారంభం
- వేములవవాడలో పలు అభివృద్ధి, శంకుస్థాపనలు - వేములవాడలో జరిగే సిఎం సభను విజయవంతం చేయాలి
- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

**సిరిసిల్ల బ్యూరో, నవంబర్ 17, ప్రభాతవార్త:** వేములవాడ ఆలయ అభివృద్దికి గతంలో బడ్జెట్‌లో వంద కోట్లు కేటాయిస్తామని కెసిఆర్ మోసం చేశారని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆరోపించారు. ఆదివారం సిరిసిల్ల జిల్లా కేంద్రంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వేములవాడ పర్యటన సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జి కేకే మహేందర్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ నాగుల సత్యనారాయణలతో కలిసి ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ నెల 20 బుధవారం జిల్లాలో సిఎం రేవంత్ రెడ్డి పర్యటించనున్నారని తెలిపారు. ఉదయం 10.30 కి వేములవాడ కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వస్తున్నారని, ముఖ్యమంత్రి జిల్లాలో పలు అభివృద్ధి కార్యక్రమాలు, శంకుస్థాపనలు చేస్తారని తెలిపారు. దక్షిణ కాశీగా ఉన్న వేములవాడ రాజన్న ఆలయం అభివృద్ధితో పాటు విస్తరణ చేపడుతున్నట్లు తెలిపారు. ఈ సారి బడ్జెట్ లో రాజన్న ఆలయానికి ప్రభుత్వం 50 కోట్లు నిధులు కేటాయించడం జరిగిందని, కేసీఆర్ గతంలో ఏటా 100 కోట్లు కేటాయిస్తామని మోసం చేసి రంగు రంగుల బ్రోచర్లతో కాలం వెల్లదిశారని విమర్శించారు. తాము ఎక్కడా చెప్పకున్న 50 కోట్లు విడుదల చేశామని సీఎం చేతుల మీదగా ఆలయ విస్తరణకు శంకుస్థాపన కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు వెల్లడించారు. రాజన్న ఆలయం, వేములవాడ పట్టణ అభివృద్ధి సమాంతరంగా జరుగుతుందని నేతన్నల 30 సంవత్సరాల చిరకాల కోరిక అయిన యారన్ డిపో, గత ప్రభుత్వంలో నెంబర్ 2 గా ఉన్న యువరాజు కూడ తేలేకపోయాడని విమర్శించారు. యారన్ డిపో ఏర్పాటు చేస్తే కొందరు బి ఆర్ ఎస్ నాయకులు జీర్ణించుకోలేకపోతున్నారని , రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రం లో కొన్ని ప్రతిపాదనలు ఉన్నాయి వాటిని కూడా మంజూరు చేస్తామని సీఎం జిల్లా కేంద్రంలో ఎస్పీ కార్యాలయం ప్రారంభించన్నుట్లు తెలిపారు. జిల్లా ప్రజానీకం అందరూ పెద్ద ఎత్తున పాల్గొని సిఎం సభను విజయవంతం చేయాలని ఆది శ్రీనివాస్ పిలుపునిచ్చారు. రేపు సోమవారం ఉదయం 10 గంటలకు వేములవాడ లో జిల్లా స్థాయి సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యేలు మేడిపల్లి సత్యం కవ్వంపల్లి సత్యనారాయణ లు హాజరవుతున్నారని ఆయన తెలిపారు. 2018 లో ముంపు గ్రామాల ప్రజలకు ఆశల పల్లకిలో కేసీఆర్ ఆనాడు డబుల్ బెడ్ కింద 5 లక్షలు ఇస్తానని మోసం చేశాడని ఏ ఒక్కరికి కూడా 5 లక్షల పరిహారం ఇవ్వలేదని దుయ్యబట్టారు. ఆనాడు ముంపు గ్రామాల సమస్యలు పరిష్కారానికి పిసిసి హోదాలో రేవంత్ రెడ్డి, బట్టి విక్రమార్క, పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు, మేడిపల్లి సత్యం, అడ్లూరి లక్ష్మణ్ తదితరులు ముంపు గ్రామాల్లో సమస్యలపై అనేక పోరాటలు చేశారని గుర్తు చేశారు. ఆనాడు ఇచ్చిన మాట ప్రకారం ముంపు గ్రామాల ప్రజలకు 4696 ఇళ్లకు 230కోట్లను మంజూరు చేశామని, తాము అధికారంలోకి వచ్చిన 11 నెలలో ముంపు గ్రామాల ప్రజలకు 5 లక్షల మంజూరు చేసామని, కేసీఆర్,కేటీఆర్‌లు చేయలేకపోయారని వాళ్ళు తమకు అభినందనలు తెలియజేయాలన్నారు. మల్కపేట రిజర్వాయర్ కూడా ప్రారంభోత్సవానికి ప్రయత్నం చేస్తున్నామని, కలికోట సూరమ్మ చెరువు, మర్రిపల్లి రిజర్వాయర్ పనులు ఇప్పటికే ప్రారంభమయ్యాయని ఆది శ్రీనివాస్ తెలిపారు. కార్మిక, దార్మిక క్షేత్రమైన జిల్లాను అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహిరంగ సభలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అద్యక్షుడు చొప్పదండి ప్రకాష్, తంగళపల్లి మండల అద్యక్షుడు టోనీ తదితరులు పాల్గొన్నారు.


విలేకరులు కావలెను

ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో అనుభవం కలిగిన విలేకరులు కావలెను.

అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత

పెద్దపల్లి : పెద్దపల్లి టౌన్, పెద్దపల్లి రూరల్, ఎడ్యుకేషన్, మున్సిపల్ కార్పొరేషన్, అంతర్గాం, రామగుండం, జ్యోతి నగర్ ఎన్టిపిసి, సింగరేణి ప్రతినిధి.

వార్త

సంప్రదించ వలసిన చిరునామా

జె. వెంకట రత్నం
రీజినల్ మేనేజర్
సెల్ : 8008003364